ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

9-1-2025 గురువారం సంపుటి: 30 సంచిక: 342 పేజీలు: 10+4 వెల: 6.50


'ఆప్'కు బెంగాల్ టిఎంసి మద్దతు

ఇస్రో నూతన సారథిగా నారాయణన్

5లో

# దేశాభివృద్ధిలో ఎపి కీలకం

ఆంధ్రుల అభిమానం మరువలేను..

విశాఖలో బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు

గ్రీన్ హైడ్రోజన్‌కు అధిక ప్రాధాన్యం

మొబైల్ తయారీలో శ్రీసిటీ ప్రపంచానికే దిక్సూచి

రాష్ట్రంలో 70 రైల్వేస్టేషన్ల అభివృద్ధి: ప్రధాని మోడీ

ఇన్ని ప్రాజెక్టులు ఒకేసారి చరిత్రలోనే అపూర్వం: సిఎం చంద్రబాబు

నిర్భర భారత్, స్వచ్ఛ భారత్ అభివృద్ధి మంత్రాలు: డి.సిఎం పవన్

2.08 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు 2లో



బుధవారం విశాఖలో జరిగిన బహిరంగసభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, గవర్నర్ నజీర్, సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్, మంత్రి లోకేష్

**విశాఖపట్నం, జనవరి 8, ప్రభాత వార్త:** 'ఆంధ్ర ప్రజల ప్రేమ మరియు అభిమానానికి నా కృతజ్ఞతలు. నా అభిమానాన్ని మీమీద చూపించడానికి అవకాశం ఇప్పుడు లభించింది. సింహాచల లక్ష్మీ నరసింహ స్వామికి నా నమస్కారాలు తెలియజేస్తున్నాను' అంటూ ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మీ ఆశీర్వాదంతో దేశంలో 40 సంవత్సరాల తర్వాత మూడోసారి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోడీ చెప్పారు. 'విశాఖ ప్రజల స్వాగతం చూశాను. చంద్రబాబు చెప్పిన విషయాలను గౌరవిస్తూ, రాష్ట్ర ప్రజలు నాపై చూపిన విశ్వాసాన్ని చెక్కుచెదరనీయనని' ప్రధాని మోడీ భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సహకారం అయితేనే దేశం బాగుపడుతుందని, ఆంధ్ర ప్రజలకు సహకారం అందించడమే తమ లక్ష్యం అని మోడీ అన్నారు. 2047 సంవత్సరానికి రెండున్నర ట్రిలియన్ డాలర్ల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇందుకోసం ఆంధ్రప్రదేశ్‌తో భుజం భుజం కలిపి నడుస్తామని మోడీ చెప్పారు. ఈరోజు రెండు లక్షల కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులను శంకుస్థాపన, ప్రారంభత్సవాలు చేశాను. ఇది ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్న ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఏపీలో ఐ.టి >>2



విమానాశ్రయం నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయందాకా జరిగిన భారీ రోడ్‌షోలో ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డి. సిఎం పవన్ కల్యాణ్

## ప్రధాని మోడీకి జన నీరాజనం

రోడ్‌షో పొడవునా ప్రధానికి బ్రహ్మరథంపట్టిన విశాఖవాసులు

**విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖలో నిర్వహించిన రోడ్‌షోలో విశాఖవాసులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఒక రోజు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం విశాఖపట్నం చేరుకున్న పిఎం ఐఎన్ఎస్‌డేగా నుంచి సాయంత్రం స్థానిక సిరిపురం జంక్షన్‌కు చేరుకున్నారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఓపెన్ టాప్ వాహనంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రోడ్ షో >>2

## ఇంటర్ విద్యలో సంస్కరణలు

వచ్చే విద్యాసంవత్సరంనుండి ఫస్టియర్ పరీక్షలు తొలగింపు!

ఇంటర్నల్ మార్కులు, ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలు

తల్లిదండ్రుల అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడి



**విజయవాడ, జనవరి8, ప్రభాత వార్త ప్రతినిధి:** ఇంటర్ విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకొనున్నట్లు ఇంటర్ విద్యామండలి (బిఐఇ) కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్‌లో ఎన్‌సిఇఆర్టీ పాఠ్యపుస్తకాలు ప్రవేశపెడుతున్నామన్నారు. ఇప్పటికే 15 రాష్ట్రాల్లో ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలను ఇంటర్‌లో ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. సిలబస్, పాఠ్యపుస్తకాలను పూర్తిగా మార్చడంతోపాటు కొత్త సబ్జెక్ట్‌ల కాంబినేషన్‌లో మార్కుల విధానంలోనూ మార్పులు తీసుకురానున్నట్లు తెలిపారు. అలాగే ఇంటర్నల్ మార్కుల విధానం ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. దీంతో నీట్, జెఇఇ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సులభమవుతుందని వివరించారు.

సైన్స్, ఆర్ట్స్, భాషా సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా ఇంటర్మీడియేట్ విద్యలో సంస్కరణలు తీసుకురావాలని చూస్తున్నామని కృతికా శుక్లా తెలిపారు.. ఇంటర్మీడియేట్ విద్యా మండలి ప్రతిపాదిత విద్యా సంస్కరణలపై బుధవారం తాడేపల్లిలోని ఆ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యదర్శి కృతికా శుక్లా మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో >>2



తిరుపతి విష్ణునివాసం వద్ద టోకెన్లకోసం తోపులాట దృశ్యం

## తిరుపతిలో తొక్కిసలాట: ఆరుగురు మృతి


దర్శనం టోకెన్ల కోసం విష్ణునివాసం వద్ద భారీ రద్దీ

నియంత్రణలో పోలీసుల వైఫల్యం

**తిరుపతి,జనవరి 8ప్రభాతవార్త:** వైకుంఠద్వార దర్శన టోకెన్లకోసం భారీగా తరలివచ్చిన భక్తులను నియంత్రించి కట్టడిచేయడంలో అటు టిటిడి అధికారులు ఇటు పోలీసుయంత్రాంగం ఘోర వైఫల్యంతో ఆరుమంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. భారీగా తరలివచ్చిన భక్తులు తిరుపతిలోని శ్రీనివాసం, >>2

## అమరావతిలో రూ.11,467కోట్ల పనులకు ఆమోదం

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో రూ.11,467 కోట్లతో పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనామోదాన్ని ఇచ్చింది. ఈ మేరకు పురపాలక శాఖ కార్యదర్శి కె. కన్నబాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకూ నిర్వహించిన వేర్వేరు సిఆర్‌డిఎ అథారిటీ సమావేశాల్లో తీసుకున్న పనులను చేపట్టేందుకు గానూ ప్రభుత్వం ఈ పాలనామోదాన్ని జారీ చేసింది. మొత్తం 20 ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు సిఆర్‌డిఎకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజధాని పరిధిలోని వివిధ నిర్మాణ పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు సిఆర్‌డిఎ కమిషనర్‌కు అనుమతి మంజూరు చేస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. రికార్డు స్థాయిలో అమరావతిలో భవన నిర్మాణం చేపట్టాలనే దిశలో ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది.గతంలో నిర్మాణ దశలో ఆగిన పనులను ముందస్తుగా పూర్తి చేసే దిశలో కార్యచరణ సాగుతుంది.ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకురుణం మంజూరు చేయటంతో అమరావతిలో పనుల్ని పరుగెత్తించేం >>2



## దేశానికి చారిత్రక అవసరం 'జమిలి'

జెపిసి ముందు ఎన్డీయె ఎంపీల వివరణ

**న్యూఢిల్లీ, జనవరి 8:** ఒకే దేశం ఒకే ఎన్నిక కోసం ప్రవేవపెట్టిన బిల్లు దేశానికి అత్యవసరమని విధిగా అమలుచేయడంవల్ల అధిక వ్యయం ఆదా అవుతుందని, అంతేకాకుండా దశలవారీగా రాష్ట్రాలు, లోక్‌సభలకు జరుగుతున్న ఎన్నికల వల్ల సుదీర్ఘ వ్యవస్థగా మారుతున్నదని, ఒకేదేశం ఒకే ఎన్నిక బిల్లులు చట్టరూపంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతో ఉందని బిజెపి ఎంపిలు పేర్కొన్నారు. వన్‌నేషన్ వన్‌ఎలక్షన్‌కోసం ఏర్పాటుచేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశం బుధవారం తొలిభేటీ జరిగింది. కమిటీ ఛైర్మన్ పిపిచౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లాకమిషన్, న్యాయశాఖ అధికారులు కమిటీ సభ్యులకు సంక్షిప్తంగా బిల్లు అంశాలను వివరించారు. అలాగే బిల్లులో ఉన్న కీలక సెక్షన్లను కూడా వివరించారు. ఎన్డీయే పక్ష సభ్యులు ఈ బిల్లు అత్యవసరమని ప్రకటిస్తుంటే విపక్ష ఇండియా కూటమి పార్టీలసభ్యులు మాత్రం విమర్శిస్తున్నారు.

రాష్ట్రాల హక్కులను ఈబిల్లు హరించి వేస్తున్నదని వాదిస్తున్నారు. ఈనేపథ్యంలో కోవింద్‌కమిటీ నివేదిక వివరాలనుసభముందు ఉంచారు. సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్‌ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుత ఈ బిల్లు అమలు కువస్తే ఎన్ని ఈవీఎంలు అవసరం అవుతాయని ప్రశ్నించారు. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించిన "పక్షంలో ఎంతమేర ఆర్థికంగా వ్యయభారం తగ్గుఉతందని, ఎన్ని ఈవీఎంలు అవసరం అవుతాయని వివరాలు కావాలని ఆమె కోరారు.



బుధవారం రాజమహేంద్రవరంలో జరిగిన తెలుగుసభలలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు జ్ఞాపికను అందజేస్తున్న చైతన్య రాజు. చిత్రంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు

## తెలుగు మాట్లాడేవారికే ఓటు వేయండి

పాలన తెలుగులోనే జరగాలి

జిజియులో జరిగిన తెలుగు మహాసభలలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో జనవరి 8 ప్రభాతవార్త:** తల్లి లాంటి తెలుగు భాషను కాపాడుకుని, ఆంగ్ల భాష వ్యామోహం తగ్గించుకుంటూ తెలుగు భాష వికాసం ఉద్యమంగా సాగాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. తెలుగు రానివాడు తెలుగువాడే కాదని భాషపోతే శ్వాస ఆగినట్లున్నారు. తెలుగు మాట్లాడే వారికే ఓటు వేయాలని, తెలుగులోనే ఉత్తర్వులు ఉండాలని, తెలుగులోనే పాలన చేయాలని ఆయన అన్నారు. గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియు) ప్రాంగణంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న 2వ ప్రపంచ తెలుగు మహాసభలు బుధవారం ఘనంగా ప్రారంభమైనాయి. కులపతి కలిదిండి వివి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో వెంకయ్య నాయుడు >>2



బుధవారం విశాఖలో జరిగిన ప్రధాని బహిరంగసభకు హాజరైన జనసందోహం

# దేశాభివృద్ధిలో ఏపి కీలకం

>> అభివృద్ధి చెందుతుందని, ఇక్కడ ఉన్న నైపుణ్యంతో రాష్ట్రం సర్వతో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహిస్తుందని నమ్మకం తనకు ఉందని ప్రధాని మోదీ చెప్పారు. దేశంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్ కి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని భవిష్యత్తులో పెద్ద ఎత్తున గ్రీన్ హైడ్రోజన్ హబ్స్ అభివృద్ధి చేసే ప్రాంతాలలో విశాఖ ఒకటిగా నిలుస్తుంది అని అన్నారు. దేశంలోని మూడు రాష్ట్రాల్లో బల్క్ డ్రగ్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, అందులో విశాఖ ఒకటి అని మోదీ పేర్కొన్నారు. వీటి ద్వారా ఈ రంగంలో పరిశోధనలకు అవకాశాలు లభిస్తాయి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నవయుగ పట్టణీకరణకు కేంద్రంగా ఉండబోతుందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. కృష్ణపట్నం ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేశామని, అలాగే చెన్నై, బెంగళూరు ఇండస్ట్రీ కారిడార్ అభివృద్ధి చేయుట ద్వారా వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయని ప్రధాని వివరించారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, తయారీ రంగంలో అగ్రగామిగా నిలవాలన్నది తమ ఆకాంక్ష అని మోదీ పేర్కొన్నారు. ఇందుకు శ్రీ సిటీ ప్రపంచంలోనే ఉన్నతమైన ర్యాంకింగ్ సాధించుకొని దేశానికి మొబైల్ తయారీ రంగంలో దిక్సూచిగా నిలవబోతోందని మోదీ చెప్పారు. విశాఖ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి పునాది వేస్తున్నాం. ప్రత్యేక రైల్వే కావాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి ఈ ప్రాంత వాసులు వినిపిస్తున్నారు. వారి కల ఈరోజు సాకారం అయిందని మోదీ చెప్పారు. ఈ రైల్వే జోన్ రాక వలన ఈ ప్రాంతంలో వ్యవసాయ, ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే, రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసాం. ఏపిలో అమృత భారత స్టేషన్ల పథకంలో భాగంగా 70 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని ప్రధాని మోదీ వివరించారు. ఏపికి 7 వందే భారత్, అమృత భారత రైళ్లను కూడా కేటాయించామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల విప్లవం వలన రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. రెండున్నర ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను విశాఖపట్నం ఎంత దోహదపడుతుందని మోదీ వివరించారు. సముద్ర సంబంధిత అవకాశాలు వినియోగించుకోవడానికి విశాఖలో ఉన్న ఫిషింగ్ హార్బర్‌ని మరింత అభివృద్ధి చేయబోతున్నామని చెప్పారు. ఆంధ్రాలో మత్స్యకార వ్యాపారాలు పెరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, మత్స్యకారులకు అనేక సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. దేశంలోని ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి మేలు జరగాలన్న లక్ష్యంతోనే తమ ప్రభుత్వం పని చేస్తుందని మోదీ వివరించారు.

**నా రాజకీయ జీవితంలో ఇంత గొప్ప కార్యక్రమం ఎప్పుడు చూడలేదు: చంద్రబాబు**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఇంత గొప్ప కార్యక్రమం తాను ఎప్పుడూ చూడలేదని అన్నారు. 'ఇది చారిత్రాత్మకమైన రోజు. రెండు లక్షల 85 వేల కోట్ల రూపాయల వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయటం ఇది నా రాజకీయ చరిత్రలో మొట్ట మొదటిసారిగా చూస్తున్నాను' అని అన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం భూమి ఇవ్వడానికి ఇష్టపడని గత ప్రభుత్వం అయితే, తమ ప్రభుత్వం 52 ఎకరాల భూమిని ఇచ్చి రైల్వే జోన్ ఏర్పాటుకు అంకురార్పణ చేసింది అని చెప్పారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి ప్రజలకు దగ్గరైన వ్యక్తి నరేంద్ర మోదీ అని చంద్రబాబు కితాబు ఇచ్చారు. నరేంద్ర మోదీ కేవలం ఉత్తరాదికే పరిమితం కాదు.. దేశం మొత్తం మెచ్చుకునే నాయకుడు నరేంద్ర మోదీ అని అన్నారు. భవిష్యత్తులో ఈ పార్టీల కలయిక కొనసాగుతుందని అని చంద్రబాబు స్పష్టం చేశారు. హర్యానా, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగితే అక్కడ తిరుగులేని మెజార్టీతో ఎన్డీఏ గెలిచిందని ఇది నరేంద్ర మోదీ చరిస్మాని చంద్రబాబు మోడీని కీర్తించారు. ఢిల్లీ ఎన్నికల్లో కూడా నరేంద్ర మోడీ హవా కొనసాగుతుందని చంద్రబాబు జోస్యం చెప్పారు. అభివృద్ధి, సంస్కరణలు,సుపరిపాలన తో నరేంద్ర మోడీ దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. 2029 నాటికి భారతదేశం ప్రగతిలో మూడవ స్థానంలో నిలుస్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. విభజన తర్వాత ఎపికి న్యాయం జరగలేదని భావించిన నరేంద్ర మోడీ ఎపిని బలోపేతం చేయడానికి మోడీ చర్యలు తీసుకున్నారని చంద్రబాబు వివరించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు అనేక యూనివర్సిటీలను రాష్ట్రానికి కేటాయించారని,. రాష్ట్ర పునర్నిర్మాణానికి మోడీ అందించిన సాయం మరువలేనిదని చంద్రబాబు నాయుడు చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలు అన్నిటినీ పూర్తిగా అమలు చేసే బాధ్యతని తాను తీసుకుంటానని సిఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తాం అని అన్నారు. విశాఖ, రాష్ట్రానికి ఆర్థిక రాజ్యానికి అవుతుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఫార్మా వంటి అనేక పరిశ్రమలతో పాటు టూరిజం కూడా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలియజేశారు. ఖిఅమరావతి రాజధానికి మీరు శంకుస్థాపన చేశారు. మీ ఆశీస్సులతో అద్భుతమైన, అందమైన రాజధాని నిర్మిస్తాను. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, నదులను అనుసంధానం చేస్తామ'ని చంద్రబాబు వేదికపై నుంచి మోడీకి తెలియజేశారు. దేశం ఒడిదుడుకుల్లో ఉన్న సమయంలో మోడీ ప్రధానమంత్రిగా బాధ్యత స్వీకరించి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చారని అన్నారు. నరేంద్ర మోడీ కేవలం భారత ప్రధాని మాత్రమే కాదని, ఆయన గ్లోబల్ లీడర్ అని కొనియాడారు. విధ్వంస పాలకుల వలన రాష్ట్రం బాగుపడదు. అభివృద్ధిని కాంక్షించే వారిని ప్రభుత్వంలో నిరంతరం కొనసాగేలా ప్రజలు ఆలోచన చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రంలో ఎన్డీఏ, ఏపీలో కూటమి ప్రభుత్వాలు అధికారులు ఉంటేనే డబుల్ ఇంజన్ స్పీడ్‌తో అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తామని అన్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సదాశయం, సత్సంకల్పంతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రజలతో మమేకమై పనిచేస్తే అది ఆత్మ నిర్భర భారత్ అవుతుంది అని అన్నారు. అదే కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పరిశుభ్రత గురించి తెలియజేస్తూ సాగితే అది స్వచ్ఛభారత్ అవుతుంది. దేశభక్తి చాటి చెప్పుకుంటూవస్తే బలిష్టమైన భారతదేశం అవుతుంది. ఒక బలమైన భారత్ కోసం నాలుగున్నర దశాబ్దాలుగా పరితపిస్తూ అవమానాలను భరిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ భారతదేశంలోని బలమైన ఆర్థిక శక్తిగా మోడీ నిలబెట్టారని పవన్ కల్యాణ్ అన్నారు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల ప్రవేశించి రెవెన్యూ మంత్రిగా ఆర్థిక మంత్రిగా మొదలై తెలుగుదేశానికి రథసారథిగా నిలిచి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన దార్శినికుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వాన్ని నమ్మారు.. నిలబడ్డారు అందుకే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి ప్రాజెక్ట్ మనకు వచ్చాయని అన్నారు. రెండు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడితో ఏర్పాటు అవుతున్న ఈ భారీ ప్రాజెక్టుల ద్వారా ఏడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తుంది అందుకు మోడీకి పవన్ కల్యాణ్. ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా అమరావతి రాజధానికి సహకారం, హైవేల నిర్మాణానికి పెట్టుబడులు, రక్షిత మంచినీటి ప్రాజెక్టులు మంజూరు, మారుమూల గిరిజన గ్రామాల్లో కూడా నరేంద్ర మోడీ రోడ్లు నిర్మాణానికి చొరవ తీసుకున్నారంటే అది చాలా గొప్ప విషయం అని అన్నారు. ఏ రాష్ట్ర, ఏ ప్రాంతం వెనకబడి ఉండకూడదనే ఆలోచనతోనే ఇంత భారీ పెట్టుబడులు ఉత్తరాంధ్రకు ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. అభివృద్ధికి ఆస్కారమే లేదు అని చెప్పుకునే పరిస్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్రప్రదేశ్ అనే చెప్పే స్థితికి తీసుకొచ్చారు. దీనికి సమర్థవంతమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ రాష్ట్రానికి అండగా మోదీ ఉండటమే కారణమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ప్రధాని మోడీకి దీర్ఘాయుష్ ఇవ్వాలని. లక్ష్మీ నరసింహ స్వామి ఈ దేశాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ న.మో ప్రధాన మంత్రి అర్థం మార్చారు. నమో పేదవాళ్లకు విశ్వాసం.. నమో పేదల చిరునవ్వు నమో అన్నదాతల కళ్ళలో ఆనందం. అసమర్ధ పాలన వలన రాష్ట్రం విడిపోయింది.అలాంటి సమయంలో మన రాష్ట్రానికి మోడీ ఆక్సిజన్ అందించారని లోకేష్ చెప్పారు. పోలవరంతో సహా అనేక ప్రాజెక్టులకు నిధులు విడుదల చేశారని చెప్పారు. భోగాపురం ఎయిర్పోర్ట్ పనులు వేగవంతం అయ్యాయి. వెయ్యి రూపాయలు పెన్ పెన్షన్ పెంచడానికి గత ప్రభుత్వం మీనమేషాలు లెక్కపెట్టిందని.. కానీ ఒకే ఒక సంతకంతో చంద్రబాబు వెయ్యి రూపాయలు పెన్షన్‌ని పేదలకు అందించారని లోకేష్ తెలియజేశారు. చంద్రబాబు నాయుడు త్వరలో మెగా డీఎస్సీ ప్రకటించబోతున్నారని చెప్పారు.

# ప్రధాని మోడీకి జన నీరాజనం

>> లో పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రధాని, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ప్రజల నుంచి పూల వర్షంతో నీరాజనాలు అందుకున్నారు. సిరిపురం జంక్షన్ నుంచి ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వరకు సుమారు కిలో మీటరు మేర భారత ప్రధాని నరేంద్ర మోడీ, చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ వాహనంపై నుంచి ఇరువైపులా ఉన్న ప్రజలకు అభివాదం చేసి ముందుకు సాగారు. ఈ రోడ్ షోలో కూటమి నేతలు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరు కాగా మోదీ.. మోదీ..నామస్మరణతో విశాఖ ప్రాంతం మారుమోగింది. మోదీ, చంద్రబాబు, పవన్ రోడ్ షో పట్ల విశాఖ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# 2.08 లక్షల కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**విశాఖపట్నం, జనవరి 8, ప్రభాతవార్త:** వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాల వాసులు మునుపెన్నడు చూడని అభివృద్ధిని చూడబోతున్నారు. ఈ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి వెనుకంజువేసే స్థితి నుంచి.. ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు క్యూ కట్టే పరిస్థితి ఏర్పడింది. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉమ్మడి కృషి ఫలితంగా ఇది సాధ్యమైంద ని చెప్పక తప్పదు. కేంద్రం ఎప్పుడు ఉత్తరాదిపైనే మమకారం చూపిస్తోందని, దక్షిణాదిని విస్తరించిందన్న ఆరోపణకు ప్రధాని మోదీ తెరదించారు. ఏకంగా 2. 08 లక్షల కోట్ల రూపాయల భారీ ప్రాజెక్టులను ఉత్తరాంధ్రలో నెలకొల్పి దక్షిణాది పట్ల తనకున్న విధేయతను చాటుకున్నారు. ఈ ప్రాజెక్టులన్నీ అందుబాటులోకి వస్తే 70 లక్షల మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. విశాఖ వేదికగా బుధవారం జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ 2. 08 లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం సమీపంలోని పూడిమడక వద్ద అత్యాధునిక ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. హరిత ఇంధనం, సుస్థిర భవిష్యత్తుకు తొలి అడుగు పడింది. జాతీయ గ్రీన్ హడ్రోజన్ మిషన్‌లో భాగంగా ఇదే తొలి గ్రీన్ హైడ్రో జన్ హబ్. ఈ ప్రాజెక్టు పెట్టుబడి దాదాపు రూ. 1,85,000 కోట్లు. 20 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాల్లో పెట్టుబడి ఇందులో భాగం. తద్వారా, రోజుకు 1500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థంతో ఇది దేశంలోని అతిపెద్ద సమీకృత గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రాల్లో ఒకటిగా మారింది. దానితోపాటు హరిత మిథనాల్, హరిత యూరియా, పర్యావరణ హిత వైమానిక ఇంధనం సహా రోజుకు 7500 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులను అందించగల సామర్థ్యం ఉన్న ఈ ప్రాజెక్టు ప్రధానంగా ఎగుమతి మార్కెట్ ను లక్ష్యంగా పని చేస్తుంది. 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించాలన్న లక్ష్యం దిశగా భారత్ కు ఈ ప్రాజెక్టు విశేషంగా సహాయపడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో రూ. 19,500 కోట్ల విలువైన వివిధ రైల్వే, రోడ్డు ప్రాజెక్టులను ప్రధానమంత్రి జాతికి అంకితం చేయడంతోపాటు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగా పలు ఇతర ప్రాజెక్టులతోపాటు విశాఖపట్నంలో దక్షిణ తీర రైల్వే ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఆరోగ్య, రక్షణ సదుపాయాల కల్పనతోపాటు చౌక ధరల్లో వైద్యాన్ని అందించాలన్న ప్రధాని దార్శనికతలో భాగంగా అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో భారీ ఔషధ పార్కుకు ప్రధానమంత్రి మోదీ బుధవారం శంకుస్థాపన చేశారు.

# ఆరుగురు మృతి

>> బైరాగిపట్టెడలోని రామానాయుడు పాఠశాల, సత్యనారాయణపురంలోని కౌంటర్లవద్ద బుధవారం రాత్రి పెద్దతోపులాటలో క్రిందపడిన భక్తులపై ఇతర భక్తులు తొక్కిసలాటతో ఈ విషాదం జరిగింది. పూర్తిగా టిటిడి ఉన్నతాధికారులు, విజిలెన్స్ అధికారులు, జిల్లా పోలీసు యంత్రాంగం అవగాహనలోపంతో, నియంత్రణలో వైఫల్యమే భక్తులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమైం దని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రాత్రి జరిగిన ఈవిషాద సంఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

దర్శన టోకెన్ల కోసం వచ్చి ఇంత భారీగా భక్తులు మృతిచెందడం వైఫల్యంగానే సిఎం పేర్కొన్నారు. కాగా భక్తులను దర్శనాలకు రమ్మని టోకెన్లు జారీకంటే ముందే టోకెన్లు ఇవ్వడంతోనే ఈ తొక్కిసలాట జరిగిందనేది అక్కడ ప్రత్యక్షసాక్షుల భక్తుల మాటలు.వైకుంఠద్వార దర్శన ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు కోసం భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య తోపులాట, తొక్కిసలాట జరగడంతోనే ఆరుమంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం, 20మందికిపైగా భక్తులు తీవ్ర అస్వస్థతకు గురవడం జరిగింది.

# 'మాజీ'లకు రేపు ద్వారదర్శనం ఉండదు!

## 11నుండి తొమ్మిది రోజులు అనుమతి

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలు జరిపించుకునే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ఏకాదశి(రేపు) మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి వెల్లడించింది. వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిది రోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు. వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతించబడుతుంది. పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు మినహాయించి మరెవ్వరికీ విఐపి దర్శనాలు ఉండవు. అన్ని ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది. ఆ పదిరోజులు దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు. అయితే వైకుంఠ దర్శనం చేసుకునే అవకాశంఉండదు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేశారు.

# ఇంటర్ విద్యలో సంస్కరణలు

>> తీసుకువచ్చే సంస్కరణల ఫలితాలు 10 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన విషయమని అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయన్నారు. ఇందుకు జనవరి 26, 2025 లోపు వారి అభ్యంతరాలను, సూచనలను అదే విధంగా విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఇంటర్ తొలి ఏడాది పరీక్షలు పూర్తిగా తొలగించేలా ప్రతిపాదనలు తీసుకొచ్చినట్లు కృతికా శుక్లా వివరించారు. ఇందుకు తల్లిదండ్రుల, విద్యార్థుల అభిప్రాయాలను అనుసరించి నిర్ణయం ఉంటుందన్నారు. సంస్కరణల్లో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సరాంతర పరీక్షల తొలగింపు అంశం ప్రతిపాదనల్లో ఉందన్నారు.ఇంటర్ తొలి ఏడాది పరీక్షలు పూర్తిగా కళాశాలలే సొంతంగా నిర్వహించుకుంటాయన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలనే బోర్డు నిర్వహిస్తుందన్నారు. ఇవన్నీ కేవలం ప్రతిపాదనలేనని విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి అభిప్రాయాలు తీసుకుని అమలు చేస్తామని తెలిపారు. ఈనెల 26లోగా సంస్కరణలపై సలహాలు, సూచనలు పంపాలన్నారు. ఇంటర్ బోర్డు వెబ్‌సైట్‌లో ప్రతిపాదిత సంస్కరణల వివరాలు అందుబాటులో ఉంటాయని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. 2025-26 నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎన్‌సిఇఆర్‌టి పాఠ్యపుస్తకాలు ప్రవేశపెట్టారని, నీట్, జెఇఇ వంటి జాతీయ స్థాయి పోటీపరీక్షలను దృష్టిలో ఉంచుకుని,మేధావులు,విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సంస్కరణల్లో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు తొలగిస్తున్నామని స్పష్టం చేశారు. ఆయా కళాశాలలు అంతర్గతంగా ప్రథమ సంవత్సర పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను మాత్రమే బోర్డు నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 26లోగా సంస్కరణలపై సలహాలు, సూచనలు పంపాలని ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా కోరారు. కొత్త ముసాయిదా ప్రకారం ఇంటర్ పరీక్షల విధానంలో కూడా సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయన్నారు.

ప్రతి సబ్జెక్టులో ఇంటర్నల్ మరియు ప్రాక్టికల్స్ తప్పనిసరన్నారు. ఇంటర్ బోర్డు పరీక్షల్లో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, ఖాళీలను పూరించడం, ఏకపద సమాధానాలు వంటి వాటికి మార్కుల్ని ప్రతిపాదించారన్నారు. వ్యాసరూప ప్రశ్నలకు 8 మార్కులకు బదులు 5/6 మార్కులు కేటాయించాలని భావిస్తున్నారన్నారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి. సుబ్బారావు, అకడమిక జాయింట్ సెక్రటరీ బి. విజయభారతి, ఈఆర్టీడబ్లూ రీడర్ ఎస్. కృష్ణ కాంత్, పరీక్షల ఓఎస్డీ వీ. రమేష్ తదితరలు పాల్గొన్నారు. ఏపీలో 10వ తరగతి పబ్లిక్, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ ను సైతం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పదవ తరగతి విద్యార్థులకు సంబంధించి విడుదల చేసిన షెడ్యూల్ విద్యార్థుల మానసిక స్థితికి అనుగుణంగా తయారు చేసినట్లుగా చెప్పవచ్చు. ప్రతి పరీక్షకు ఒకటి లేదా రెండు రోజులు కాల వ్యవధి ఉంచి, విద్యార్థులు మరింతగా సమయం తీసుకుని ఉన్నత మార్కులు సాధించేలా షెడ్యూల్ ప్రకటించారు.ఇక ఇప్పుడు విద్యావ్యవస్థకు సంబంధించి మరో కీలక నిర్ణయాన్ని మంత్రి నారా లోకేష్ తీసుకున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డుకు ప్రభుత్వం ఓ సూచన చేసింది. రానున్న విద్యా సంవత్సరం నుండి ఇంటర్ ఫస్టియర్ పరీక్షలను పూర్తిగా తొలగించేలా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

కేవలం ఇంటర్ సెకండియర్ పరీక్షలను మాత్రమే నిర్వహించాలని, రెండు సంవత్సరాలు పరీక్ష నిర్వహించడం ద్వారా విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయం నేపథ్యంలో ఉన్నత విద్య వైపు మక్కువ చూపడం లేదన్న అభిప్రాయం రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విధానం అమలు చేసేందుకు ఈనెల 26 వరకు విద్యార్థులు తల్లిదండ్రుల నుండి తగిన సలహాలు సూచనలను తీసుకోనున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటన జారీ చేసింది.

# పనులకు ఆమోదం

>> దుకు సిఆర్‌డిఎ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్లు వరుస టెండర్లను జారీ చేస్తున్నాయి. తాజాగా ఈ రెండు సంస్థలు కలిపి రూ.2,514 కోట్ల అంచనాలతో టెండర్లను పిలిచాయి. రాజధానిలో రోడ్ల నిర్మాణం లాంటి ట్రంక్ ఇన్ ఫ్రాతో పాటు, భూగర్భ విద్యుత్ కేబుళ్ల కోసం యుటిలీటీ డక్టులు, వరదనీటి కాలువలు, సీవరేజి, అవెన్యూ ప్లాంటేషన్, గెజిటెడ్ అధికారులు, క్లాస్ 4 ఉద్యోగుల అపార్ట్‌మెంట్లలో మిగిలిన పనులు చేపట్టేందుకు ఈ టెండర్లను జారీ చేశారు.

# రూ. 25 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

## ఆంధ్రా నుంచి తమిళనాడుకు రవాణా, ఆరుగురి పట్టివేత



సరిహద్దుల్లో పట్టుబడిన గంజాయిని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

**తడ, జనవరి 8 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ నుంచి తమిళనాడుకు తరలిపోతున్న 25 లక్షల 50 వేల రూపాయలు విలువైన గంజాయిని బుధవారం సరిహద్దుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆధ్వర్యంలోనాయుడుపేట, గూడూరు డిఎస్పీలు, తడ, చిల్లకూరు పోలీసులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. తమిళనాడుకు చెందిన ఐదుగురు, పుత్తూరుకు చెందిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గంజాయి అక్రమ రవాణా, అందులో పాల్గొన్న వారి నుంచి మూడు కార్లు కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బుధవారం ఉదయం సాధారణంగానే సరిహద్దుల్లో పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. తడకు అతి దగ్గరలో ఉన్న శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద తనిఖీలు జరుపుతుండగా తమిళనాడు వైపు వెళుతున్న ఒక కారును అనుమానించి పట్టుకున్నారు. ఇందులో 9.5 లక్షలు విలువైన 28 కిలోల గంజాయిని గుర్తించారు. వెంటనే తడ ఎస్ఐ కొండప్పనాయుడు, సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబులు జిల్లా కేంద్రానికి సమాచారం అందించారు. తడ వద్ద పట్టుబడిన నిందితులను విచారించగా, వారు తమకు గంజాయిని అమ్మిన వారి వివరాలు అందజేశారు. తడ పోలీసులకు పట్టుబడిన వారిలో ప్రధాన నిందితుడైన తమిళనాడుకు చెందిన షారుఖ్‌ఖాన్ గతంలో హత్య కేసు, ఎన్‌డిపిఎస్ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అతనితో పాటు గుమ్మిడిపూండి వద్ద స్వామిరెడ్డికండ్రిగకు చెందిన అరుణ్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. వారిచ్చిన సమాచారం మేరకు పుత్తూరులో గతంలో హోంగార్డుగా పనిచేసి తొలగించబడిన పసుపులేటి గిరిబాబు, తమిళనాడుకు చెందిన ఎం.మదన్‌కుమార్, పంజనాదన్ అజయ్, ఎం.తిరుబాకరన్‌లు గంజాయి అమ్మినట్లుగా నిర్ధారించుకొని గూడూరు డిఎస్పీ పరిధిలోని చిల్లకూరు పోలీసుస్టేషన్‌కు సమాచారం అందించారు. అక్కడ కోట క్రాస్‌రోడ్డు సమీపంలో కడివేడు గ్రామం వద్ద నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 72 కిలోల గంజాయి, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ సుమారు 16లక్షలు ఉంటుందని పోలీసులు చెప్తున్నారు. గూడూరు డిఎస్పీ రమణకుమార్, రూరల్ సిఐ కిషోర్‌బాబు, చిల్లకూరు ఎస్ఐ సురేష్‌బాబు, రూరల్ ఎస్ఐ మనోజ్‌కుమార్ తదితరులు అక్కడ ముద్దాయిలను, గంజాయిని పట్టుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, అదనపు ఎస్పీ రవి మనోహరాచారి తదితరులు సంఘటన స్థలాలకు వెళ్లి పరిశీలించి పెద్దమొత్తంలో గంజాయిని, ఒకేసారి ఆరుగురు నిందితులను పట్టుకున్న పోలీసు అధికారులను అభినందించారు.ఎస్ఐ కొండప్పనాయుడుతో పాటు హెడ్ కానిస్టేబుల్ నారయ్య, పిసిలు విజయ్, నాగరాజు, శివకుమార్, సుబ్రహ్మణ్యం, సురేష్ తదితరులను పలువురు అభినందించారు.

# తెలుగు మాట్లాడేవారికే ఓటు వేయండి

>> ముఖ్య అతిదిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ బ్రిటిషు వారు కొన్ని పదాలు, పేర్లు పలకలేక, చాలా పేర్లు, పదాలు మార్చేసి, తద్వారా మన భాషను, సంస్కృతిని చెడగొట్టారని వాటిని మనం సరిదిద్దుకోవాలన్నారు. ఆదికవి నన్నయ, సాంఘిక సంస్కరణలు తెచ్చిన కందుకూరి వీరేశలింగం, అలాగే ఎందరో పండితులు, సాహితీ వేత్తలు భాషను సుసంపన్నం చేసారని తెలిపారు.

తెలుగు వారు తమిళనాడు పదిశాతం, మహారాష్ట్ర రెండు శాతం, అండమాన్ నికోబార్ దీవుల్లో 13.2 శాతం ఉన్నారని చెప్పారు. వేదాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలలో అపార విజ్ఞానం ఉందని వెంకయ్య నాయుడు చెప్పారు. సంస్కృతంలో ఉన్న చాలా విషయాలు తెలుగులోకి అనువదించారని, ఇంకా అలాంటి ప్రయత్నం జరగాలని, సంస్కృతాన్ని రక్షించుకోవాలన్నారు. ఆంగ్లంలో 2లక్షల పైగా పదాలు మాత్రమే ఉండగా, తెలుగులో ఆరు లక్షల పదాలు ఉన్నాయని, పదాలు విజ్ఞానంతోనే పుడతాయని చెప్పారు. తెలుగు రాకపోవడం వలన నేల ఉసిరి, పునర్వ ఆకు, వంటివి కూడా తెలియని పరిస్థితి వస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు, మార్వాడీలు, ఇతర రాష్ట్రాల వాళ్లు ఆంధ్రాలో ఉంటూ తెలుగు నేర్చుకుని చక్కగా మాట్లాడుతుంటే మనం ఎందుకు నేర్చుకోలేమని ఆయన ప్రశ్నించారు. తెలుగు భాష వికాసం కోసం అందరూ కృషి చేయాలని, ముఖ్యంగా సినిమాలలో కూడా పాటలు రాసేవాళ్లు, సంభాషణలు రాసేవాళ్లు తెలుగులోనే రాయాలని, ఆంగ్ల పదాలు వీలైనంత మేరకు లేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. ప్రపంచంలో 600భాషలు అంతరించాయని లెక్కలు చెబుతున్నాయని వెంకయ్య నాయుడు పేర్కొంటూ ఇలాంటి పరిస్థితి తెలుగు భాషకు రాకుండా చూడాలన్నారు. తెలుగును ప్రేమించు, ప్రోత్సహించు, కాపాడు అని ఆయన పిలుపు నిచ్చారు. మన కట్టు బొట్టు, ఆట పాట యాస, గోస అన్నీ కాపాడుకోవాలన్నారు. మరో ముఖ్య అతిథి మహాసహస్రావధాని, పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు మాట్లాడుతూ ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విధిగా తెలుగు మాధ్యమమే ఉండాలని, అలాగే డిగ్రీ వరకు తెలుగు పాఠ్యాంశం ఉండాలన్నారు. ఇందు కోసం ప్రభుత్వంపై వత్తిడి తేవాలన్నారు. ఈ సందర్భంగా డా.గరికిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోన్ చేసి, రాష్ట్ర అధికార భాషా సంఘ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలని కోరినపుడు ఇదే విషయం చెప్పానని అన్నారు. ఈ రెండు పనులు జరగనప్పుడు భాషా సంఘం ఉన్నా ప్రయోజనం లేదని, అలాగే ఈ రెండు అమలయితే భాషా సంఘంతో పనిలేదని ఆయనఅన్నారు. భాషకోసం అందరూ ఉద్యమించాలన్నారు. ఎల్ కె జి యూకేజీ కాకుండా శిశు బాల కేంద్రాలుగా వ్యవహరించాలని ఆయన సూచించారు. తెలుగు కాకపోతే మరో భాష తీసుకోవచ్చనే అవకాశం ఇవ్వకుండా డిగ్రీ వరకు విధిగా తెలుగు పాఠ్యాంశాలు ఉండి తీరాలన్నారు. నన్నయ దగ్గర నుంచి తెలుగు ప్రముఖులందరినీ కీర్తిస్తూ పద్యాలను ఆయన ఆలపించారు. దీనిలో సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు నా దృష్టిలో తెలుగు మాట్లాడేవాడే వేదపండితుడన్నారు. తెలుగే వేదమురా .. అంటూ గేయం ఆలపించారు. మహాసభలలో పద్మభూషణ్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ సాధారణంగా ఇలాంటి సభలకు 60ఏళ్ల పైబడినవాళ్లు హాజరవడం చూస్తామని అయితే విద్యార్థులు, యువత మధ్య తెలుగు మహాసభలు జరపడం అభినందనీయం అన్నారు.

**తెలుగు భాషపట్ల ప్రేమతో మహాసభలు...**

తెలుగు భాష పట్ల అపారమైన ప్రేమ ఉన్నందునే ప్రపంచ మహాసభలను ఇక్కడ నిర్వహిస్తున్నామని చైతన్యరాజు అధ్యక్షోపన్యాసంలో అన్నారు. గత ఏడాది జనవరిలో మూడు రోజులపాటు మహాసభలు జరిపి, ఐదు రోజులపాటు శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు జోడించి చేశామని ఆయన గుర్తుచేశారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఇటీవల విజయవాడలో జరిగినపుడు చేసిన తీర్మానాలపై ప్రభుత్వం స్పందించి కొన్ని నిర్ణయాలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈసారి కృత్రిమ మేధ, సాంకేతికత ఉపయోగించి అయోధ్య రాముని నమూనా ఆలయం ఏర్పాటుచేశామన్నారు. ఈ రెండు రోజుల తెలుగు మహాసభలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వారం - వర్జ్యం

తేది : 09-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
దశమి మ.12.23
భరణి మ.3.06
వర్జ్యం : రా.2.25-3.56
దు.ఉ.10.31-11.16, 2) 2.58-3.43
శుభసమయం: ఉ.8.30-9.00,
సా.4.30-4.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కాలాన్ని క్షణం కూడా వృధా చేయకుండా గడుపుతారు. మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

**వృషభం:**మీ శ్రమ అధికారుల మెప్పును పొందటానికి మాత్రం సమయం పడుతుంది.

**మిథునం:** న్యాయపరమైన చిక్కులలో చిక్కుకున్న మీ వారిని రక్షించవలసిన బాధ్యత మీపై పడుతుంది.

**కర్కాటకం:**కొన్ని పనుల విషయంలో ఓర్పు వహించుట చాలా అవసరం. సోదరుల కలయిక.

**సింహం:**పెట్టుబడులకు, పాతవస్తువుల మరమ్మత్తులు సంభవమగును. ధనవ్యయం.

**కన్య :** కనుమరుగైన వస్తువులు దొరికే సూచనలు ఉన్నాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** ఆశించిన ఋణాలు కొంత జాప్యం మీదట లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** లోకం పోకడను తెలియజేసే విధంగా ఒక సంఘటన చోటు చేసుకుంటుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:**దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యూహాలకు ప్రతివ్యూహాలు అమలుచేస్తారు.

**కుంభం:** జాయింట్ వ్యవహారాలలో వివాహ సంబంధములో అనుకోని వ్యక్తి సహకరిస్తాడు.

**మీనం :** క్రయ విక్రయాలను మునుపటి కన్నా వేగవంతంగా చేస్తారు. ఋణాలు తీరి ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైకుంఠద్వార టోకెన్ల కోసం భక్తుల పడిగాపులు



**- 24గంటల ముందే భారీగా తిరుపతికి చేరుకున్న తమిళనాడు, కర్ణాటక, ఉభయ తెలుగు రాష్ట్రాల భక్తులు**

**తిరుమల, జనవరి 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శన టోకెన్ల కోసం నిర్దేశిత సమయంకంటే 24గంటలు ముందుగానే తిరుపతికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. గురువారం ఉదయం 5గంటలకు వైకుంఠద్వార దర్శన టోకెన్లు 8ప్రాంతాల్లో 90కౌంటర్లలో 1.20లక్షల టోకెన్లు జారీచేయడానికి ముందే బుధవారం మధ్యాహ్నం 12గంటలకే తమిళ నాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు 50వేలమందికిపైగా తిరుపతిలోని ఆయా కేంద్రాల వద్ద తమతమ లగేజీలతో చేరు కున్నారు. తిరుపతినగరంలోని ఇందిరామైదానం, ఎంఆర్‌పల్లిలోని జడ్పీ ఉన్నతపాఠశాల, జీవకోనలోని ఉన్నతపాఠశాల, బైరాగిపట్టెడలోని ఉన్నతపాఠశాల, రామచంద్రపుష్కరిణి కౌంటర్ల వద్ద అశేషసంఖ్యలో భక్తులు రోడ్లపైనే, ఖాళీస్థలాల్లో తిష్టవేశారు. వీళ్ళంతా వారే స్వయంగా వెంట తెచ్చుకున్న భోజనాలు, అల్పాహారం, తాగు నీరుపై ఆధారపడ్డారు. ఇవన్నీ పూర్తిగా ఖాళీచేయడంతో నగరంలోని హోటళ్ళపై ఆధారపడ్డారు. బుధవారం సాయం త్రానికి తిరుపతి నగరంలో బయటినుండి వచ్చిన భక్తులతో కిటకిటగా మారిపోయింది. సాధా రణంగా ఆఫ్‌లైన్‌లో వైకుంఠద్వార దర్శనాలను తొలుత తిరుపతి, తిరుమల, రేణిగుంట, చంద్రగిరి, తిరుపతి రూరల్ వాసులకు కేటాయించడం పరిపాటి. ఈ ఏడాది టిటిడి అధికారులు, పాలకమండలి అత్యుత్సాహంతో సర్వసాధారణం గా అన్ని ప్రాంతాలకు చెందిన భక్తులకు ఆఫ్‌లైన్‌లో సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేసేలా చర్యలు తీసుకున్నారు. దీంతో బుధవారం ఉదయానికే భారీగా బయటి ప్రాంతాలనుండి భక్తులు తరలిరావడంతో టిటిడి కూడా చేతులెత్తేసిన పరిస్థితి నెలకొంది. రోడ్లపైనే భక్తులు తిష్టవేయడంతో ఆ మార్గాలన్నీ కిక్కి రిసిపోయాయి. తిరుపతి నగరజనం ఇబ్బం దులు తప్పలేదు. గురువారం ఉదయం 5గంటలకు టోకెన్లు జారీచేస్తామని టిటిడి అధికారులు ముందుగానే విస్తృత ప్రచారం చేయడంతో 24గంటల ముందే భక్తులు తరలి వచ్చేశారు. తిరుమల ఆలయంలో వైకుంఠద్వార మోక్షమార్గం తెరచుకోకముందే సామాన్యభక్తులు కష్టాలు తప్పలేదు. తొలినుండి టిటిడి అధి కారులు మాత్రం సామాన్యభక్తుల దర్శనాలకు పెద్దపీటవేసు_న్నామని, చిన్నపాటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తామని చెప్పినా ఆ ప్రకటనలు బుధవారం మధ్యాహ్నానికే నీరు గారిపోయాయి. పెరిగిన బయటిప్రాంతాలకు చెందిన సామాన్యభక్తుల తాకిడితో తిరుపతినగరం జనసంద్రంగా మారింది. అర్ధరాత్రి వరకు కౌంటర్లవద్దకు భక్తులను అనుమతించకపోవడంతో విపరీతమైన చలికి వణుకుతూ, పస్తులతో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రశాంతమైన వాతావరణం ఉండే తిరుపతి నగరం బయటిప్రాంతాల భక్తుల రణగొణధ్వనులతో హోరెత్తింది. గోవిందమాల భక్తులు, కాలినడక భక్తులు, సామాన్యభక్తులు టోకెన్లు కోసం తంటాలు పడ్డారు. అటు పోలీసులు ఇటు టిటిడి విజిలెన్స్‌సిబ్బంది కూడా భారీగా తరలివచ్చిన భక్తులతో తలలుపట్టుకోవాల్సి వచ్చింది. గురువారం ఉదయం నుండి వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియలతో బాటు 12వతేదీకి కూడా టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్లు జారీచేస్తామని, బుధవారం టోకెన్లు ఇవ్వబోమని టిటిడి అధికారులు అత్యుత్సాహంతో లక్షలాదిరూపాయలు వెచ్చించి ప్రకటనలు గుప్పించారు. అయితే ఈ ప్రకటనలు కేవలం కాగితాల ప్రకటనకే పరిమితమయ్యాయి. భక్తులు ఎవరూ గమనించేపరిస్థితి లేదనేది బుధవారం మధ్యాహ్నానికి తిరుపతిలో జనసంద్రంచేరడంతో తేటతెల్లమైంది.

## రాష్ట్రంలో 10 నుంచి 12 వరకు గోకులాల ప్రారంభోత్సవాలు..

**విజయవాడ జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన గోకులాలను సంక్రాంతి ఉత్సవాల పేరుతో ఈ నెల 10 నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధిశాఖ నిర్ణయించింది. 10న కాకినాడ జిల్లా పిఠాపురంలో నిర్వహించే కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హాజరు కాను న్నారు. మిగిలిన జిల్లాల్లోనూ మంత్రులు, ఎమ్మె ల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో గోకులాలను ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలె క్టర్లు, డ్వామా పథక సంచాలకులకు సూచిస్తూ పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ కృష్ణతేజ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల కోసం గత ఏడాది అక్టోబరు 14నుంచి 20 మధ్య పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల పేరుతో గ్రామ సభలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు షెల్టర్ల కోసం రాయితీలపై రైతులతో గోకులాలను నిర్మించాలని నిర్ణయించారు.

## బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి క్యాపిటల్ ఛైర్మన్ గా మాటూరి రంగనాథ్

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బాయ్) అమరావతి క్యాపిటల్ సెంటర్ ఛైర్మన్ గా గుడివాడ అమ్మకన్ స్ట్రక్షన్స్ అధినేత మాటూరి రంగనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నాగమల్లేశ్వరరావు ప్రకటించారు. విజయవాడ వేదికగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. అమరావతి క్యాపిటల్ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఎస్ సత్యన్నారాయణ, కోశాధికారిగా కెపి కిరణ్, ఉపాధ్యక్షులుగా పట్నాయక్, రాజేష్, సంయిక్త కార్యదర్శిగా వి.వెంకట నారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ఛైర్మన్ మాటూరి రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పట్ల సానుకూలంగా ఉండటం పరిశ్రమకు కలిసి వచ్చే అంశంగా మారిందన్నారు. సింగిల్ విండో విధానంలో అనుమతుల మంజూరు ప్రక్రియ వేగవంతం అయితే భవన నిర్మాతలకు మరింత మేలు కలుగుతుందన్నారు. ఇప్పటికీ కొన్ని సమస్యలు స్థిరాస్తి రంగాన్ని వెంటాడు తున్నాయని, నారెడ్కో, క్రెడాయ్ వంటి ఇతర అసోసియుషన్లతో కలిసి వీటి పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు, మంత్రి నారాయణ ఇప్పటికే స్థిరాస్తి సమస్యల పరిష్కారం కోసం ఎంతో చేస్తున్నారని అభినందించారు.

ఈ కార్యక్రమంలో బిల్డర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియా నూతన సంవత్సరం డైరీని ఇరవై సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అవిష్కరించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

## యువతలో నైపుణ్యాభివృద్ధికి సుజ్లాన్‌తో భాగస్వామ్యం

**విజయవాడ జనవరి 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పవన్ విద్యుత్ రంగంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు సుజ్లాన్ ఎనర్జీ లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మంత్రి లోకేశ్ నివాసంలో సంస్థ, ప్రభుత్వ ప్రతినిధులు, అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ ఈ ఒప్పందంతో క్లీన్ ఎనర్జీ రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన నైపుణ్యాలు యువతకు అందుతాయి. పవన విద్యుత్ రంగానికి అవసరమైన శిక్షణను ఐటీఐ, డిప్లొమా, ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యార్థులకు అందిస్తాం. కొన్ని ఎంపిక చేసిన కళాశాలల్లో ప్రయోగశాలలు ఏర్పాటుచేస్తాం. విండ్ ఎనర్జీ టెక్నాలజీలో అధునాతన పరిశోధన, ఎక్సలెన్స్ సెంటర్లు అందుబాటులోకి వస్తాయి. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉపాధి పొందేలా గ్లోబల్ సర్టిఫికెట్లను అందిస్తాం. అప్రెంటీస్‌షిప్, ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు విద్యార్థులను స్థానిక పరిశ్రమలతో అనుసంధానిస్తాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుజ్లాన్ గ్రూప్ సీఈవో జేపీ చలసాని, సీహెచ్‌ఆర్‌వో రాజేంద్ర మెహతా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్ , బ్లేడ్ టెక్నాలజీ, సివిల్ వంటి కీలక రంగాల్లో 12వేల మందికి శిక్షణ ఇస్తామని తెలిపారు. గ్రీన్ స్కిల్లింగ్‌కు అనుగుణంగా మానవ అవసరాలు భవిష్యత్తు అభివృద్ధి అంచనాలను డేటా ఆధారంగా స్వనీతి ఇనిషియేటివ్ ట్రస్ట్ విశ్లేషిస్తుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ నైపుణ్య అవసరాలపై ప్రత్యేక దృష్టి పెడుతుందన్నారు. ఉండవల్లిలోని నివాసంలో ఆ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వనీతి ఇనిషియేటివ్ ట్రస్ట్ ఉమా భట్టాచార్య, స్టేట్ కన్సల్టెంట్ శివప్రసాద్ పాల్గొన్నారు.

## ‘అనితర సాధ్యుడు’ సోమనాథుడు

**- అంతరిక్షం, ఆధ్యాత్మికం రెండు కళ్లు**

**- శ్రీహరికోట, సూళ్లూరుపేటలతో ఎనలేని అనుబంధం**

**శ్రీహరికోట (తడ), జనవరి 8 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధనను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌ది. మూడేళ్ల పదవీ కాలంలో ఆయన రాకెట్ విజ్ఞానంలో రారాజు అనిపించుకున్నారు. అంతరిక్ష పరిజ్ఞానాన్ని అనితరసాధ్యుడుగా గుర్తింపు పొందారు. 2022 జనవరి 14న అప్పటి ఇస్రో ఛైర్మన్ కె.శివన్ ద్వారా ఎస్.సోమనాథ్ భారత అంతరిక్ష కార్యదర్శి, అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందే కోవిడ్ మహమ్మారి వల్ల ఇస్రో పరిశోధనలు కొంత నత్తనడక నడుస్తున్నాయి. 2020, 2021లలో కేవలం రెండేసి రాకెట్లు మాత్రమే శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. అయితే సోమనాథ్ రావడంతో రాకెట్ ప్రయోగాలు వేగం పుంజుకున్నాయి. ముఖ్యం గా విదేశీ ఉపగ్రహాలను ఎక్కువ సంఖ్యలో శ్రీహరికోట నుంచి ప్రయోగించారు. ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించారు. కేంద్రప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోడీతో సన్నిహిత సంబంధాలు సోమనాథ్‌కు కలిసివచ్చాయి. కేరళ రాష్ట్రానికి చెందిన మాధవన్‌నాయర్, కె.రాధాకృష్ణన్‌ల తర్వాత మూడవ శాస్త్రవేత్తగా ఆయన ఇస్రో ఛైర్మన్ అయ్యారు. అంతకుముందు తిరువనంతపురంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్ డైరెక్టర్‌గా పనిచేసి పిఎస్ఎల్‌వి రాకెట్ల నిర్మాణం,



సమావేశంలో సోమనాథ్

అనుసంధానంలో టీమ్ లీడర్‌గా వ్యవహరించి ఉన్నారు. జిఎస్ఎల్‌వి, ఎల్‌విఎం3 వంటి భారీ రాకెట్ల నిర్మాణంలో కూడా కీలకపాత్ర పోషించిన సోమనాథ్.. ఇస్రో ఛైర్మన్‌గా దేశానికి ఎనలేని సేవలు అందించారు. సూర్య, చంద్ర గ్రహాల పరిశోధనలో సోమనాథుడు భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు సాధించిపెట్టారు. చంద్రయాన్-3 ప్రయోగం ప్రపంచంలోనే తొలిసారి చంద్రుని దక్షిణ ధ్రువంపై ఉపగ్రహం కాలుమోపడం వంటి ఘట్టాలతో ఇస్రోతో పాటు సోమనాథ్ పేరు మార్మోగిపోయింది. ఆదిత్య-ఎల్1 పేరుతో సూర్య పరిశోధనలకు ఒక ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు. స్మాల్‌శా ాటిలైట్ లాంచ్ వెహికల్ అనే బుల్లి రాకెట్ల ప్రయోగానికి శ్రీకారంచుట్టి ప్రయోగించారు.

## ఖోఖో ‘వరల్డ్ కప్’ చీఫ్ రిఫరీగా మడకా ప్రసాద్

**గుడివాడ, జనవరి 8 ప్రభాతవార్త** ఖోఖో వరల్డ్ కప్ చీఫ్ రిఫరీగా గుడివాడ పట్టణానికి చెందిన రాష్ట్ర ఖోఖో సంఘం కన్వీనర్ మడకా ప్రసాద్‌ను నియమిస్తూ జాతీయ ఖోఖో సమాఖ్య సంఘం సమాచారం అందించిందని, రాష్ట్ర ఖోఖో సంఘం కార్యదర్శి ఎం.సీతారామిరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎం.సీతారామిరెడ్డి మాట్లాడుతూ మడకా ప్రసాద్ ఇప్పటికే ఏషియన్, సౌత్ ఏషియన్, జాతీయ క్రీడల్లో ఖోఖో న్యాయ నిర్ణేతగా వ్యవహరించారని ఆయన తెలిపారు. ఈ నెల 13 నుండి న్యూఢిల్లీలో జరిగే మొట్టమొదటి ఖోఖో అంతర్జాతీయ పోటీలకు రిఫరీగా నియామకంపై గుడివాడ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

## పిఎం ‘సూర్యఘర్’ పథకంతో 300 యూనిట్ల ఉచిత విద్యుత్

**కోటిమందికి సౌరవిద్యుత్ - బిజిలీ యోజన పథకం ద్వారా విద్యుత్ ఉచితం**

**విజయవాడ,జనవరి 8,ప్రభాతవార్తప్రతినిధి:** సౌర విద్యుత్తు వినియోగదారులకు కేంద్రం సహకారంతో ఏపీ ప్రభుత్వం పలురాయితీలను అందించనున్నది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇంధనశాఖ కీలక సమాచారాన్ని వెల్లడించింది. దేశవ్యాప్తంగా కోటి మంది ప్రజలకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయితీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ద్వారా 300 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ పొందవచ్చు. ఇంతకీ ఈ పథకం కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి? సబ్సిడీ ఎలా పొందాలి? అనే విషయాలను గమనిస్తే సౌర విద్యుత్ ను అందరికీ చేరువ చేసి, సుస్థిర ప్రగతి సాధించాలన్న లక్ష్యంతో కేంద్రం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా మూడు కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీ ఇస్తోంది. ఒక్కో కిలోవాట్‌కు రూ.30వేలు సబ్సిడీని కేంద్రం అందిస్తుంది. 2 కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు అయితే రూ.78 వేలు మాత్రమే సబ్సిడీ లభిస్తుంది. అంటే 3 కిలోవాట్ల సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేయడానికి రూ.1.45 లక్షలు ఖర్చయితే అందులో కేంద్ర ప్రభుత్వం గరిష్ఠంగా రూ.78 వేలు భరిస్తుంది. మిగిలిన మొత్తాన్ని పూచీకత్తు అవసరం లేకుండా తక్కువ వడ్డీకే బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చు. నెలకు 150 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారికి 1 నుంచి 2 కిలోవాట్ల రూఫ్‌టాప్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందని సూర్యఘర్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. 150 నుంచి 300 యూనిట్లు చొప్పున వినియోగించే వారు 2 నుంచి 3 కిలోవాట్ల సామర్థం కలిగిన ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. 300 యూనిట్లకు పైబడి కరెంట్ ను వినియోగించే వారు మూడు కిలోవాట్, ఆ పైబడి సామర్థం కలిగిన సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. మూడు కిలోవాట్లకు మించి సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నా గరిష్ఠంగా రూ.78 వేలు మాత్రమే సబ్సిడీగా చెల్లిస్తారు. మిగులు కరెంట్ కావాలంటే నెట్‌మీటరింగ్ ద్వారా విక్రయించుకోవచ్చు సూర్యఘర్ వెబ్‌సైట్ ప్రకారం 1 కిలోవాట్‌కు దాదాపు 120 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. అంటే ప్రస్తుత వినియోగం ప్రకారం నెలకు రూ.1000 కరెంట్ బిల్లు వస్తుంది. అదే సోలార్ వ్యవస్థ ఏర్పాటు వల్ల అయ్యే ఖర్చు రూ.338 మాత్రమే అవుతుంది. దీంతో సంవత్సరానికి రూ.8వేలు ఆదా అవుతుంది. అదే నెలకు 240 యూనిట్లు వినియోగించే వారికైతే నెలకు రూ.2 వేల వరకు విద్యుత్ బిల్లు వస్తుందనుకుంటే, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు వల్ల రూ.333 మాత్రమే ఖర్చవుతుంది. ఈ పథకంలో రాదల్చిన వారు పీఎం సూర్యఘర్ పోర్టల్‌లో పేరును రిజిస్టర్ చేసుకోండి. ఇందుకోసం మీ రాష్ట్రం, విద్యుత్ సరఫరా చేసే కంపెనీని సెలెక్ట్ చేసుకోవాలి. ఆపై మీ విద్యుత్ కనెక్షన్ కన్స్యూమర్ నెంబరు, మొబైల్ నెంబరు, ఈమెయిల్ ఐడీని ఎంటర్ చేయండి. ఇప్పుడు కన్స్యూమర్ నెంబర్, మొబైల్ నంబర్‌తో సైట్ లలాగిన్ అవ్వాలి.

## ఇఎస్ఐ ఆసుపత్రులకు సూపర్ స్పెషాలిటీ హోదా

**మంత్రి వాసంశెట్టి సుభాష్**

**విజయువాడ.జనవరి8.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న నాలుగు ఈ.ఎస్.ఐ ఆసుపత్రుల ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆంధ్రప్రదేశ్ కార్మిక, ఫ్యాక్టరీల, బాయిలర్ల బీమా వైద్యశాఖ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు ఏపీ కార్మిక శాఖ లేబర్ . ఐ.ఎం.ఎస్ డిపార్ట్మెంట్‌ల సమీక్షా సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 14.5 లక్షలుగా ఉన్న బీమా కార్మికుల సంఖ్యను 25 లక్షలు పెరిగే విధంగా కార్మిక శాఖతో సమన్వయం చేసుకొవాలన్నారు. ఈ సంఖ్య పెరిగే విధంగా చూడాలన్నారు. విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి ఈఎస్ఐ హాస్పిటల్స్ లను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ గా అభివృద్ధి చేయాలి. ప్రస్తుతం ఉన్న హాస్పిటల్స్ డిస్పెన్సరీలు డయాగ్నోస్టిక్ సెంటర్ లను పూర్తిస్థాయిలో పనిచేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా అవసరమైన సిబ్బందిని, పరికరాలు సమకూర్చటంలో తగు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలి. ఈ.ఎస్.ఐ.సి అందించే పనులు పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఎక్కువ ప్రయోజనం పొందుటకు అవసరమైన ప్రతిపాదనలు రెడీ చేయాలి అని సూచించారు. తనిఖీ అధికారులు లేకపోవడం వల్ల ఫ్యాక్టరీలలో, షాపుల్లో పనిచేయు కార్మికులకు ఈఎస్ఐ కార్డ్స్ నమోదు చేయలేకపోతున్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైతే స్పెషల్ డ్రైవ్ ను



నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల తణుకులో అక్కడి ఎంఎల్‌ఏ, మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడులో హాస్పిటల్స్ ఏర్పాటు చేయమని కోరారు. దానికి అవసరమైన ప్రతిపాదనలు పరిశీలించి నాకు అందజేయాలని తెలిపారు.

## రైల్వే పర్సనల్ విభాగం అధికారుల బదలీలు

**- గుంతకల్లు డిఎంగా హెచ్‌ఎల్ఎన్ ప్రసాద్**

**గుంతకల్లు రైల్వే,జనవరి 8,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే పర్సనల్ విభాగంలో పనిచేస్తున్న పలువురు అధికారులను స్థానచలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధి కారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జీఎం డిప్యూటీ కార్యదర్శిగా పని చేస్తున్న హెచ్‌ఎల్ఎన్ ప్రసాద్‌ను గుంతకల్లు డిపిఓగా బదిలీ చేశారు. పర్సనల్, జనరల్ విజి లెన్స్ అధికారిగా పనిచేస్తున్న బి శ్రీనివాస రావును జీఎం డిప్యూటీ కార్యదర్శిగా నియ మించారు. నాందేడ్ డివిజన్‌లో ఏపిఓగా పని చేస్తున్న సోపాన్ విశ్వనాథ్ ఫాడేను విజయవాడ డివిజన్‌లో ఏపిఓ ట్రాఫిక్‌గా బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎం అనిరూధ్‌ను నాందేడ్ డివిజన్‌లో ఎపిఓగా నియమించారు.

# తిరుమల సమాచారం

## రేపు తెల్లవారుజామున ఆగమోక్తంగా తెరచుకోనున్న వైకుంఠద్వారాలు!

**- ఉదయం 5గంటల నుండి ప్రముఖులకు స్వామి దర్శనం**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి ఘడియల సంద ర్భంగా కలియుగవైకుంఠం ఏడకొండ ల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు శుక్రవారం వేకువ జామున (రేపు)2గంటలకు తెరచు కోనున్నాయి. వైఖానస ఆగమోక్తంగా విశేష పూజాది కార్యక్ర మాలు, కైంకర్యాలు నిర్వహించిన అనంతరం శ్రీవారి ఆలయ అర్చకులు, అధి కారులు తెల్లవారుజామున 2గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరవనున్నారు. ఆ తరువాత ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు ఏకాంతంగా అభిషేకం నిర్వహించి విశేష ఆభరణాల అలంకరణ చేస్తారు. కైంకర్యాలు ముగిసిన తరువాత రేపు ఉదయం 5గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, టిటిడి బోర్డు సభ్యులు వారివారి కుటుంబాలతో కలసి వైకుంఠద్వార దర్శనం చేసుకోనున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి లేని లఘుదర్శనం కల్పిస్తారు.

-రేపు స్వర్ణరథం: వైకుంఠ ఏకాదశి పర్వదినాన శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు స్వర్ణరథం ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. విశేష అలంకరణలో మలయప్పస్వామి స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో భక్తులను కటాక్షించనున్నారు. ఆ తరువాత ఉత్సవమూర్తులు వాహనమండపంలోనే సాయంత్రం 4గంటల వరకు ఉంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు.

## సామాన్యభక్తుల దర్శనాలకే ప్రాధాన్యత

**- టిక్కెట్లు, టోకెన్లు లేకుంటే ఆలయంలోనికి అనుమతించరు - భక్తులు మాస్కులు ధరించి కొండకు రండి - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వ దినాలతో కలిపి పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు సామాన్యభక్తులకే ప్రాధాన్యతనిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్పష్టం చేశారు. టిక్కెట్లు, టోకెన్లు లేని భక్తులకు పదిరోజులు దర్శనాలు ఉండవని, తిరుమలకు వచ్చి ఏర్పాట్లు, స్థానిక ఆలయాలు,సందర్శన ప్రాంతాలను దర్శించుకోవచ్చన్నారు. దర్శన టిక్కెట్లు, టోకెన్లు పొందిన భక్తులు నిర్దేశిత రోజు, సమయానికి తిరుమలకు రావాలని విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాల్లో భక్తులకు ఏర్పాట్లు, సౌకర్యాల కల్పనపై బుధవారం ఉదయం అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, పనబాకలక్ష్మి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్‌తో కలసి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియాకు వెల్లడించారు. రేపు ఉదయం 5గంటలకు వైకుంఠ ఏకాదశిన ప్రముఖులకు బ్రేక్ దర్శనాలు ప్రారంభమవుతాయన్నారు. ఉదయం 8గంటలనుండి సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించేలా చూస్తామన్నారు. రేపు ఉదయం స్వర్ణరథం, శనివారం ఉదయం చక్రస్నానమహోత్సవం ఉంటుందన్నారు. అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశామని, 7లక్షలమందికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామన్నారు. 2,770సిసికెమెరాలతో తిరుమల అంతటా భద్రత పర్యవేక్షిస్తారన్నారు. ప్రముఖులకు జారీచేసిన దర్శన టిక్కెట్లపైనే పార్కింగ్ సౌకర్యం కూడా సూచించడం జరిగిందన్నారు. ఆ సమయానికి నిర్దేశిత ప్రాంతాలకు చేరుకుని భక్తులు ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం చేసుకోవాలని ఛైర్మన్ నాయుడు కోరారు.

## 170మంది సిబ్బందితో ప్రయాగ్‌రాజ్‌లో శ్రీవారి నమూనా ఆలయంలో సేవలు

**- ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరిన కల్యాణరథం**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభం కానున్న మహాకుంభమేళాలో టిటిడి శ్రీవారి నమూనా ఆలయం నిర్మించిందని, అక్కడ 170మంది సిబ్బందితో ప్రతిరోజూ కైంకర్యాలు జరిపిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. జనవరి 13నుండి ఫిబ్రవరి 26వరకు మహా కుంభమేళా జరిగే సెక్టార్ 6లో శ్రీవారి నమూనా ఆలయం ఉందన్నారు. అక్కడ స్వామివారికి నిత్యకైంకర్యాలు తిరుమల ఆలయం తరహాలోనే జరుగుతాయన్నారు. ప్రయాగ్‌రాజ్‌కు కల్యాణరథం పంపేందుకు బుధవారం ఉదయం ఆలయం ముందు పూజలు చేసి లాంఛనంగా జండా ఊపారు. జనవరి 18,26,ఫిబ్రవరి 3,12తేదీల్లో నాలుగుసార్లు స్వామివారి కల్యాణోత్సవాలు నిర్వహిస్తామన్నారు. టిటిడి నుండి అర్చకులు, వేదపండితులు, వివిధ విభాగాల సిబ్బంది ప్రయాగ్‌రాజ్‌కు వెళతారన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,,జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, వైఖానస ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కిరణ్‌దీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి

**- తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు**



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండా లని తెలంగాణా మంత్రి శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరు కున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణా ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందంగా ఉండాలని కోరారు.

## సాంకేతిక ఆధారంగా వ్యర్థాలు వేరుచేస్తాం

**- కొంతభాగం వ్యర్థాలతో ఎరువు తయారీ: టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు**

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై గత దశాబ్ధకాలంగా ప్రోగైన వ్యర్థాల నిల్వచేసే డంపింగ్‌యార్డును బుధవారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తనిఖీ చేశారు. భారతప్రభుత్వ మాజీ సైంటిఫిక్ సలహాదారుడు జి.సతీశ్‌రెడ్డితో కలసి ఛైర్మన్ కాకులకొండ వద్ద డంపింగ్‌యార్డును పరిశీలించారు. ఇక్కడ భారీగా నిల్వఉన్న వ్యర్థాలను

వేరుచేసి తరలించడంపై దృష్టి పెడతామన్నారు .ముందుగా కొంత వ్యర్థాలను ల్యాబ్‌కు పంపి తనిఖీ చేస్తామన్నారు. ఈ వ్యర్థాలను కొంతభాగం ఎరుగు చేస్తామని, మిగిలిన దాన్ని ఇక్కడ నుండి తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వార్త

పొరపాట్లు చేయకుండా ఉండటానికి ఏకైక మార్గం అనుభవం సంపాదించడం.

న-ఎమ్. షాగిన్యాన్

# భరోసాకు వెనుకడుగేల?

ఒకప్పుడు ఉవ్వెత్తున ఎగిసిన పంజాబ్ రైతు ఉద్యమానికి కేంద్రప్రభుత్వం దిగివచ్చి మూడు జీఓలను ఉపసంహరించుకున్న చరిత్ర మనకు తెలిసిందే. ఆనాటి నిర్ణయాలు, ఒప్పందాల మీద పెద్దగా నమ్మకం లేక మళ్లీ పంజాబ్ రైతులు ఉద్యమబాట పట్టారు. ఈసారి పట్టుదల ఏమాత్రం తగ్గినట్లు కనిపించడం లేదు. తాజాగా ఎగసిన రైతుఉద్యమాన్ని అణిచివేసేందుకు కేంద్రప్రభుత్వం టక్కు టమార గోకర్ణ విద్యలను ఉపయోగిస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దేశవ్యాప్తంగా రైతుల పంట ఉత్పత్తులకు ప్రకటిస్తున్న మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో ఈసారి పంజాబ్ హర్యానా రైతు సంఘాలు ముందుకురికాయి. ఈఒక్క అంశంపై హామీదొరికితే చాలనుకుంటున్నారు. ఈఅంశమే దేశవ్యాప్తంగా రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందన్న ధోరణితో ఎంతో విశ్వాసంతో వారు ఉద్యమిస్తున్నారు. తొలుత శంభూ జంక్షన్ వద్దనున్న రైతు నాయకులకు పోలీసులు మేళతాళాలతో స్వాగతం పలికారు. అయినా కిసాన్ సంఘాలు పట్టు విడవకుండా తాము నమ్మినదారిలో ఉద్యమిస్తున్నారు. తాజాగా పంజాబ్ హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరిశిబిరం వద్ద జగ్ జీత్‌సింగ్ దల్లేవాల్ (70) నిరాహారదీక్ష చేపట్టారు. దాదాపు మూడేళ్ల కిందట రైతులకు వ్యతిరేకంగా ఉందని రద్దైన మూడు జీఓలను మళ్లీ మరో రూపంలో దొడ్డిదారిన కేంద్రం తీసుకువస్తోందనే సందేహాలు రైతాంగంలో తలెత్తాయి. గత అనుభవాల రీత్యా కేంద్ర ప్రభుత్వం రైతు ఉద్యమాన్ని నిరోధించేందుకు కొత్త కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ఎక్కడా చెప్పుకోదగిన సంఘటనలు లేవు. కానీ ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాల్సివచ్చింది. గత ఏడాది నవంబరు 26 నుంచి రైతు నాయకుడు జగదీష్ సింగ్ దల్లేవాల్‌దాదాపు 43 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆయన శరీరంలోని అన్ని అవయవాలు పని చేయడానికి మొండికేస్తున్నాయి. సుప్రీం మందలింపులు, ప్రభుత్వాలు కదలిరావడం వగైరా అని ప్రయత్నాలు జరిగాయి. కానీఆయన మాత్రం తన నిరాహార దీక్షను వదిలిపెట్టేందుకు సిద్ధంగా లేరు కేవలం 'నిరసన' మాత్రమే అయితే సామదాన భేద దండోపాయాలతో నిరోధించగలిగేవారే కానీ ఆయన చేపట్టిన నిరశన దీక్షను ఆపాలంటే ఆయన సమ్మతి కావాలి. పైగా చుట్టూ ఉన్న రైతు నేతలెవరూ అంగీకరించడం లేదు. దాంతో సుప్రీం కలగచేసుకొని ఆ రైతు నేత సజీవంగా ఉండటం ఇష్టంలేదా!? అంటూ రైతుల్ని మందలించారు. రైతుల అంగీకరిస్తే తప్ప దల్లేవాల్‌కు సరైన చికిత్స అందించలేమని పంజాబ్ హర్యానా ప్రభుత్వాలుసుప్రీంకు మొరపెట్టుకున్నాయి. తాజా పరిణామాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని కూడా సుప్రీంకోర్టు వదిలిపెట్టలేదు. వారున్యాయపరమైన కోరికలనే అడుగుతున్నప్పుడు వారితో చర్చించేందుకు సిద్ధమేనన్న సంకేతాలను కూడా ఎందుకు ఇవ్వలేకపోతోందో చెప్పాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. ఈ లోగా రైతు సంఘం నాయకులు తమ సమస్యలను విన్నవించుకుంటామని కోరగా రాష్ట్రపతి ముర్ము కూడా సమయాభావం వల్ల కుదరదన్నారు. మళ్ళీ రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి రాకూడదు. దేశవ్యాప్తంగా రైతుసంఘాలన్నీ కలిసి వస్తేనే మద్దతు ధరకు చట్టబద్ధత సాధించగలమని నిరశన దీక్షలో ఉన్నదల్లేవాల్ కిసాన్ మహా పంచాయత్‌నుద్దేశించి మాట్లాడారు. అంతే కాదు నా ప్రాణం సంగతి సరే, ప్రభుత్వ నిర్ణయాల పట్ల ప్రాణం పోగొట్టుకున్న 7 లక్షల మంది ప్రాణాల కోవలోకి మరికొన్ని ప్రాణాలు చేరకూడదని ఆయన వాదిస్తున్నారు. ఇక దల్లేవాల్ ప్రాణం ముఖ్యమని సుప్రీంకోర్టు చెబుతోంది. పంట ఉత్పత్తులు మార్కెటింగ్ కమిటీ (ఏపిఎంసి) మార్కెట్లను రద్దుచేస్తూ కాంట్రాక్టు సాగును ప్రోత్సహించడాన్ని గతంలో రైతులు వ్యతిరేకించారు. పంజాబ్‌లో ఇలాంటి వ్యవస్థ బలంగా ఉంది. కానీ వాటిని రద్దంటేనే పంజాబ్ రైతులు మండిపడ్డున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ విషయంలో తీసుకొచ్చిన సంస్కరణలు కూడా రైతాంగానికి మేలు చేసేది కాదని సాగు మొత్తం ప్రయివేటు వ్యాపారుల చేతిలోకి వెళ్తుందని ఆందోళనతో ఉన్నారు. ఈ క్రమంలో తాజాగా మరో కొత్త ముసాయిదాను విడుదల చేసింది. దీనిప్రకారం దేశవ్యాప్తంగా ఏకరూప జాతీయ మార్కెట్లను ఏర్పాటు చేయాలని రాష్ట్రాలకు సూచించింది. నూతన విధానంకింద ఒకే లైసెన్సు, ఒకే రిజిస్ట్రేషన్ వ్యవస్థ, ఒకేసారి చెల్లించేలా ఫీజు ఉండనున్నాయి. ఉత్పత్తి, ఎగుమతిదారులు, రిటైల్ వ్యాపారులు, వ్యవస్థీకృత రిటైల్ వ్యాపారులు నేరుగా విక్రయాలు జరుపుకోవచ్చు. అదేవిధంగా గిడ్డంగులు, శీతల గోదాములను ప్రత్యేక మార్కెట్లుగా గుర్తిస్తారు. అలాగే, ప్రైవేటు ఈ ట్రేడింగ్ వేదికల ఏర్పాటుకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్ రుసుములను ఒకేసారి నిర్ణయిస్తారు. కేంద్రప్రభుత్వం ఎప్పుడూ ఎలాంటి ప్రతిపాదనలు చేసినా రైతు భాగస్వామ్యం లేకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం కూడా రైతు సంఘాలకు రుచించడం లేదు. దానికితోడు హరివిప్లవ పితామహుడు డా॥ ఎం.ఎస్ స్వామినాథన్ సూచించిన లాభదాయక కనీస మద్దతు ధరలపై ఎలాంటి సూచనలు చేయకపోవడాన్ని బట్టి, దీనిలో ఏదో మతలబు ఉందన్నది రైతుసంఘాల ఆలోచన. మద్దతుధరకు చట్టబద్ధత కావాలని కోరితే మార్కెటింగ్ సౌకర్యాల మీద దృష్టిపెట్టి రైతాంగ వసతులను వనరుల మీద దెబ్బకొట్టే కేంద్రప్రభుత్వ ప్రయత్నాలను రైతు సంఘాలు ఖండిస్తున్నాయి. ఈసారి కూడాప్రభుత్వం రైతుల ఆకాంక్షలతో పట్టుదలకుపోకుండా రైతు సంఘాల సమాఖ్యను సమావేశపరిచి వారిఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడం ఉభయ తారకంగా ఉంటుంది.

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



స్వామి వివేకానంద

విజ్ఞానం సాధించువారు ధన్యులు. బంగారాన్ని సంపాదించడం కంటే విజ్ఞానాన్ని సంపాదించడం మంచిది.



రవీంద్రనాథ్ ఠాగూర్

# మాతృభాషపై ప్రపంచ భాషల ఆధిపత్యం

**మాతృ భాషలో బోధన, విజయజ్ఞానాన్ని పెంచుతుంది. అలాగే సృజనాత్మకత పెంపొందుతుంది. మాతృభాష సంపూర్ణంగా వచ్చినట్లయితే ఇతర భాషలను కూడా సులభంగా నేర్చుకొనవచ్చును. ఇతర భాషలు నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదు కానీ మాతృభాషను మరవకూడదు, ఇది కొన్ని జాతుల వారసత్వ సంపదను, తరతరాలకు అందించే సాంస్కృత వారసత్వ వారధి. కనుక ప్రపంచంలో అన్ని దేశాలతోపాటు భారతదేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు అనేక భాషలు కాపాడుకోవడం ఆయా జాతుల కర్తవ్యం. భారతదేశంలో అనేక మైన మాండలికాలతో కూడిన మాతృ భాషలు ఉన్నాయి. కనుక ఆ మాతృభాషలో ఉన్న మాధుర్యాన్ని ఎప్పటికీ కాపాడుకోవడం ఆ మాతృభాషల జాతుల కర్తవ్యం.**

తరిగోపుల నారాయణస్వామి

మాతృభాష పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉన్నది. ఎందుకనగా మాతృభాష అంతరించిన రోజున జాతి అంతరించినట్లే. భాష వలన జాతి సంస్కృతి, నాగరికత, చరిత్ర తదితర అంశాలు వారసత్వంగా భాష ద్వారా ఎప్పటికీ ఉంటాయి. మరి ఆ భాష అంతరిస్తే సహజంగానే జాతి నుంచి వచ్చే అన్ని అంశాలు నశిస్తాయి. కనుక మాతృభాష కొరకు అనేక మంది కృషి చేస్తున్నారు. మరి మాతృభాష పట్ల ఆదరణ తగ్గడానికి గల కారణాలను ఒకసారి అవలోకనం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఇది కుటుంబం, సంఘం నుండి మనం మొదట నేర్చుకునే భాష. ఇది మన ఆలోచనలు, భావోద్వేగాలు అనుభవాలను రూపొందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అయితే, పెరుగుతున్న ప్రపంచీకరణ, పట్టణీకరణతో, అనేక మాతృభాషలు అంతరించిపోయే ముప్పును ఎదుర్కొంటున్నాయి. ఐక్యరాజ్య సమితి అంచనాప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 40శాతం పైగా భాషలు వాడుకలో లేకుండాపోయే, కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ఇది సాంస్కృతిక వైవిధ్యాన్ని కోల్పోవడమేకాకుండా, సమాజాల గుర్తింపు వారసత్వాన్ని తుడిచివేస్తుంది. కావున మాతృభాషల పరిరక్షణ, ప్రోత్సాహానికి చర్యలు తీసుకోవడం చాలా అవసరం. మాతృభాషల క్షీణతకు ప్రధాన కారణాలలో ఒకటి ఆంగ్లం వంటి ప్రపంచ భాషల ఆధిపత్యం. ఇంగ్లీషు అంతర్జాతీయ కమ్యూనికేషన్ భాషగా మారినప్పటికీ, అది స్థానిక భాషల అణచివేతకు దారితీసింది. అనేక పాఠశాలలు విద్యాసంస్థలు మాతృభాషల కంటే ఆంగ్లానికి ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఇది స్థానిక భాషల వినియోగం ప్రావీణ్యం క్షీణతకు దారితీసింది. మాతృభాషల పతనానికి దోహదపడుతున్న మరో అంశం పట్టణీకరణ. మెరుగైన ఆర్థిక అవకాశాల కోసం ప్రజలు నగరాలకు వెళ్లినప్పుడు, వారు తరచుగా తమ సాంస్కృతిక వారసత్వం భాషను వదిలివేస్తారు. ముఖ్యంగా యువతరం నగరంలో ఆధిపత్య భాషని అవలంబించే అవకాశం ఎక్కువగా ఉంది. దీనివల్ల మాతృభాషల వినియోగం తగ్గుతుంది. అయినప్పటికీ, మాతృభాషలను సంరక్షించడంలో సహాయపడే అనేక కార్యక్రమాలు వ్యూహాలు ఉన్నాయి. బహుభాషా విద్యను ప్రోత్సహించడం అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి. ఇందులో పిల్లలకు వారి మాతృభాషలో బోధించడం, ఇంగ్లీషు వంటి ప్రపంచ భాషలతో సహాఇతర భాషలకు పరిచయం చేయడం కూడా ఉంటుంది. బహుభాషా విద్య మాతృభాషలను కాపాడుకోవడమే కాకుండా సాంస్కృతిక వైవిధ్యం సమగ్రతను ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వకార్యాలయాలు, మీడియా పబ్లిక్ సర్వీసెస్ వంటి పబ్లిక్ డొమైన్‌లలో



మాతృభాషల వినియోగాన్ని ప్రోత్సహించడం మరొక వ్యూహం. ఇది మాతృభాషల స్థితిని ప్రతిష్ఠను పెంచడంలో సహాయపడుతుంది. వాటిని మరింత విస్తృతంగా ఉపయోగించేలా ప్రజలను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా మాతృభాషలను పరిరక్షించడంలో సాంకేతికత విశేషమైన పాత్ర పోషిస్తుంది. భాషా డాక్యుమెంటేషన్, ఆర్కైవింగ్ భవిష్యత్తు తరాల కోసం భాషలను సంరక్షించడంలో సహాయపడతాయి. ఆన్‌లైన్ భాషా కోర్సులు, భాషా అభ్యాస యాప్‌లు కూడా మాతృభాషలను ప్రోత్సహించడంలో సహాయపడతాయి. వాటిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలకు మరింత అందుబాటులో ఉంచుతాయి. మాతృభాషలను పరిరక్షించడంలో సమాజ ప్రమేయం భాగస్వామ్యం చాలాకీలకం. భాషా ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భాషా డాక్యుమెంటేషన్ ప్రాజెక్ట్‌లు మాతృభాషల ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి వాటి వినియోగాన్ని ప్రోత్సహించడంలో సహాయపడతాయి. సాంస్కృతిక వైవిధ్యాన్ని కొనసాగించడానికి మాతృభాష పరిరక్షణ అవసరం. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాల విద్య మాతృభాషలోనే కొనసాగించుట అత్యవసరం. అలాగే మాతృభాషలోకి వైద్య విద్య, శాస్త్రసాంకేతిక విద్య, ఇతర అనేక రకాల విద్యను మాతృభాషలోకి తర్జుమా చేసి బోధించవలెను. మాతృభాష పూర్తిస్థాయిలో సంరక్షణ పొందవలెను అంటే ప్రభుత్వం కొన్ని ప్రోత్సాహకాలు కొన్ని విధానాలు కచ్చితంగా పాటించాలి. మాతృభాష బోధన ఫలితంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అలాగే సాధారణ ప్రజలకు అర్థమయ్యే మాతృభాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయాలి. న్యాయస్థానంలో కూడా వాదనలు మాతృభాషలోనే అర్థమయ్యేటట్లు చూడాలి. మరీ ముఖ్యంగా, దేశంలో ఉన్నటువంటి అన్ని ఉద్యోగ నియామక ప్రక్రియలు ఆయా రాష్ట్రాల మాతృభాషలోనే జరిపి, నియామక ప్రక్రియను పూర్తి చేయవలెను. మాతృభాషలో బోధన, విజయజ్ఞానాన్ని పెంచుతుంది. అలాగే సృజనాత్మకత పెంపొందుతుంది. మాతృభాష సంపూర్ణంగా వచ్చినట్లయితే ఇతర భాషలను కూడా సులభంగా నేర్చుకొనవచ్చును. ఇతర భాషలు నేర్చుకోవడంలో ఎలాంటి తప్పు లేదు కానీ మాతృభాషను మరవకూడదు, ఇది కొన్ని జాతుల వారసత్వ సంపదను, తరతరాలకు అందించే సాంస్కృత వారసత్వ వారధి. కనుక ప్రపంచంలో అన్ని దేశాలతోపాటు భారతదేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు అనేక భాషలు కాపాడుకోవడం ఆయా జాతుల కర్తవ్యం. భారతదేశంలో అనేకమైన మాండలికాలతో కూడిన మాతృ భాషలు ఉన్నాయి. కనుక ఆ మాతృభాషలో ఉన్న మాధుర్యాన్ని ఎప్పటికీ కాపాడుకోవడం ఆ మాతృభాషల జాతుల కర్తవ్యం. ●

# గురుకులాల సమస్యలు తీరేదెన్నడు?

డాక్టర్ మోటె చిరంజీవి

ఒకప్పుడు గురుకులాలు అంటే నాలుగు గోడల తరగతి గది విజ్ఞానాన్ని అందించే నిధి, గురువులు కొలువుండే సన్నిది, అజ్ఞాన అంధకారంను తొలగించే దీపం, విజ్ఞాన కుసుమాలను వికసింప చేసే నందనవనం, క్రమశిక్షణను అలవరిచే కుటీరం. కలలను సాకారం చేసే బృందావనం, గమ్యాన్ని నిర్దేశం చేసే గురుకులం, జీవితాలను నిలబెట్టే ఆలయం. ఇప్పుడు గురుకులాలు మృత్యుకుహరాలుగా మారుతున్నాయి. ఆహారం విషతుల్యమై కొందరు, అనారోగ్యంతో ఇంకొందరు, ఆత్మహత్యలు చేసుకుని మరికొందరు విద్యార్థులు మరణిస్తున్నారు. పిల్లల మరణాలు తల్లిదండ్రులకు తీరని కడుపు కోత మిగుల్చుతున్నాయి. పేద విద్యార్థులకు విద్యతో పాటు వసతి, ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన సంక్షేమ వసతి గృహాలు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలుఅలసత్వం వహిస్తున్నాయి. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో ఎక్కడ చూసినా నిర్లక్ష్యం తాండవిస్తున్నది. ఏడాదిగా హాస్టళ్లలో అనుమానస్పద మరణాలు, బలవన్మరణాలు, అనారోగ్యం, కలుషిత ఆహారం తినిచనిపోవడం వంటి ఘటనలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో విద్యార్థినులు వ్యాధుల బారినపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. వసతి గృహాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. దశాబ్దాలుగా సంక్షేమ వసతి గృహాల్లో పరిస్థితులు మెరుగుపడకపోగా పాలకుల చిన్నచూపు కారణంగా దిగజారుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థులకు ప్రత్యేకంగా గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయడంతోపాటు కొత్తగా సంక్షేమ వసతి గృహాలను మంజూరు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ వాటిలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అరకొర వసతులు, సవాలక్ష సమస్యలతో అస్తవ్యస్తంగా ప్రభుత్వగురుకులాలు మారాయి.



సరిపడా గదులులేక కొన్ని, ఉన్నా శిథిలమై పెచ్చులూడే తరగతులు, కురుస్తున్న భవనాలలో భయంభయంగా విద్యార్థులు చదువుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక చాలా చోట్ల విద్యార్థులసంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు, స్నానపు గదులు లేవు, వాటికి తలుపులు కూడా లేవు. నీటి సౌకర్యం కూడా లేదు. మల విసర్జనకూ బాటిళ్లు తీసుకొని ఆరుబయటకు వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది. ఈ క్రమంలో పాములు, తేళ్లు వంటి విషపురుగులూ కుట్టిన సందర్భాలూ లేకపోలేదు. చాలా ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించడంలేదు. గతప్రభుత్వం గురుకులాలు, ఆశ్రమ పాఠశాలు, హాస్టళ్లకు సన్నబియ్యంతోపాటు బలవర్ధకమైన పౌష్టికాహారం సరఫరా చేసింది. విద్యార్థులు కూర్చునేందుకు కుర్చీలు, పడుకొనేందుకు గార్మెంట్స్ లేక నేలపైనే కూర్చోబెట్టి క్లాసులు చెప్పడం, రాత్రివేళల్లో అదే నేలపైనే పడుకోబెట్టడడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. దోమలబెడద ఎక్కువగా ఉన్న రాత్రి సమయంలో విపరీతంగా కొడుతున్నాయి అంటున్నారు విద్యార్థులు. వీటి నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలి కోరుకుంటున్నారు. కలుషిత నీటివల్ల విద్యార్థులు పలుమార్లు జ్వరాల బారిన పడుతున్నారు. అలాగే మూత్రశాలలు, మరుగుదొడ్లు కూడా అపరిశుభ్రంగానే ఉంటున్నాయి. వీటిని ఎప్పటికప్పుడు శుభ్రంచేయించడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం కనిపిస్తోంది. అలాగే శుచి, రుచికరమైన భోజనం పెట్టడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. బెంచీలు లేక విద్యార్థులు నేలపైనే కూర్చొని పాఠాలు వింటున్నారు. డార్మెట్రీలో బెడ్స్ కూడా లేక నేలపైనే పడుకోవాల్సివస్తోంది. వసతి గృహంలో తలుపులు, కిటికీలు లేకపోవడంతో విద్యార్థులు రాత్రి భయపడుతున్నారు. కిటికీలు లేనందు వల్ల దోమలు ఎక్కువగా వస్తున్నాయి. ఇక ఇతర సమస్యలు ఎలాగు తిష్టవేసి కూర్చుని ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో విద్యావ్యవస్థ తెలంగాణలో అంతంతా మాత్రమే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక గురుకులాలు ఏర్పడ్డాయి. ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 200 హాస్టల్‌లు కూడా లేవు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సుమారు 1100వరకు గురుకులాలు ఏర్పాటు చేసి, 6లక్షలకు పైచిలుకు విద్యార్థులు చదువుతున్నారు. విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసిన ప్రస్తుత ప్రభుత్వం గురుకులాల విషయంలో, అనేక మంది విద్యార్థులు అస్వస్థకు గురై చనిపోతున్నా పట్టించుకున్న పాపాన పోవడంలేదు. కావలసిన నిధులను కూడా విడుదల చేయడంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని విద్యార్థులకు కావలసిన సదుపాయాలు, నాణ్యమైన భోజనం అందించాలి. ●

# ప్రజావాక్కు



## అందరూ నిందితులే

అనేక కారణాలవలన స్కూలువిద్యార్థులు పరీక్షలు తప్పామని, మనస్పర్థలతో భార్యాభర్తలు, పోలీసులు, వృద్ధులు, వ్యాపారులు, రైతులు, ఆర్థికంగానలిగిపోయినవారు, విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇలాంటి వారు అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. సెల్‌ఫోన్లనుఅస్తమానూ చూడవద్దని మందలించినందుకు కొందరు, కొనివ్వలేదని మరికొందరు తమవిలువైన జీవితాలను అంతం చేసుకుంటున్నారు. దీనికి ప్రభుత్వ బాధ్యత ఎంత వరకు? అలాగే రోడ్డు ప్రమాదాలు రోజూ జరుగుతున్నాయి. నిర్లక్ష్యంగా వాహనాలనువేగాన్నిమించినడపడం, నియంత్రణనుకోల్పోవడంతో వారేకాక ఇతరులను గుద్దిఅందరూ మరణించడమోతీవ్రగాయాలవడమో సంభవిస్తున్నాయి. రోడ్లు బాగా లేకపోతే ప్రభుత్వాలనుదుయ్యబట్టడం, బాగుచేస్తే వాహనాల వేగం పెంచి ప్రాణాలు తీసుకోవడం. ఇందులో ఎవరు నిందితులంటే అందరూ అని అనాలేమో!

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ప్రాణాలు పోగొట్టుకోకూడదు

ఒకప్పుడు అభిమానులు తమ హీరో గురించి గొప్పగా అనుకునేవారు. అందులోను పౌరాణిక సినిమాల్లో దేవుడి వేషాలు వేసేవారిగురించి చెప్పనక్కర్లేదు. కారణజన్ముడని దివి నుండి భువికి దిగివచ్చిన వారని నిజంగానే దేవుడని భ్రమిస్తు పులాభిషేకంచేసేవారు. చూడటానికి కాలినడకన, ఎడ్లబండ్లలో కొన్ని వందలమైళ్ల దూరం ప్రయాణించి వెళ్లేవారు. ఇప్పుడుకూడా అలానే అభిమానులు తమ అభిమానాన్ని చూపుతున్నారు. సినిమా మొదటిరోజే థియేటర్ వైపు పరు గులు తీస్తున్నారు. అక్కడ జరగరానిది ఏదైనా జరిగితే బాధితులుగా మారుతున్నారు. అభిమానుల కోసం ప్రాణం పోగొట్టుకోవడం ఏమిటి?

-మిథునం, హైదరాబాద్

## ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

ప్లాస్టిక్‌కవర్ల వాడకం పూర్తిస్థాయిలో తగ్గలేదని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ఈ ప్లాస్టిక్ కవర్‌ల వాడకం తగ్గాలంటే ముందుగా ప్లాస్టిక్‌ను తయారు చేసే కంపెనీలను పూర్తిగా నిషేధించాలి. వాటిస్థానంలో బట్టసంచుల, జూట్‌బ్యాగులుతయారుచేసే ఫ్యాక్టరీలనుఎక్కువగాప్రోత్సహించాలి. ప్లాస్టిక్‌వాడే దుకాణాలపై జరిమానా విధించాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## రాయితీల భారం తగ్గాలి!

ముఖ్యమంత్రి గారు ప్రతిఇంటికీ సౌరవిద్యుత్ కుప్పంలో మొదలు పెట్టి రాష్ట్రమంతా అమలు చేస్తామంటున్నారు. అయితే ఈ పథకం అమలు వెనువెంటనే సాధ్యం కాదు. కనుక ముందుగా ఉచిత విద్యుత్, రాయితీ విద్యుత్ పొందుతున్న వారికి అమలు పరిస్తే ప్రభుత్వంపై ఉచిత విద్యుత్ భారం తగ్గుతుంది. అలాగే సంక్షేమ పథకాల్లో అనర్హులను పూర్తిగా తొలగించాలి! సంక్షేమ పథకాలు పొందుతున్న వారిలో నిరుపేదలు, అర్హులను గుర్తించి వారికి ఉద్యోగ, వ్యాపార, వారివారి వృత్తులను లాభసాటిగా నిర్వహించుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. ఇలా ప్రతిసంవత్సరం పదిశాతం మందిని రాయితీ, సంక్షేమ పథకాల అవసరంలేకుండా జీవనం కొనసాగించడానికి మార్గం చూపాలి. పేదరిక నిర్మూలనతో సంక్షేమ పథకాలకు ముగింపు పలకాలి!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## కొత్త వైరస్ అప్రమత్తం

గత కొన్ని సంవత్సాలక్రితంచైనా ప్రపంచాన్ని గడగడలాడించింది. కొవిడ్ వైరస్ మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఎందరినో ప్రాణాలను బలి తీసుకుంది. దాని వల్లప్రజలు ఎన్నోవిధాలుగా నష్టపోయారు. ప్రపంచంలో అన్ని రంగాలపై కొవిడ్ ప్రభావం పడింది. తాజాగా ఇప్పుడు కొత్తగా వచ్చిన హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం రేపుతుంది. దీనివల్ల కలిగే అనర్థాలుఏంటోగుర్తించాలి. దీనిలక్షణాలను పరిగణనలోకి తీసుకోవాలి. దీని గురించి మన దేశంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మన ప్రభుత్వం కూడా దీనిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విదేశీ ప్రయాణాలపై ముఖ్యంగా చైనా నుండి రాకపోకలను నియంత్రించాలి. వీలైతే చైనా నుండి రాకపోకలను తక్షణమే నిషేధించాలి. ప్రజలు కూడా గతంలో మాదిరిగా కొన్ని రోజులు మాస్కులు ధరించడం మంచిది.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## ఉక్కుపాదం మోపాలి

గంజాయిసేవిస్తూ యువత దానికి బానిసలవుతున్నారు. క్షణికావేశంతో అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. పాఠశాల, కళాశాలవిద్యార్థులు సైతంమత్తుకు బానిసలవుతున్నారు. గంజాయి చ్లాక్లెట్స్ కూడా విక్రయిస్తున్నారు. పోలీసులు, ఎక్సైజ్ నిఘా లేకపోవడంతో గంజాయి రవాణాచేసే అక్రమార్కులు సాగుచేసే వారితో ఒప్పందాలు చేసుకొని గంజాయి కొనుగోలు అనుమానంరాకుండా రవాణాచేస్తున్నారు. దీనిపైఉక్కుపాదం మోపాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మనవి
ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# దశాబ్దాలుగా ఓటు బ్యాంకు రాజకీయాలే!

ఫిజిక్స్ అరుణ్ కుమార్

బీసీలకు రాజ్యాధికారం, చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్లు, మా వాటా మాకే, బీసీల కులగణన వంటి పతాక శీర్షికల తో మనదేశంలోని ప్రముఖ రాజకీయ పార్టీలు, మేధావులు, మీడియా సంస్థలు, విద్యావేత్తలు, ఉన్నత విద్యావంతులు, బీసీ సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రయివేటు రంగ ఉద్యోగులు, కవులు, రచయితలు తదితరులు చేస్తున్న భావ ప్రకటనలు, సామాన్య ప్రజల మధ్య చర్చలు ఎనిమిది దశాబ్దాలకు చేరువలో వున్న స్వాతంత్ర్య భారతాన్ని నేడు తీవ్రంగా ప్రభావితం చేస్తుందనడం నిర్వివాదాంశం. ప్రపంచానికి భారతదేశం ఓ ఆశా కిరణం అంటూ మన ప్రధాని నరేంద్ర మోడీ, బీసీ డిక్లరేషన్ అంశాలతో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వంటి దేశ నాయకులు సైతం నేటి భవిష్యత్తు భారతంలో బీసీ సమాజం పాత్ర కీలకమని విశ్వసిస్తున్నారు. దాదాపు దేశ జనాభాలో 50 శాతంపైగా వున్న బీసీలు కొన్ని దశాబ్దాలుగా కొంతమంది నాయకుల స్వార్థపూరిత ఓటు బ్యాంకు రాజకీయాలతో విద్య, రాజకీయ, సామాజిక, ఆర్థికరంగాల్లో వెనుకబడి వున్నారని, ప్రజాస్వామ్య లౌకిక భారతంలో సమాన అవకాశాలు పొందలేకపోయారని గణాం కాలతో సహా కొంతమంది మేధావులు, ప్రజాప్రతినిధులు విశ్లేషిస్తున్నారు. చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అవసరమని, మా హక్కుల కోసం మా పోరాటం అంటూ బీసీల పోరుబాట ప్రారంభమైంది. స్థానికసంస్థల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లు 23శాతం నుంచి 42శాతానికి పెంచాలని డిమాండ్ వినిపిస్తోంది. ఏదిఏమైనా భారత్ లాంటి దేశంలో ప్రజల జీవితాల్లో మార్పు కేవలం రాజ్యాధికారం ద్వారానే సాధ్యపడుతుందని, కొన్ని దశాబ్దాలుగా రాజ్యాధికారం కొంతమంది చేతుల్లోనే వుందని, ఆ తీరు మారి ప్రజల తీర్పుల్లో మార్పు రావాలనే ఆలోచనలు బలంగా వ్యాపిస్తున్నాయి. శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులుగా బీసీలు ఎదిగి రాష్ట్ర ముఖ్యమంత్రులుగా, దేశప్రధానమంత్రులుగా వున్నప్పుడే ఆశించిన మార్పు బీసీల జీవితాల్లో కనిపిస్తుందని, అందరికీ సమాన అవకాశాలు ఇస్తూనే, ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహం అందిస్తే మన దేశం ప్రపంచానికి దిక్సూచిగా మారుతుందని గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1970లో అనంత రామన్ కమిషన్ నివేదిక, 1982లో మురళీధర రావు ఏకసభ్య కమిషన్, తెలంగాణ ఆవిర్భావంతర్వాత బి.యస్ రాములు నేతృత్వంలోని తొలి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ వంటివి ఎన్నో విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలు చాలా వెనుకబడి వున్నారని వివరించాయి. నేడు దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయి నుంచే బీసీల రాజకీయ చైతన్యం కొత్త మలుపులు తిరుగుతోంది. ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో, అసెంబ్లీ, లోక్‌సభల్లో బీసీల గొంతుకలు వినిపించడం లేదు. మనమంతా కలిసి దేశంలో సగం భాగమై వున్నా కూడా "మన పాలన" ఏమయ్యిందంటూ, కారణాలు వెతుక్కుంటున్నారు బీసీలు. ఇన్నాళ్లు కేవలం పనివాళ్లుగానే వుంటూ పాలించే వారిగా ఎదగలేకపోయా మని, కనీసం మన పిల్లల భవిష్యత్తులను మార్చుకుందామని అనుకుంటు



న్నారు. ఒకసారి కొన్ని దశాబ్దాల పరిణామ క్రమం గమనిస్తే కొంత మంది బీసీ నాయకులే తమ స్వార్థపూరిత రాజకీయ పదవులకోసం కొంతమంది అగ్రకులాల రాజకీయ నాయకుల వద్ద బీసీజెండా వాడుకున్నారని, కుల సంఘాల ను త్యాగం చేశారని తెలుస్తుంది. బీసీ కులసంఘాల్లో కూడా కొన్ని కులాలకు చెందిన కొంతమంది నాయకుల ఆధిపత్య ధోరణే నేటి బీసీల అనైక్యత, వర్గపోరుకు కారణమని మేధావులు, విద్యావేత్తలు, రిటైర్డ్ ఐఏఎస్ స్థాయి అధికారులువంటివారు సైతం అభిప్రాయపడుతున్నారు. అడుక్కోవడం మానేసి అడగడం నేర్చుకోవాలంటున్నారు. కనీసం ఇప్పటి నుంచైనా ఎన్ని జెండాలు మన మధ్య వున్నా "బీసీల ఎజెండానే బీసీల రాజ్యాధికారం" కావాలని తమ సందేశాలను వినిపిస్తున్నారు. బీసీల సంఘటితతమే నేడు చారిత్రాత్మక అవసరమని, బీసీల ఐక్యత ఓటు రూపమై బ్యాలెట్ బాక్సులో నిక్షిప్తం కావాలని బీసీల అభ్యున్నతికై పాటుపడే వ్యక్తులను నాయకులుగా మార్చాలని ఆశిస్తున్నారు. దేశ వ్యాప్తంగా కొన్ని సందర్భాల్లో కొన్ని రాజకీయ వేదికల ద్వారా 'మేము మాత్రమే పాలించగలం' అంటున్న కొంత మంది నాయకులకు 'బహుజనులం.. మేమెం తక్కువకాదని చూపాల్సిన సందర్భం ఆసన్నమైంది. ఒక దగ్గర 'ఆకలితో వున్న నలుగురు వ్యక్తులకు పదిమందికి సరిపడా భోజనం ఇచ్చి, ఇంకో దగ్గర ఆకలితో వున్న ఇంకో 52 మందిలో 25 మందికి సరిపడే భోజనం ఇచ్చి ఆకలి తీర్చుకోమంటే ఎలా? అని ప్రశ్నించే కలాలు, గళాలు కావాలిప్పుడు. ఆకలిబాధ అందరికీ ఒక్కటే అయినప్పుడు న్యాయం జరగాలి. ప్రస్తుత తరుణంలో బీసీల కులసంఘాల నాయకులు వారి రాజకీయ పార్టీల కతీతంగా ఏకాభిప్రాయానికి రావాలి. దీనికై బీసీల మేధావుల ఫోరాలు, బీసీల ఉన్నత విద్యావంతులు, ఉద్యోగులు తదితర బీసీ ప్రముఖులు ముందుకు రావాలి. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వున్న బీసీపెద్దలు బీసీల అభ్యున్నతికై తోడ్పాటు అందించాలి. బీసీ యువత వీరి వెంట వుంటూ చర్చలు, సమావేశాల్లో వీరికి మద్దతి వ్వాలి. "ఈ ప్రపంచాన్ని మార్చగల ఒకే ఒక ఆయుధం చదువు' మాత్రమే అన్న నెల్సన్ మండేలా స్ఫూర్తితో బీసీ కులాల పిల్లలకు జనాభా ప్రాతిపదికన సమాన విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్చలు జరిపి భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి. కుల, మత, ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టకుండా జాతి సమైక్యత కాపాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో అహింసామార్గంలో శాంతియుత ఉద్యమాలు నడపుతూ బీసీల హక్కులకై అలుపెరగని పోరాటాలు జరగాలి. అంతర్జాతీయ స్థాయి ప్రతిభను ప్రోత్సహిస్తూనే శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా బీసీలు ఏకమై ఓటు రూపంలో ఒక్కటై 'మేమెంతో మాకంత' అంటూ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో మనదేశ భవిష్యత్తును మా ర్చాలి. అందరికీ తెలిసిందే..! వడ్డించే వాడు మనవాడైతే మనం ఎక్కడున్నా అన్నీ అందుతాయి. ఇప్పుడు మనకు వడ్డించే వాడు మనవాడై, మన పాలకుడైతే మన ప్రజాస్వామ్య ఫలాలు మనకు అందుతాయి. గంటలు గంటలు చర్చలు, రాజకీయ నాయకులపై విమర్శలు మాని, గతాన్ని వదిలేసే మౌనంగా బీసీలు ఐక్యమయ్యే పనులు చేస్తూపోవాలి. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీల వాణి ఓటురూపమై ప్రతిధ్వనిస్తే బీసీల ప్రాతినిధ్యం అన్నిరంగాల్లో త్వరలోనే ఈ దేశం చూస్తుంది. ప్రస్తుతం యస్.సి, యస్.టి వారిరాజకీయ, సామాజిక చైతన్యం సంఘటితంవంటి అంశాలను బీసీలు ఆదర్శంగా తీసుకొని జనాభా ప్రాతిపదికన అన్నిరంగాల్లో అందరికీ సమాన అవకాశాలు కోసం అడుగులు వేయాల్సిందే. ●

# 'ఆప్'కు బెంగాల్ టిఎంసి మద్దతు

## ఢిల్లీలో అన్ని పార్టీలు హోరాహోరీగా ప్రచారం



న్యూఢిల్లీ, జనవరి 8: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీకి మంచి బూస్ట్ లభిస్తోంది. ఇండియా కూటమిలోని కీలక పార్టీలన్నీ ఇపుడు కాంగ్రెస్‌కు కాకుండా ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే సమాజ్‌వాది పార్టీప్రకటించగా ఇపుడు కొత్తగా మమతా బెనర్జీ టిఎంసి కూడా మద్దతుపలికింది. దీనితో ఇపుడు కూటమి పరంగా కాకుండా కాంగ్రెస్‌ఒంటరిగా ఈ అసెంబ్లీ ఎన్నికల్లోపోటీచేయాల్సి వచ్చింది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి టిఎంసి అదినేత్రి మమతా బెనర్జీ ఎన్నికల్లో ఆప్‌కు మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి పార్టీ అయినప్పటికీ టిఎంసి ఆప్‌కే మద్దతిచ్చేందుకు సంసిద్ధత వ్యక్తంచేసింది. ఈసందర్భంగా ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బిజెపితో చేతులు కలుపుతోందని ఢిల్లీలో ఇది బహిరంగ రహస్యమేనన్నారు. ఆప్ టిఎంసి, కాంగ్రెస్, సమాజ్ వాదిపార్టీలు ఇండియా కూటమిలో భాగస్వాములే. లోక్‌సభ ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొన్నాయి కూడా. మాజీ సిఎం కేజ్రీవాల్ తన సోషల్‌మీడియా పోస్టులో టిఎంసి అధినేత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో టిఎంసి ఆప్‌కు మద్దతు ప్రకటించిందని, తాను వ్యక్తిగతంగా తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పోస్టులో వెల్లడించారు. టిఎంసి తమకు కష్టకాలంలో కూడా అండగా నిలిచిందని మాజీ సిఎం అన్నారు. కొన్ని నిమిషాలకే టిఎంసి రాజ్యసభ ఎంపి డెరెక్ ఓ ఒబ్రెయిన్ స్పందిస్తూ మీవెనుకే మేం ఉన్నాం అంటూ మరోపోస్టు పెట్టారు. సమాజ్‌వాదిపార్టీ అఖిలేష్‌యాదవ్ కూడా ఆప్‌కు ఈ ఎన్నికల్లో మద్దతుప్రకటించారు. దీనిపైనా కేజ్రీవాల్ తన కృతజ్ఞతలు తెలిపారు. నాతోసహా ఢిల్లీప్రజలు, ఆప్ కేడర్ మొత్తం మీకు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. టిఎంసి, సమాజ్‌వాదిపార్టీలు 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసాయి. కానీ బోణీ లేదు. టిఎంసి ఎంపి ఒబ్రెయిన్ కేవలం కేజ్రివాల్‌కే మద్దతు కాదని మొత్తం అందరు ఆప్ అభ్యర్థులకు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేసారు.

**ఆప్‌లో చేరిన బిజెపి పూజారి నేతలు!**

దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో చిత్రవిచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఒకటికిమించి మరోటి ఎన్నికల హామీలు కురిపిస్తున్నాయి. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎలాంటి హామీలు ఇవ్వకూడదని స్పష్టంచేసినప్పటికీ ఎక్కడా తగ్గేదేలే అన్నట్లుగా అన్నిపార్టీలు హోరాహోరీ ప్రచారాన్ని ముమ్మరం చేసాయి. ఆమ్ ఆద్మీపార్టీనుంచి కేజ్రీవాల్, బిజెపి స్టార్ క్యాంపెయినర్ ప్రధానిమోడీలు హోరాహోరీ ప్రచారం చేస్తున్నారు. ఒకవిడత ప్రచారం పూర్తయింది కూడా ఒకేదశలో ఎన్నికలు జరుగుతున్నందున రాజకీయ పార్టీలుకూడా తమ భవిష్యత్తునిర్ణయించుకునే ఎన్నికలుగా వీటిని పరిగణిస్తున్నాయి.

ఈక్రమంలో పలువురు నాయకులు తమకు నచ్చిన పార్టీలను ఆశ్రయిస్తున్నారు. బిజెపికి చెందిన పండిట్‌ప్రకోష్ఠ్ అంటే పూజారుల విభాగంనుంచి కొందరు ప్రచారకులు, పూజారులు ఆమ్ ఆద్మీపార్టీలోని సనాతన సేవా సమితిలో చేరారు. బిజెపి సనాతన సమితిలోచేరిన బిజెపి పూజారి నేతలు విజయ్‌శర్మ, జితేంద్ర శర్మ, బ్రిజేష్ శర్మ, మనిష్ గుప్తా, దుష్యంత్ శర్మ, ఉదయకాంత్‌ఝాలు తమ పార్టీలోకి రావడం సంతోషకరమని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటిసిఎం మనిష్‌సిసోడియా, సంజయ్‌సింగ్; సౌరభ్‌భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందురోజు ఆప్ అధినేత కేజ్రీవాల్ తన ప్రచారంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే పూజారి గ్రంథి సమ్మాన్ యోజన పథకం ప్రారంభిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. హిందూ దేవాలయాలయ పూజారులకు నెలవారీ 18 వేల భృతిని కల్పిస్తామని పూజారులు, గురుద్వారాల్లోని గ్రంథీలకు కూడా ఈమొత్తం చెల్లిస్తామన్నారు. ఇప్పటివరకూ మేం ఢిల్లీలో ఆరోగ్యపరంగాను, విద్యారంగ పరంగా విప్లవసంస్కరణలు తెచ్చామని, ఇపుడు పూజారుల పరంగా మరింతగా విప్లవాత్మక కార్యాచరణ చేపట్టనున్నామని తెలిపారు. బిజెపిలాకాకుండా ఆప్ తానిచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని చెప్పారు. ఈపూజారులు మార్గదర్శకాలతోనే తాము రూ.18 వేలు నెలసరి భృతిని ఇస్తామని చెప్పారు. ఫిబ్రవరి ఐదో తేదీ జరిగే ఎన్నికలు ఆప్‌కు అత్యంత ప్రతిష్టాకరంగా మారాయి. మూడోసారి అధికారంలోకి వచ్చిన హ్యాట్రిక్ ఆప్‌గా మారేందుకు ఆప్ తన కార్యాచరణను సిద్ధంచేసుకుంది. ఇందులో భాగంగాన ఇతర పార్టీలు ముఖ్యంగా బిజెపినుంచి ఆప్‌లోకి వచ్చేవారిని స్వాగతిస్తోంది.




## ఢిల్లీప్రజలకు కాంగ్రెస్ జీవన్‌రక్షా యోజన బీమా స్కీం!

న్యూఢిల్లీ, జనవరి 8: దేశరాజధాని ఢిల్లీ ఎన్నికలకు సంబందించిన షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం విడుదలచేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీప్రజలకు ఇపుడు ఎన్నికల హామీలు కురిపిస్తోంది. జీవన్‌రక్ష యోజన అనే పథకం కాంగ్రెస్‌ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్యభీమా కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్ బుధవారం ఈపథకాన్ని ప్రవేశపెట్టారు. రాజస్థాన్‌లో తాము అధికారంలో ఉన్నపుడు ఇదే పథకాన్ని అమలు చేసామన్నారు. ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా దీన్ని అమలుచేసినట్లు తెలిపారు. ఢిల్లీకి ఈ పథకం ఓ గేమ్‌ఛేంజర్ అవుతుందనిఆయన అన్నారు. ఇప్పటికే ప్యారీ దీదీ యోజన పథకం కింద ప్రతిమహిళకు ప్రతినెలా 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ఆమూడుగ్రామాల్లో ప్రజలకు వారంలోనే బట్టతల జుట్టు రాలిపోతుండటంపై ఆరోగ్యశాఖ కలవరం

బుల్దానా(మహారాష్ట్ర), జనవరి 8: రాష్ట్రంలోని బుల్దానా జిల్లాలోని మూడు గ్రామాల్లోప్రజలు వట్టిపుణ్యానికి జుట్టురాలిపోతోంది. ఆరోగ్య అధికారులు కలుషిత జలాలు, ఎరువుల వినియోగం అధికం కావడంతోనే జుట్టురాలుతోందని చెపుతున్నారు. గ్రామాల్లోని మంచినీటి శాంపిల్స్‌ను సేకరించి అదికారులు పరీక్షలకు పంపించారు. అలాగే గ్రామస్తుల చర్మ, జుట్టు నమూనాలుకూడా సేకరించి పరీక్షలకు పంపించారు. బోర్గాంవ్, కల్వాద్, హింగ్నా గ్రామాల్లో మహిళలు, పురుషులు ఇద్దరికీ ఇదేవిదంగా జుట్టు రాలుతోంది. క్రమేపీ ఈ గ్రామాల్లోని పురుషుల జుట్టు రాలిపోతూ వారికి బట్టతల వచ్చేస్తోందని ఆందోలన వ్యక్తంచేస్తున్నారు. ఒక్కవారంలోనే అందమైన జుట్టుతో ఉన్న తల కాస్తా బట్టతలగా మారుతోందని వాపోతున్నారు. ఈ పరిస్థితిని అద్యయనంచేసేందుకు ఇపుడు రాష్ట్ర అత్యున్నత ఆరోగ్యశాఖ అధికారులు కూడా అక్కడకు వెళ్లారు. 50శాతం ప్రజలకు ఈ సమస్య ఉన్నట్లు గుర్తించారు. అయితే ఈ సమస్య రానురాను మరింతపెరిగేప్రమాదం లేకపోలేదని వైద్యులు చెపుతున్నారు. చర్మం,



జుట్టు నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు.

అలాగే జలకాలుష్యం ఉందేమోనన్న అనుమానంతో నీటి నమూనాలను కూడా సేకరించారు. షేగాంవ్ ఆరోగ్య అధికారి డాక్టర్ దీపాలి రాహేకర్ ఈ బృందంతో కలిసి ఈమూడు గ్రామాలకువెళ్లారు. జలుకాలుష్యం వల్లనే అయి ఉంటుందని ప్రాథమిక అంచనాతో ఉన్నామని, జుట్టురాలడానికి అవకాశాలున్న అన్ని వనరుల నమనాలను సేకరించి పంపించామన్నారు. పరీక్షల ఫలితాలు వస్తే పూర్తి స్థాయిలో చర్యలుచేపట్టే వీలుంటుందని అన్నారు.



## హనీరోజ్‌ను వేధించిన చెమ్మనూర్ అరెస్టు

తిరువనంతపురం,జనవరి 8: సినీనటి హనీరోజ్‌ని లైంగికంగా వేధించిన కేసులో కేరళకు చెందినప్రముఖ నగల వ్యాపారి బాబీ చెమ్మనూర్ అరెస్టు అయ్యారు. నటి ఫిర్యాదు అనంతరం కేరళ సర్కారు ఏర్పాటుచేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్‌టీమ్ బుధవారం మధ్యాహ్నం బాబీ చెమ్మనూర్‌ను కస్టడీలోకి తీసుకుంది. హనీరోజ్ ఫిర్యాదుమేరకు కేరళ పోలీసులు ఆయనపై నాన్‌బెయిలబుల్ సెక్షన్లకింద కేసు నమోదు చేసారు. వాయనాడులో ఉన్న ఆయన్ను అరెస్టు చేసినట్లు తెలిపారు. వ్యాపారి చెమ్మనూర్ అరెస్టుపై నటి హనీరోజ్ స్పందించారు. ఇది తనకు ఎంతోప్రశాంతమైన రోజని అన్నారు. తాను ఈ అంశాన్ని సిఎం పినరయి విజయన్ దృష్టికి తీసుకెళ్లగానే వ్యాపారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆమెచెప్పారు. 2012లో వచ్చిన త్రివేండ్రమ్ లాడ్జి సినిమాతో మంచి గుర్తింపు పొందిన హనీరోజ్ ఇలాంటి మతిలేని మనుషులగురించి తాను పెద్దగా పట్టించుకోనని, అయితేచెమ్మనూర్ మళ్లీమళ్లీ లైంగికంగా వేధించడంతో పోలీసులకు ఫిర్యాదు చేసానని చెప్పారు. నాలుగునెలల క్రితం ఆయన తనపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు తెలిపారు. దాంతో తన కుటుంబం అంతా ఆవేదన చెందిందని అన్నారు.

## ఇస్రో నూతన సారధిగా వి.నారాయణన్

### సోమనాథ్ స్థానంలో నియామకం



శ్రీహరికోట (తడ), జనవరి 8 ప్రభాతవార్త: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నూతన సారధిగా వి.నారాయణన్‌ను కేంద్రప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. రెండేళ్ల పాటు నారాయణన్ అంతరిక్ష శాఖ కార్యదర్శిగాను, అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్‌గాను బాధ్యతలు నిర్వహిస్తారు. వలైమాలలోని లిక్విడ్ ప్రొపల్లెంట్ సిస్టమ్స్ సెంటర్ డైరెక్టర్‌గా ఉన్న వి.నారాయణన్ గత నాలుగు దశాబ్ధాలుగా వివిధ హోదాలలో ఇస్రోకు సేవలు అందించారు. తమిళనాడుకు చెందిన నారాయణన్ మహేంద్రగిరిలోని ఎల్‌పిఎస్‌సి సెంటర్‌లో ఎన్నో కీలక పరిశోధనలు చేశారు. ముఖ్యంగా భారీ బాహుబలి రాకెట్‌గా పేరు పొందిన ఎల్‌విఎం3లో సి25 క్రయోజనిక్ దశను అభివృద్ధి చేయడంలో నారాయణన్ పాత్ర ఎంతో ఉంది. జిఎస్‌ఎల్‌వి మార్క్3 ఉపగ్రహ ప్రయోగ వాహక నౌకలు నారాయణన్ ఆధ్వర్యంలో రూపొంది శ్రీహరికోట నుంచి విజయవంతంగా స్వదేశీ, విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించి ఉన్నారు. కొన్ని పిఎస్‌ఎల్‌వి రాకెట్ల రూపకల్పనలోనూ నారాయణన్ పాత్ర ఉంది. ఆయన ఖరగ్‌పూర్ ఐఐటి నుంచి రజతపతకం, ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నుంచి గోల్డ్‌మెడల్‌తో సహా అనేక అవార్డులు పొంది ఉన్నారు. విశిష్ట కెరియర్ ఎన్‌డిఆర్‌ఎస్ నుంచి నేషనల్ డిజైన్ అవార్డు, విశిష్ట పూర్వ విద్యార్థి అవార్డుకూడా ఖరగ్‌పూర్ వారి ద్వారా అందుకున్నారు. రాకెట్లు, శాటిలైట్ల తయారీలో కీలక పరిశోధనలుచేసి భవిష్యత్ ప్రయోగాలకు ఊపు తెచ్చిన శాస్త్రవేత్తల్లో నారాయణన్ ఒకరు. శ్రీహరికోటలోను ప్రతి రాకెట్‌ప్రయోగ సమయాన ఆయన వచ్చి ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తుంటారు. నారాయణన్ ఇస్రో ఛైర్మన్‌గా ఈ నెల 14న ఎస్.సోమనాథ్‌నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. నారాయణన్ ఆధ్వర్యంలో శ్రీహరికోట నుంచి 100వ రాకెట్ ప్రయోగం ఈ నెల 25న జరపడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

## గుజరాత్‌లో పెచ్చుమీరిన బిజెపి కుమ్ములాటలు!

అహ్మదాబాద్, జనవరి 8: గుజరాత్ బిజెపిలో అంతఃకలహాలు రానురాను తారస్థాయికి చేరుతున్నాయి. రాజ్‌కోట్‌నుంచి వడోదరనుంచి ఇపుడు ఖేడా జిల్లాకు సైతం వ్యాపించాయి. ఖేడా జిల్లా సహకార యూనియన్ ఎన్నికల్లో ఫలితాలు ఇందుకు నిదర్శనంగా నిలిచాయి. ఈజిల్లాలోని మాతర్ సీటు మాజీ బిజెపి ఎమ్మెల్యే కేసరిసింహ్ సోలంకికి యుద్ధభూమిగా మారింది. స్వతంత్ర అభ్యర్థిగాపోటీచేసిన ఆయన నిర్ణయాత్మకమైన విజయంసాధించారు. బిజెపి మద్దతిచ్చిన అభ్యర్థి ఆయనపై పోటీచేసి ఓటమి పాలయ్యారు. దీనితో పార్టీ ర్యాంకుల్లోనే అసమ్మతి పెరిగిపోతోందని తెలుస్తోంది. మాతర్ తాలూకాలోని కార్యకర్తలు జిల్లా కేంద్రంలో భారీ నిరసన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కేసరిసింహ్‌ను పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్‌చేసారు. అయితేమాజీ ఎమ్మెల్యే కూడా ఇందుకు ధీటుగా కౌంటర్ ఇచ్చారు. నిరసనకారులపై సోషల్ మీడియాలో ధ్వజమెత్తారు. దీనితో ఉద్రిక్తతలు



మరింతపెరిగాయి. స్థానిక రాజకీయాల్లో ఇపుడు బిజెపి అంతర్గత కలహాలు మరింత బయట పడినట్లయింది.

15నిమిషాలపాటు సోషల్‌మీడియాలో మాజీ ఎమ్మెల్యే సోలంకి తనపై చేసిన విమర్శలు అర్ధరహితం అన్నారు. రాజీనామాచేస్తామంటున్న వాళ్లు ఎందుకు రాజీనామాచేయడంలేదని ఎదురుప్రశ్నలువేసారు. రాజీనామాచేస్తామని బెదిరించే నాయకులు ఇపుడు జిల్లా బిజెపి అధ్యక్ష స్థానంకోసం ఫారాలు నింపుతున్నారని ఎద్దేవాచేసారు. బిజెపితోప్రమేయంలేకుండా మీరు ఎన్నికల్లో గెలిస్తే నేను జీవితం మొత్తం బిజెపి ఆఫీసులోనే కూర్చుని కార్యకర్తలకు మంచినీళ్లు అందించే సేవలు చేస్తానని సవాల్ చేసారు. మీకు దమ్ముంటే మాతర్ జిల్లాపంచాయితీస్థానానికి తనపై పోటీచేయాలని బిజెపి గుర్తుకాకుండా స్వతంత్రునిగా రావాలని సవాల్‌చేసారు. బిజెపిలో అంతఃకలహాలు ఇపుడేమీ కొత్తకాదు. నగర, తాలూకా, జిల్లా అద్యక్షుల ఎన్నికల్లోకూడా ఇదే జరిగింది. వదోదరలో రెండు వేరువేరు సంఘటనల్లో బిజెపి నాయకులు బహిరంగంగానే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. దీనికితోడు రాజ్‌కోట్‌లో కూడా నగర బిజెపి అద్యక్షునికి వ్యతిరేకంగా గ్రూపులన్నీ ఏకం అయ్యాయి. ఇపుడు పార్టీపరంగానే కాకుండా స్థానిక ఎన్నికలపైనా ఈ ప్రభావం పడుతుందని బిజెపి రాష్ట్రకమిటీ కేంద్రానికి సమాచారం ఇచ్చింది.

## లైంగిక దాడి భరించలేక తండ్రిని సజీవదహనం చేసిన కూతుళ్లు




లాహోర్, జనవరి 8: కన్నతండ్రే కూతుళ్లపై లైంగిక దాడులకు దిగడాన్ని ఇద్దరు మైనర్ కుమార్తెలు తట్టుకోలేక పోయారు. దీనితో కన్నతండ్రిపై పెట్రోలు పోసి నిప్పంటించి సజీవదహనంచేసారు. పాకిస్థాన్ పంజాబ్‌ప్రావిన్స్‌లోని గుజ్రన్‌వాలా మొఘల్‌చౌక్‌లో ఈ ఘటన జరిగింది. తండ్రి తమపై చేస్తున్న లైంగిక దాడి భరించలేకనే విధిలేక ఈ చర్యలకు దిగామని వారన్నారు. 48 ఏళ్ల అలీ అక్బర్‌కు ముగ్గురు భార్యలు. మొదటి భార్య మరణించగా మిగిలిన ఇద్దరు భార్యలు, పది మంది పిల్లలతోకలిసి అద్దె ఇంట్లోనివసిస్తున్నాడు.

సోమవారం పడుకుని ఉన్న అక్బర్‌పై ఆతని 12, 15 ఏళ్లకుమార్తెలు పెట్రోలు చల్లి నిప్పంటించారు. తీవ్ర గాయాలతో ఆయన ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మరణించాడు. కంటికి రెప్పలా కాపాడాల్సిన నాన్నే మాపై లైంగిక దాడి చేస్తున్నాడు. ఇక మా బాధ ఎవరికి చెప్పుకోవాలి. దీనితోవిదిలేని పరిస్థితుల్లో ఆతడిని చంపాలని నిర్ణయించుకున్నామని ఆయన బైక్‌లోని పెట్రోలు తీసి చల్లి తగలబెట్టామని ఆ బాలికలు పోలీసులకు తెలిపారు.



## నాచిత్రం 'ఎమర్జెన్సీ'ని తప్పకుండా చూడండి

### కాంగ్రెస్ ఎంపి ప్రియాంకకు ఎంపి కంగనా ఆహ్వానం

ముంబయి, జనవరి 8: సిమ్లా ఎంపి బాలివుడ్‌నటి కంగనారనౌత్ తాను తీసిన ఎమర్జెన్సీ చిత్రాన్ని చూడాలని కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాను ఆహ్వానించారు. 1975నుంచి 1977వరకూ జరిగిన పరిణామాల ఆధారంగా ఎమర్జెన్సీ చిత్రం రూపొందించారు. 21నెలల కాలాన్ని ఎంతో అద్భుతంగా సెల్యులాయిడ్‌కు ఎక్కించామని, ప్రియాంక వంటి నేతలు తప్పనిసరిగా చూడాల్సిన చిత్రమని కంగనా ఈ సందర్భంగా వ్యాఖ్యలుచేసారు. కంగనా ఈ చిత్రంలో ఇందిరాగాంధీ పాత్రను పోషించారు. ఈనెల 17వ తేదీ ఈచిత్రం దేశవ్యాప్తంగా విడుదలవుతోందన్నారు. ప్రియాంకను తాను పార్లమెంటులో కలిసానని ఎమర్జెన్సీ చిత్రంచూసి తనకు చెప్పాలని కోరినట్లు తెలిపారు. అత్యంత సున్నితమైన సమస్యలో ఉన్న ఒక కీలక మహిళానేత పాత్రను ధరించడం ఎంతో కష్టం అని ఆమె అన్నారు.

అత్యంత హుందాగా తాను ఇందిరాగాంధీ పాత్రను పోషించానని ఆమె హోదాకు తగినట్లుగానే నటించినట్లు ఆమె చెప్పారు. తాను ఈ చిత్రంకోసం రీసెర్చి ప్రారంభించినప్పటినుంచి ఆమె వ్యక్తిగత జీవితం గురించి ఎంతో తెలిసిందని, ఆమె భర్త, స్నేహితులుతో ఉన్న సంబందాలు కొన్ని వివాదాలమయంగా ఉన్నట్లు కూడా గుర్తించామన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ జనప్రేమికురాలుకూడా అని ఆమె కితాబునిచ్చారు. మూడుసార్లు ప్రధానమంత్రిగా కొనసాగడం అనేది సామాన్యం కాదని అది ఆమెకే చెల్లిందని కంగనా అన్నారు.

## ఎన్నికలవేళ రాజకీయ పార్టీల్లో శీష్‌మహల్ దుమారం!

న్యూఢిల్లీ, జనవరి: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఢిల్లీలో రాజకీయ పార్టీల ప్రచారం వేడెకినకంది. ఆప్ బిజెపిలు ఏ వేదికను కూడా వదులుకోకుండా విమర్శలకు దిగుతున్నాయి. ఈ సమయంలో సీఎం బంగ్లా వివాదం రాజకీయంగా దుమారం రేపింది. ఈ బంగ్లాను శీష్‌మహల్‌అంటూ బిజెపిచేస్తున్న విమర్శలను ఆప్ తిప్పికొడుతోంది. తాజాగా నిజాన్ని చూపిస్తాం అంటూ ఆ పార్టీ సంజయ్‌సింగ్, సౌరభ్‌భరద్వాజ్ మీడియాను తీసుకుని ఆ అధికారిక నివాసం వద్దకువెళ్లారు. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి, ఎంపి అధికారాలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆప్‌నేతలు మండిపడానదరు. దాంతో సీఎం నివాసంముందు గందరగోళ వాతావరణం నెలకొంది. అధికారిక నివాసంలోకి వెళ్లేందుకు ఆప్‌నేతలకు అనుమతిలేదనిపోలీసులు చెప్పారు. అంతేకాకుండా బారికేడ్లు ఏర్పాటుచేసారు. భారీగా పోలీసులను మొహరించారు. ఎవ్వరినీ లోపలికి అనుమతించొద్దంటూ పైనుంచి ఆదేశాలున్నాయని పోలీసులు తెలిపారు. తర్వాత సింగ్‌తో కొద్దిసేపు ధర్నాకుకూర్చుని ప్రధాని అధికారిక నివాసంఉన్న లోక్‌కల్యాణ్ మార్గ్ వైపు వెళ్లారు. పీఎం నివాసం సమీపంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. మరోవైపుఆప్‌కు కౌంటర్‌గా బిజెపి ఢిల్లీసీఎం అదికారిక నివాసం వద్దకు వెళ్లింది.

ఢిల్లీలోని 6 ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సిఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను శీష్‌మహల్‌గా బిజెపి వర్ణిస్తోంది. ప్రజాధనం దుర్వినియోగంచేసి ఆయన సెవెన్‌స్టార్ రిసార్టుగా మార్చుకున్నారని విమర్శించింది. ఇందుకు కౌంటర్‌గా పీఎం నివాసాన్ని రాజ్‌మహల్ అంటూ ఆప్ విమర్శలు చేస్తోంది.

## ఇకపై దేశీయ విమాన సర్వీసుల నుంచి వాతావరణ సమాచారం

### వాతావరణ శాఖకు విమాన సంస్థల నివేదికలు



న్యూఢిల్లీ, జనవరి 8: వాతావరణ సమాచార సేకరణ అంశంపై కేంద్రప్రభుత్వం కొత్తప్రణాళిక రచిస్తోంది. ఇకపై స్వదేశీ విమానాల సాయంతో వాతావరణ పరిస్థితికి సంబందించిన సమాచారాన్ని స్వీకరించాలని నిర్ణయించింది. విమానాలు ఆ డేటాను భారత వాతావరణశాఖతో తప్పనిసరిగా పంచుకునేలా చర్యలుచేపట్టింది. నిత్యం దేశంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న స్వదేశీ విమానాలు వాతావరణ సమాచారాన్ని సేకరిస్తుంటాయి. టేకాఫ్, ల్యాండింగ్ సమయాల్లో వాతావరణపరిస్థితిపై కచ్చితమైన సమాచారంతో ప్రయాణిస్తుంటాయి. ఇకపై ఈ సమాచారం విదిగా వాతావరణశాఖతో పంచుకునేలా కేంద్ర ప్రభుత్వం కొత్తప్రణాళికను తెస్తోంది. ముందస్తు వాతావరణసూచనను మరింతగా మెరుగపరిచే అవకాశం ఉంటుందని భూ విజ్ఞాన మంత్రిత్వశాఖ సీనియర్ అధికారి ఎం రవిచంద్రన్ అన్నారు.

ప్రస్తుతం దేశంలో విమానసేవలు విస్తరించాయని ప్రతిరాష్ట్రంలో 10నుంచి 15 ఎయిర్‌పోర్టులున్నాయని అన్ని దేశీయ విమానయాన సంస్థలు ఈ డేటాను అందించగలిగితే మన సామర్థ్యాలు అంచనాలకు మించి ఉంటాయని అన్నారు. ఈ అంశంపై త్వరలో పౌరవిమానయాన మంత్రిత్వశాఖతోచర్చలు జరుపుతున్నామని ఆయన అన్నారు.

## అమెరికాలో అలాస్కా, మిన్నెసోటా కొనేస్తాం

### ట్రంప్ విలీనం హెచ్చరికలపై ఓంటారియో ప్రీమియర్ ఆఫర్

ఒంటారియో, జనవరి 8: అమెరికాలో 51వ రాష్ట్రంగా కెనడా విలీనం అవడం మంచిదని అమెరికా కొత్త అధ్యక్షుడు ట్రంప్ చేసిన సూచనకు కెనడా సీనియర్ అధికారి ఒకరు తీవ్రస్థాయిలో స్పందించారు. అవసరం అనుకుంటే తామే రెండు అమెరికా రాష్ట్రాలను కొనుగోలు చేస్తామని ఆఫర్ ఇచ్చారు. ఆర్థికంగా ఉన్న అన్నివనరులను వినియోగించి అమెరికాలో కెనడా విలీనం అయ్యేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

అయితే ఇందుకు సంబంధించి ఓంటారియో ప్రీమియర్ డౌగ్ ఫోర్డ్ తీవ్రంగా స్పందించారు. కెనడాను తీసుకోవాలన్న ధృఢ సంకల్పంతో అమెరికా ఉంటే అందుకు ప్రతిగా తామే అమెరికాలోని రెండు రాష్ట్రాలను కొనుగోలు చేస్తామని ఆఫర్ ఇస్తున్నట్లు తెలిపారు. అలాస్కా, మిన్నెసోటా రాష్ట్రాలు మాకిస్తే కొనేసుకుంటామని అన్నారు. అమెరికా అద్యక్షుడు జోక్‌గానే చెపుతున్నా తాను మాత్రం సీరియస్‌గా చెపుతున్నానని ఈ ఆఫర్‌కు ఇష్టం అయితే తమకు తెలియజేయాలనికోరారు. ఓపక్క కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించి పార్టీ అద్యక్షపదవినుంచి కూడా దిగిపోయిన తరుణంలో ఇపుడు ఒంటోరియో ప్రీమియర్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అవసరమైతే ఆర్థిక శక్తివంతమైన వనరులను వినియోగిస్తామని, అమెరికాలో విలీనం అయ్యేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాకుండా మరోపోస్టులో ట్రంప్ ఒక మ్యాప్‌ను పోస్టుచేసారు. ఈ మ్యాప్‌లో కెనడా అమెరికాలో అంతర్భాగంగా ఉందని పేర్కొనడం గమనార్హం.

# తెలుగు రాష్ట్రాల్లో రూ.5,718కోట్లతో పూర్తయిన రైల్వే అభివృద్ధి పనులను జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

- మరో రూ.5,562కోట్లతో చేపట్టనున్న రైల్వే పనులకు శంకుస్థాపనలు



**గుంతకల్లు రైల్వే,జనవరి 8,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో పూర్తి అయిన పలు రైల్వే ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించి జాతికి అంకితం చేయడంతో పాటు మరికొన్ని రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బుధవారం విశాఖపట్నంలోని ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోడీ రూ.11.270కోట్ల భారీ రైల్వే ప్రాజెక్టులను శంకుస్థాపనలు చేయడంతో పాటు పూర్తయిన ప్రాజెక్టులను ప్రారంభించారు. కేంద్రమంత్రి కింజరావు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్‌నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత తదితరుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో బెంగళూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గుత్తి-ధర్మవరంల మధ్య రూ.998కోట్ల వ్యయంతో పూర్తి చేసిన 90.20కి.మీల డబ్లింగ్ రైలు మార్గంతో పాటు గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గిద్దలూరు- దిగువమెట్ల మధ్య రూ.108కోట్ల వ్యయంతో పూర్తి చేసిన 12కి.మీల డబ్లింగ్ రైలు మార్గాన్ని, విజయవాడ- గుడివాడ-భీమవరం-నర్సాపూర్, గుడివాడ-మచిలీపట్నం-భీమవరం-నిడదవోలు స్టేషన్ల మధ్య రూ.4,162కోట్ల వ్యయంతో పూర్తి చేసిన 221కి.మీ డబ్లింగ్ రైలు మార్గాలను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అలాగే బెంగళూరు- సికింద్రాబాద్ ప్రధాన రైలు మార్గంలో రూ.352కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 29.225కి.మీ గుత్తి-పెండేకల్లు డబ్లింగ్ రైలు మార్గంతో పాటు సికింద్రాబాద్-డోన్ ప్రధాన రైలు మార్గంలో అంచనావ్యయంతో రూ.2,208కోట్ల అంచనా వ్యయంతో డోన్-మహబూబ్‌నగర్‌ల మధ్య 196.80కి.మీ డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గానికి రూ.2,853కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న గుంటూరు-బీబీనగర్‌ల మధ్య 239కి.మీ డబ్లింగ్ రైలు మార్గాలతో పాటు రూ.149కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న విశాక కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం నిర్మాణంతో పాటు గంగవరం పోర్టు- విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్, దువ్వాడ-సింహాచలం, విశాఖపట్నం-గోపాలపట్నం, మూడవ, నాల్గవ రైలు మార్గాల నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, అధ్యక్షురాలు పురందేశ్వరి, అధికారులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రాష్ట్రమంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ

# కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భేటీ

కడప, రాయచోటిలో టన్నెల్ ఏర్పాటుకు సర్వం సిద్ధం

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రధాన జాతీయ రహదారుల నిర్మాణానికి, అనుసంధానికి, నిర్దిష్ట వ్యవధిలో వాటిని పూర్తి చేయడానికి కేంద్రం ప్రభుత్వం అంగీకరించిందని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. న్యూఢిల్లీలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీతో ఆయన నివాసంలో కలసి సుమారు 45 నిమిషాల పాటు సమావేశమై పలు రవాణా అంశాలపై చర్చించారు. రోడ్డు భద్రతా ప్రమాదల నివారణలో భాగంగా కడప రాయచోటిలో 4 కిలోమీటర్ల టన్నెల్ ఏర్పాటుకు సర్వం సిద్ధం కాగా ఇటీవల సమగ్ర నివేదిక కేంద్ర రవాణా బృందంసిద్ధం చేసిందని, నాలుగు లైన్ల టన్నెల్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు రాగానే పనులు చేపట్టేందుకు కేంద్రం ఆమోదం రూపంలో సహకారం అందివ్వాలని మంత్రి రాంప్రసాద్ కోరారు. అందులో భాగంగా రాయచోటి లో సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధుల ద్వారా రోడ్ల విస్తరణ గ్రామాల మండలాల కేంద్రాల, జిల్లా హెడ్ క్వార్టర్స్ మధ్య మెరుగైన కనెక్టివిటీ సులువుతరం చేసేందుకు నిధులు మంజూరు చేయాలన్నారు. ఎన్ హెచ్ నేషనల్ హైవేస్ లాజిక్ మేనేజ్మెంట్ ప్రాజెక్టును ఆమోదించి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని, కడప నుండి రాయచోటి వరకు 4 లైన్ల రహదారిని మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు., రాజంపేట రాయచోటి కదిరి రహదారి రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారిగా మెరుగుపరిచేందుకు శాఖపరమైన ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర మంత్రిని రవాణా శాఖ మంత్రి కోరారు. దీనిపట్ల కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారు స్పందిస్తూ రాష్ట్ర రవాణా అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. న్యూ ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఏపి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భేటీ తరువాత మీడియాతో మాట్లాడుతూ కడప నుండి రాయచోటి వరకు 4 లేన్ల రహదారిని మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరిని కోం. నాలుగు లైన్ల టన్నెల్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతులు రాగానే పనులు చేపట్టేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇస్తామని కేంద్రమంత్రి తెలిపారు. ఈ భేటీ అంశాలను రాజంపేట రాయచోటి కదిరి రహదారి రాష్ట్ర రహదారి నుండి జాతీయ రహదారిగా మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. రాయచోటిలో రోడ్ల విస్తరణ గ్రామాలు, మండల కేంద్రాలు మరియు జిల్లా హెడ్ క్వార్టర్స్ మధ్య మెరుగైన కనెక్టివిటీని సులభతరం చేసేందుకు. సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధుల ద్వారా పనులకు.. .. అనుమతులు కోరిన మంత్రి.

# నైరుతిలో రైలు మార్గం పనులు!

- గోవా వెళ్లే రైళ్లు హుబ్లీ వరకే

**గుంతకల్లు రైల్వే,జనవరి 8,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్ళే రైళ్ళు ఏప్రిల్ వరకు హుబ్లీ వరకు మాత్రమే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ క్యాజల్ రాక్-కూలెం స్టేషన్ల మధ్య 26కి.మీలు రైలు మార్గం మార్పిడికి సంబంధించిన పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున ఇప్పటికే షాలిమార్-వాస్కోడిగామా-షాలిమార్ మధ్య తిరిగే నెంబర్ 18047/48 అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను హుబ్లీ- వాస్కోడిగామాల-హుబ్లీ మధ్య పాక్షికంగా రద్దు చేసిన రైల్వే శాఖ, తాజాగా తిరుపతి/హైదరాబాద్ నుంచి వాస్కోడిగామా వెళ్లేనెంబర్ 17419/17021లింక్ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16నుంచి ఏప్రిల్ 10వరకు అలాగే వాస్కోడిగామా నుంచి తిరుపతి/హైదరాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 17420/17022 లింక్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17నుంచి ఏప్రిల్ 11వరకు హుబ్లీ- వాస్కోడిగామా- హుబ్లీ మధ్య పాక్షికంగా రద్దు చేశారు. సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 17039బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17నుంచి ఏప్రిల్ 16వరకు, వాస్కోడిగామా నుంచి సికింద్రా బాద్ వెళ్లే నెంబర్ 17040బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను 18నుంచి ఏప్రిల్ 17వరకు వాస్కోడిగామా- హుబ్లీ-వాస్కోడిగామాల

# హైకోర్టులో మాజీ సిఎం వైఎస్ జగన్‌కు ఊరట

- జగన్‌కు పాస్‌పోర్ట్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించిన హైకోర్టు



**విజయవాడ, జనవరి 8, ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టు లో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఊరట దక్కింది. 5 ఏళ్ల వ్యవధికి జగన్‌కు పాస్‌పోర్ట్ మంజూరు చేయాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా గతంలో ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలను హైకోర్టు కొట్టివేసింది. 2024 ఆగస్టులో వైఎస్ జగన్ తన కుమార్తెల పుట్టినరోజు కోసం విదేశాలకు వెళ్లేందుకు రెగ్యులర్ పాస్‌పోర్టు జారీ చేయాల్సిందిగా కోర్టును ఆశ్రయించారు. అయితే, దీనిపై విచారించిన ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు తోసిపుచ్చింది. 5 ఏళ్ళకి పాస్‌పోర్టు మంజూరు చేయాలని అందుకు ఎన్వోసీని ఇవ్వాలని ప్రజా ప్రతినిధుల కోర్టును జగన్ మోహన్ రెడ్డి ఆశ్రయించారు. పాస్ పోర్ట్ మంజూరు చేయాలంటే 20వేల పూచీకత్తుతో పాటు ప్రత్యక్షం హాజరుకావాలని వైఎస్ జగన్‌కి గతంలోనే ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే ప్రజా ప్రతినిధుల కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆయన సోమవారం వైఎస్ జగన్ ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ప్రత్యక్షంగా హాజరు కావాలని 20వేల పూచీకత్తు సమర్పించాలని విజయవాడ ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు కొట్టివేసింది. దాంతో వైఎస్ జగన్‌కు ఊరట దక్కింది. ఐదేళ్ల పాస్‌పోర్టు జారీకి నిరంభ్యంతర పత్రాన్ని కూడా ఇవ్వాలని ఆదేశించింది. అంతకుముందు ఐదేళ్ల కాలానికి పాస్‌పోర్టు ఇవ్వాలని సీబీఐ కోర్టు ఆదేశించగా, ఆ కోర్టు ఉత్తర్వులపై ప్రజాప్రతినిధుల కోర్టు స్టే విధించింది. ఇందులో ఏడాది రెన్యువల్ చేసేందుకు మాత్రమే అంగీకరించింది. అందులో కొన్ని షరతులు కూడా పెట్టింది. రూ. 20 వేల రూపాయల పూచీకత్తు సమర్పించాలని కోర్టు సూచించింది. తాజాగా ప్రజాప్రతినిధుల కోర్టు తీర్పును ఏపీ హైకోర్టు కొట్టివేస్తూ తీర్పును వెలువరించింది. గత ఏడాది సెప్టెంబర్‌లో విదేశాలకు వెళ్లేందుకు ఆయన పాస్‌పోర్టు రెన్యువల్ కోసం అభ్యర్థించారు. ఐదేళ్లకు రెన్యువల్ చేయాల్సిందిగా సీబీఐ కోర్టు ఆదేశాలను జత చేశారు. ఆ కేసులో ఎన్వోసీ తీసుకురావాలని అధికారులు సూచించారు. ఈ క్రమంలోనే జగన్ విజయవాడలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కానీ, విజయవాడ కోర్టు జగన్ పిటిషన్ కొట్టేసింది. కేవలం ఒక ఏడాది మాత్రమే రెన్యువల్ చేసుకునేందుకు అంగీకరించింది. రూ. 20వేల పూచీకత్తు ప్రత్యక్షంగా హాజరై ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

# ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమానికి ప్రభుత్వ ప్రతినిధిగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**సచివాలయం,జనవరి 8,ప్రభాతవార్త :** ఈనెల 9,10తేదీల్లో (నేడు, రేపు) ఒరిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరవుతున్నారు. కేంద్ర విదేశీ వ్యవహార శాఖమంత్రి ఎస్. జైశంకర్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఈ సమావేశానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. విదేశీ వ్యవహారాల మంత్రి ఆహ్వానం మేరకు రాష్ట్రప్రభుత్వం తరపున ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను రాష్ట్రప్రభుత్వం తరపున సమావేశంలో పాల్గొనాల్సిందిగా ముఖ్య మంత్రి ఆదేశించారు. సమావేశంలో పాల్గొనే నిమిత్తం మంత్రి శ్రీనివాస్ ఈరోజు రాత్రి విజయనగరం నుండి బయలుదేరి భువనేశ్వర్ వెళుతున్నారు. రేపు ఉదయం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేతుల మీదుగా ప్రారంభమయ్యే "ప్రవాస భారతీయ దివస్" కార్యక్రమం రెండు రోజులు పాటు జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో నివసించే భారతీయమూలాలున్న వారందర్ని ఏకం చేయడంతో పాటు, ఆయా దేశాల్లో భారతీయ సంతతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి తగిన పరిష్కారం కనుగొనడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఉన్న ప్రవాస భారతీయ ప్రముఖులు పలువురు ఈ సమావేశాల్లో హాజరవుతారు. వివిధ దేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు ఎదుర్కొంటున్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకెళ్ళడం తోపాటు, భారతీయ సంతతిలో విదేశాల్లో ఎక్కువగా నివసించే ప్రవాసాంధ్రులను ఏకతాటిపై తెచ్చేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు. ఇంతటి ప్రాముఖ్యత గల ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వం తరపున తనకు పాల్గొనే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.

# ఉమ్మడి కృష్ణా జిల్లాలో పెరగనున్న మద్యం దుకాణాల సంఖ్య

విజయవాడ, జనవరి8, ప్రభాతవార్తప్రతినిధి:ఉమ్మడి కృష్ణా జిల్లాలో మద్యం దుకాణాల సంఖ్య పెరగనుంది. నూతనంగా మరో 25 షాపులు ఏర్పాటు కానున్నాయి. దీనికి సంబంధించి ప్రకటన త్వరలో వెలువడనుంది. కొత్త దుకాణాలను గీత కార్మికులకు కేటాయించనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెచ్చిన కొత్త మద్యం పాలసీ ప్రకారం ఉమ్మడి కృష్ణా జిల్లాలో 256 దుకాణాలు ఏర్పాటయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలో 113, కృష్ణా జిల్లాలో 123 దుకాణాలు ఉన్నాయి. విజయవాడలో మొత్తం 39, మచిలీపట్నంలో 5 షాపులు ఏర్పాటయ్యాయి. ఎన్టీఆర్ జిల్లాలో అన్ని మండలాల్లో కలిపి 58, కృష్ణా జిల్లాలో ఉన్న మండలాల్లోనూ కలిపి 98 షాపులు ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎనిమిది ఎక్సైజ్ స్టేషన్లు ఉండగా విజయవాడలో మూడు ఉన్నాయి. విజయవాడ తూర్పు, పశ్చిమ, భవానీపురం స్టేషన్లు ఉన్నాయి. ఇవి కాకుండా జగ్గయ్యపేట, కంచికచర్ల, మైలవరం, నందిగామ, తిరువూరులో ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. కృష్ణా జిల్లాలో మొత్తం ఎనిమిది స్టేషన్లు ఉన్నాయి. మచిలీపట్నం, అవనిగడ్డ, బంటుమిల్లి, గన్నవరం, గుడివాడ, మొవ్వ, నందివాడలో స్టేషన్లు ఉన్నాయి. ప్రభుత్వం ఇప్పటి వరకు కేటాయించిన షాపులు కాకుండా కల్లు గీత కార్మికులకు కొన్ని షాపులు రిజర్వ్ చేస్తామని ప్రకటించింది. దీని ప్రకారం నూతనంగా 23 షాపులు రానున్నాయి.



శ్రీనివాస్‌గౌడ్ రచించిన అంబపలుకు కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవులు ఖాదర్ మొహిద్దీన్, యాకోబు కవి, సీనియర్ జర్నలిస్టు శాంతిశ్రీ, కవయిత్రి పద్మకళ తదితరులు

# పత్రికల భాషకీ, కవిత్వ భాషకీ తేడా ఉంటుంది

## ఫాసిస్టు విధానాలపై నిరసనను వ్యక్తం చేసే కవిత్వం 'అంబపలుకు'

**విజయవాడ,జనవరి8.ప్రభాతవార్తప్రతినిధి:** కవిత్వ భాషకు ఎప్పటికప్పుడు తాజాదనాన్ని అద్దుతుంటేనే కవి కొత్త చిగుర్లు తొడుగుతాడని అన్నారు సుప్రసిద్ధ కవి. "పుట్టుమచ్చ"ఖాదర్ మొహియుద్దీన్ అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో చెరుకూరి రామోజీరావు సాహిత్యవేదిక పై మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ నిర్వహణలో పి. శ్రీనివాస్ గౌడ్ రాసిన "అంబపలుకు" కవితా సంపుటిని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పత్రికల భాషకీ, కవిత్వ భాషకీ చాలా తేడా వుంటుందన్నారు. కవిత్వ భాషలో ప్రతీ పదానికి చాలా అర్థాలుంటాయన్నారు. అంబపలుకు కవితా సంపుటిలో కవి చాలా సరళమైన భాష వాడారని, అందుకే దీనిని గొప్ప కవిత్వంగా భావిస్తున్నానని అన్నారు. సమీక్షకుడు డా సుంకర గోపాల్ మాట్లాడుతూ కవిత్వానికి ఆధార్ కార్డు వుండదన్నారు. ఫాసిస్టు విధానాలపై నిరసనను వ్యక్తం చేసే కవిత్వం రాసిన గొప్ప కవి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సభాధ్యక్షులు బండ్ల మాధవరావు మాట్లాడుతూమాధత్వపు సమాజంపై కవి విసిరిన పంజా అంబపలుకు కవిత్వమని అన్నారు. కవిసంగమం వ్యవస్థాపకులు కవి యాకూబ్ మాట్లాడుతూ ఏ కవిత్వమైనా మనుషుల్ని కలిపేవిధంగా వుండాలి తప్ప విడదీసేదిగా వుండకూడదన్నారు. మానవత్వాన్ని పూజించే కవిత్వానికి స్వాగతం పలుకుతున్నానన్నారు.

సాహిత్య ప్రస్థానం మాసపత్రిక సంపాదకులు సత్యాజీ మాట్లాడుతూ సమాజాన్ని సరికొత్తగా నిర్మాణం చేసే దిశగా శ్రీనివాస్ గౌడ్ కవిత్వముందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెతీగ కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్టు శాంతిశ్రీ, కవయిత్రి పద్మకళ పాల్గొని మాట్లాడారు. శ్రీనివాస్ గౌడ్ కవిగా స్పందిస్తూ తనకు సహకరించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బి.ఆంజనేయరాజు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# అక్షరానికి అంతం లేదు, భాషలు కనుమరుగు కావు

## విజయవాడ అక్షర జాతరలో ఆలరిస్తున్న విజ్ఞాన పొత్తాలు

**విజయవాడ.జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పుస్తకాల ప్రదర్శన ఉత్సవం జాతరలాగా సాగుతుంది. సృజనాత్మక శక్తులను పెంపొందించే అభ్యుదయ రచనలు, సైన్స్, కథలు, గొప్ప వ్యక్తుల జీవితచరిత్రలు, కథలు, కళలు, పిల్లల కథలు, విజ్ఞానదాయకమైన పుస్తకాలెన్నో విజయవాడ పుస్తకమహోత్సవంలో సాక్షాత్కరించాయి. పుస్తకాలు అక్షరాలు అద్దిన కాగితాల సంపుటి కాదు, ప్రపంచాన్ని మస్తిష్కానికి సాక్షాత్కరింపచేసే ఓ హస్తభూషణమన్నట్లు ప్రతి పొత్తంలో పట్టలేనంత జ్ఞాన సంపదను అందిపుచ్చుకుంటున్నాం. ఈ ఉత్సవాలపై పలువురు ప్రచురణ కర్తల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి. ఈ పుస్తక ఉత్సవాలు ఈ ఏడాది ఆశజనంగా ఉన్నాయి. చూసేవారు కాక కొనేవారు బాగున్నారని తెలిపారు. సంస్థ ద్వారా ఆంధ్రా, ఒడిశా, తెలంగాణ, కర్ణాటక, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లోని పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లోని లైబ్రరీలకు పుస్తకాలను సరఫరా చేస్తున్నామని హిమాన్షు పబ్లికేషన్స్ ముదిలి శ్రీనివాసరావు తెలిపారు. పుస్తకాల పట్ల అయితే భాష పరిపుష్టం కావటానికి పుస్తక పఠనం నిరంతరం అవసరం. పుస్తక మహోత్సవంలో అనేక మంచి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పిల్లలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేయించే పుస్తకాలు ఉన్నాయని అధ్యక్షులు, ఎస్ఆర్. పరిమి వ్యాఖ్యానించారు. ఈ ఏడాది 270 స్టాళ్లతో ఈ ఏడాది నిర్వహించటం సంతోషంగా ఉంది. అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. పుస్తక ప్రియులు వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నామని విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జీతెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విజయవాడలో గత కొన్నేళ్లుగా పుస్తక మహోత్సవ కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తుండటం అభినంద నీయమన్నారు. విజయవాడ, విశాఖపట్టణంలలో మాత్రమే కాకుండా పట్టణాలకు కూడా పుస్తక మహోత్సవాన్ని తీసుకెళ్లాల్సిందిగా నిర్వాహకులకు మనవి చేసారు. విజయవాడ అక్షరం అంతం కాదు. భాషలు కనుమరుగు కావు. సాహిత్యం ఎప్పుడూ చిరస్థాయిగా నిలుస్తుంది. పాఠకులు మెచ్చేలా మంచి సాహిత్యాన్ని అందించేందుకు మా వంతుగా ముద్రణల ద్వారా కృషి చేస్తున్నాం. సాంకేతికత, సాంకేతిక విప్లవం ద్వారా భాషలు కనుమరుగు కావు. సాంకేతికతను ఉపయోగించు కుంటూనే పుస్తకాభిలాషను కొనసాగించాలి. మేము ఇలా పుస్తకాలను చదివే ఈ స్థాయికి వచ్చాం.

# మావోయిస్టుల నుంచి ముప్పు ఉందన్న సమాచారంతో సిఎం ప్రత్యేక సెక్యూరిటీ దళంలో మార్పులు

**విజయవాడ,జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుభద్రతలో మార్పులు చేశారు. మావోయిస్టుల నుంచి ముప్పు ఉన్నదనే సమాచార నేపథ్యంలో ప్రత్యేక సెక్యూరిటీ దళంలో మార్పులు జరిగాయి. సీఎం భద్రతా వలయంలోకి కౌంటర్ యాక్షన్ బృందాలు చేరాయి. ఎన్ఎస్‌జీ, ఎస్ఎస్‌జీ, స్థానిక సాయుధ బలగాలకు అదనంగా ఆరుగురు కమాండోలతో కౌంటర్ యాక్షన్ టీంను ఏర్పాటు చేశారు. ఎస్పీజీ ఆధ్వర్యంలో కౌంటర్ యాక్షన్ టీంకు శిక్షణ ఇస్తున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు భద్రతా వలయంలో కౌంటర్ యాక్షన్ టీంలు రంగ ప్రవేశం చేశారు. దేశంలో బ్లాక్ క్యాట్ కమాండోలు, ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ ఉన్న అతికొద్ది మంది వ్యక్తుల్లో చంద్రబాబు ఒకరు. తిరుపతిలోని అలిపిరి వద్ద ఆయనపై నక్సల్స్ దాడి చేసిన తర్వాత ఆయనకు ఎన్ఎస్‌జీ బ్లాక్ క్యాట్ కమాండోలు వచ్చారు. ఈ బ్లాక్ క్యాట్ కమాండోలతో పాటు చంద్రబాబుకు భద్రతా వలయం కూడా ఎప్పుడూ కూడా కట్టుదిట్టంగా ఉంటుంది. చంద్రబాబుపై దాడి చేయడానికి వచ్చిన వారిని, బాబుకు అపాయం తలపెట్టడానికి వచ్చిన వారిని ఎదుర్కోవడంలో కౌంటర్ యాక్షన్ టీంకు శిక్షణ ఇచ్చారు. మొదటి రెండు బృందాలు ఏదైనా దాడి జరిగితే చంద్రబాబును సురక్షిత ప్రాంతానికి తరలిస్తారు. మూడో బృందంగా ఉండే కౌంటర్ యాక్షన్ టీం మాత్రం.. దాడికి వచ్చిన వారిని తదముట్టించే వరకు వదిలే ప్రసక్తే ఉండదు. ఆ మేరకు కౌంటర్ యాక్షన్ టీంకు శిక్షణ ఇచ్చారు. స్పెషల్ సెక్యూటిరిటీ గ్రూప్‌కు చెందిన ఈ కమాండోలు విదేశాలకు, దేశంలో వివిధ అత్యుత్తమ శిక్షణ ఇచ్చే కేంద్రాలకు వెళ్లి వీరికి శిక్షణ ఇప్పించి.. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడుకు భద్రత కల్పించే టీంలో వీరిని రంగప్రవేశం చేయించారు. వారం నుంచి చంద్రబాబుకు ఈ కమాండోలు భద్రతగా ఉన్నప్పటికీ నిన్నటి నుంచి అధికారికంగా కౌంటర్ యాక్షన్ టీంను ముఖ్యమంత్రి భద్రతా వలయంలో చేర్చారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 2019 నుంచి 2024 వరకు పలు మార్లు దాడులు జరిగిన సమయంలో కూడా ఎన్ఎస్‌జీ కమాండోల సంఖ్యను పెంచారు. ముందు ఆరుగురు కమాండోలు ఉండగా.. చంద్రబాబు బయటకు వెళ్లే సమయంలో ఆ సంఖ్యను 12కు చేశారు. వీరు నిత్యం కంటికిరెప్పలా చంద్రబాబును కాపాడుతూ ఉండేవారు. అయితే ఇప్పుడు నక్సల్స్ ప్రభావం పెరిగిన నేపథ్యంలో కౌంటర్ యాక్షన్ టీంను రంగంలోకి దింపారు. ఆయనకు భద్రతావలయంలో మొత్తం మూడు వలయాలుగా ఏర్పడి చంద్రబాబుకు రక్షణ కల్పిస్తారు. మొదటి మూడంకెల భద్రతా వలయంలో ఎన్ఎస్‌జీ (నేషనల్ సెక్యూరిటీ గ్రూప్), రెండవ వలయంలో ఎస్ఎస్‌జీ(స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్) ఉంటారు. చంద్రబాబు వివిధ ప్రాంతాల్లో పర్యటనకు వెళ్లిన సమయంలో వీరందరికి దూరంలో ఆరుగురు కౌంటర్ యాక్షన్ కమాండోలు ఉంటారు.

# మచిలీపట్నంలో వడ్డీ వ్యాపారి దారుణ హత్య

**విజయవాడ,.జనవరి8,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నంలో ఓ వడ్డీ వ్యాపారి హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని దుండగులు పథకం ప్రకారం ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు తెలుస్తోంది. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు ఆదేశాల మేరకు హంతకుల కోసం గాలింప చర్యలు చేపట్టిన పోలీసులు. చిలకలపూడి కి చెందిన అడపాల రవి వడ్డీ వ్యాపారం చేస్తూ ఉంటాడు. వారం రోజుల క్రితం రేవతి సెంటర్లో ఓ ముఠాతో రవి ఘర్షణ పడినట్లు తెలుస్తుంది. జరిగిన ఘర్షణలో మృతుడు రవి ప్రత్యర్థి ముఠాలోని ఒకరిని కొట్టగా సదరు ముఠాలోని ముగ్గురు వ్యక్తులు పథకం ప్రకారం మద్యం మత్తులో ఉన్న రవిని మంగళవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత వెంబడించి చిలకలపూడి లోని ఆయన ఇంటి ముందే కత్తులతో పొడిచి హతమార్చారు. కత్తిపోటులకు తీవ్రంగా గాయపడిన రవి రక్తస్రావమవుతుండగా సమీపంలోని బంధువుల ఇంటికి వెళ్లి ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని కోరారు. బంధువులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రవి మృతి చెందాడు. జరిగిన సంఘటన పై సమాచారం అందుకున్న చిలకలపూడి పోలీసులు కేసు నమోదు చేసి సీసీ ఫుటేజీల ఆధారంగా హంతకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం

## ఖరీఫ్ 2024 కరువు పరిస్థితిపై సమగ్ర వివరాల ఆరా

**అనంతపురం, జనవరి 8 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలో ఖరీఫ్-2024 కరువు పరిస్థితులకు సంబంధించి మొత్తం 112.05 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. అనంతపురం మండలం మన్నీల గ్రామంలో బుధవారం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్‌టీం సభ్యులు అండర్ సెక్రటరీ రూరల్ డెవలప్‌మెంట్ జయంతి కనోజియా, హైదరాబాద్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.పొన్నుసామితో కూడిన బృందం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇందులో ముందుగా మన్నీల గ్రామానికి చేరుకున్న కేంద్ర కరువు బృందానికి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో ఖరీఫ్-2024 కరువు పరిస్థితులపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్రం ప్రదర్శనను బృందం పరిశీలించింది. కరువు పరిస్థితిపై సమగ్ర వివరాలను ఆరా తీయగా వారికి జిల్లాలో నెలకొన్న కరువు పంట నష్టం పరిస్థితులను పరిపూర్ణంగా జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కూడా వారి శాఖల పరిధిలో జరిగిన పంట నష్టం, ఇతర నష్టాల వివరాలు బృందానికి వివరించారు. అనంతరం మన్నీల గ్రామానికి చెందిన రైతు వన్నప్ప పొలంలో పాడైపోయిన ఆముదం పంటను కేంద్ర కరువు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతుతో బృందం సభ్యులు మాట్లాడుతూ ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశారు ఎంత నష్టం జరిగింది పొలం పక్కన రైతులు ఏ పంటలు సాగు చేశారు. తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు వన్నప్ప మాట్లా డుతూ తాను 4.36 ఎకరాల్లో ఆముదం పంట సాగుచేశానని ఎకరానికి 10 నుండి 12 వేల రూపాయలు ఖర్చు అయిందని అంతకుముందు వచ్చిన వర్షం వల్ల జూన్‌లో పంట సాగుచేయగా అనంతరం వర్షాభావంతో పంట పాడైపోయిందని 500 అడుగుల వరకు బోరు వేసినా నీరు పడలేదని ప్రభుత్వ సాయం కొరకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.



అధికారులు మాట్లాడుతూ పంట నష్టం సంబంధించి వివరా లను ప్రభుత్వానికి పంపించడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, పశుసంవర్ధక, గ్రామీణ, పట్టణ నీటి సరఫరా, డ్వామా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో జరిగిన పంట నష్టాలు ఇతర నష్టాల వివరాల గురించి తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, పశుసంవర్ధక, పట్టణ, గ్రామీణ నీటి సరఫరా, డ్వామా శాఖల పరిధిలో మొత్తం 112.05 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.

ఇందులో వ్యవసాయశాఖ కింద 10.93 కోట్ల రూపాయలు, పశు సంవర్థకశాఖ కింద 12.15 కోట్ల రూపాయలు, గ్రామీణ నీటి సరఫరా కింద 6.73 కోట్ల రూపాయలు,

పట్టణ నీటి సరఫరా కింద 3.35 కోట్ల రూపాయలు, డ్వామా పరిధిలో 78.89 కోట్ల రూపాయలు మొత్తం 112.05 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లాకు అందించాలన్నారు.




పరిశుభ్రతా అవార్డును కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నుంచి అందుకుంటున్న సిఎండి బలరామ్

# సింగరేణికి ప్రతిష్టాత్మక పురస్కారం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** పరిస రాల పరిశుభ్రత విషయంలో సింగరేణికి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. అధిక సంఖ్యలో పరిసరాల పరిశుభ్రత కార్యక్ర మాలను నిర్వహించినందుకు గాను కేంద్ర ప్రభు త్వం ప్రారంభించిన స్పెషల్ క్యాంపెన్ 4.0లో ఎక్కువ ప్రాంతాలను పరిశుభ్రత పరిచిన (మ్యాగ్జి మమ్ నెంబర్ ఆఫ్ సైట్స్ క్లీన్డ్) విభాగంలో అవార్డుకు ఎంపికైంది. ఢిల్లీలో బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చింతన్ శివిర్‌లో భాగంగా రాత్రి జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి నుంచి ఈ అవార్డును సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ అందుకున్నారు. కాగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోల్ ఇండియా, అనుబంధ సంస్థలు, నైవేలీ లిగ్నైట్‌లో గత ఏడాది అక్టోబరు 2వ తేదీ నుండి 31వ తేదీ వరకూ స్పెషల్ క్యాంపెన్ 4.0 పేరిట స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 157 ప్రాంతాల్లో పరిస రాలను పరిశుభ్రం చేయడాన్ని స్వీయ లక్ష్యంగా నిర్దేశించుకుంది. అయితే అంతకన్నా ఎక్కువగా 216 ప్రదేశాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను సింగరేణి చేపట్టి విజయవంతంగా వాటిని పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో సింగరేణికి ఈ అవార్డు లభించింది.

ఈ సందర్భంగా సింగరేణి సిఎండి బలరామ్ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలకు బొగ్గు ఎంత అవసరమో, ఆరోగ్య భారతావనికి పరిశుభ్రత అంతే అవసరమన్నారు. సింగరేణి సంస్థ పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యతని స్తోందని చెప్పారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్‌దేవ్ దత్, అదనపు కార్యద ర్శులు రూపేందర్ బ్రార్, విస్మితా తేజ్, సింగరేణి జీఎం బి శ్రీనివాసరావు తదతరులు పాల్గొన్నారు.

# జోరుగా యాసంగి నాట్లు

### క్యూ కట్టిన పొరుగు రాష్ట్రాల కూలీలు

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** ప్రస్తుత యా సంగి సీజనులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే కూలీల కోసం రైతులు పడరానిపాట్లు పడుతున్నారు. దీంతో రైతులు ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి నాట్లు వేయిస్తు న్నారు. పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల నుంచి వస్తున్న కూలీలు ఏటా వానాకాలం, యాసంగి సీజన్లలో నెల పాటు ఇక్కడే ఉంటారు. ప్రధానంగా వరి నాట్లకు విని యోగంలోకి తీసుకొచ్చిన యంత్రాలు మెరుగైన ఫలితాన్ని ఇవ్వకపో వడంతో రైతులు కూలీలపైనే ఆధారపడుతున్నారు. ఇతర రాష్ట్రాల కూలీలకు నాటు వేసినందుకు ఎకరానికి రూ.4,500 తీసు కుంటున్నారు. మొత్తం 40మంది ముఠాగా ఏర్పడి రోజుకు ఐదెకరాల్లో నాట్లు వేస్తున్నారు. వరి నాట్లే కాకుండా మిర్చి ఏరడం, ఇతర వ్యవ సాయ పనులు కూడా చేస్తుండడంతో ఖమ్మం, కొత్తగూ డెం తదితర జిల్లాల్లో వీరికి మంచి ఆదరణ లభిస్తోంది. ఆయా జిల్లాల్లో నాట్లు పూర్త య్యాక ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి తదితర జిల్లాలకు వెళ్తామని వలస కూలీలు చెబుతున్నారు.

# జొన్నల టెండర్లు రద్దు: మార్క్‌ఫెడ్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జొన్నలకు సంబంధించి విక్రయ టెండర్లు రద్దు చేస్తూ తెలంగాణ మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) కీలక నిర్ణయం తీసుకుంది. గుత్తేదా రులు తక్కువ ధర కోట్ (నమోదు) చేయడంతో ఈ టెండర్లు రద్దు చేసినట్లు మార్క్‌ఫెడ్ అధికా రులు ఒక ప్రకటనలో తెలిపారు.

కాగా 2023-24 యాసంగి సీజన్‌కు సంబంధించి రైతుల నుంచి కనీస మద్దతు ధరకు 94 వేల మెట్రిక్ టన్నుల జొన్నలను మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసింది. వీటిని వేలంపాట ద్వారా విక్రయించేం దుకు టెండర్లు పిలిచింది. తొలిసారి టెండరు నోటిఫికేషన్ విడుదల చేస్తే అందులో 15 మంది గుత్తేదారులు పాల్గొన్నారు. క్వింటాలుకు 1,800 రూపాయలు చొప్పున కోట్ చేశారు. అయితే రైతుల నుంచి మార్క్‌ఫెడ్ క్విం టాలుకు 3,180 రూపాయల చొప్పున కనీస మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసింది. గుత్తేదారులు చాలా తక్కువ ధర కోట్ చేయ డంతో ఆ టెండర్లను రద్దు చేశారు. ఇటీవల రెండోసారి టెండర్లు పిలిచారు. ఈసారి 12మంది గుత్తేదారులు రెండోసారి కూడా సిండికేట్‌గా ఏర్పడి క్వింటాలుకు మళ్లీ 1,800 రూపాయలు చొప్పున బిడ్లు దాఖలు చేశారు. దీంతో మరోసారి ఈ టెండర్లను కూడా రద్దు చేస్తూ మార్క్‌ఫెడ్ అధికారులు నిర్ణయించారు.

# వ్యవసాయంలో 75% యాంత్రీకరణ లక్ష్యం

### ఐసిఎఆర్ డైరెక్టర్ జనరల్ ఎస్ఎన్ ఝా

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** వ్యవ సా యంలో 2047నాటికి 75 శాతం యాంత్రీ కరణ సాధించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని ఇం డియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) డిప్యూడీ డైరక్టర్ జనరల్ డాక్టర్ ఎస్ ఎన్ ఝా అన్నారు. హైదరాబాద్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయం, సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ (సిఐఏఈ), ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సంస్థలు సం యుక్తంగా నిర్వహించిన ఫార్మ్ ఇంప్లిమెంట్స్ మరియు మెషినరీపై 39వ వార్షిక వర్క్‌షాప్‌లో పాల్గొన్న డాక్టర్ ఝా మాట్లాడుతూ ఈ లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా సహ కరించాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖలలో వ్యవసాయ ఇంజనీరింగ్ కోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని డాక్టర్ ఝా సూచించారు. అలాగే ఉత్పాదకతను పెంచడానికి మరియు వ్యవ సాయ రంగానికి యువతను ఆకర్షించడానికి అధు నాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి మరిన్ని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలు అవసరమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ రాబోయే సంవత్సరాల్లో కనీస మానవ జోక్యంతో కొత్త వ్యవసాయ పద్ధతులు ఉద్భవించాయి. వ్యవ సాయ యాంత్రీకరణలో మరింత అధునాతన సాధనాలు మరియు యంత్రాల అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ పి రఘురామిరెడ్డి, డాక్టర్ జె సత్యనారాయణ, డాక్టర్‌కెఎన్ అగర్వాల్, డాక్టర్ వివిఎం మాయాండే, డాక్టర్ సిఆర్ మెహతా, డాక్టర్ కెపి సింగ్, డాక్టర్ పి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకు రక్షణ చట్టం తీసుకురావాలి

### ముఖేష్ చంద్రాకర్ హత్యను తీవ్రంగా ఖండించిన పౌర, జర్నలిస్టు సంఘాలు

### న్యాయ విచారణ జరిపి, నిందితులను అరెస్టు చేయాలి




బుధవారం మీడియా మాట్లాడుతున్న గడ్డం లక్ష్మణ్. చిత్రంలో జి.ఆంజనేయులు, నారాయణరావు

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 8 ప్రభాతవార్త:** ఛత్తీస్‌గడ్‌లో స్వతంత్ర జర్నలిస్టు ముఖేష్ చంద్రాకర్ హత్యను పౌర హక్కుల సంఘం, జర్నలిస్టుల సంఘం తీవ్రంగా ఖండించాయి. ఈ హత్యా సంఘటనపై న్యాయ విచారణ జరిపి నిందితులందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, చంద్రాకర్ హత్యకు ఛత్తీస్‌ఘడ్ ప్రభు త్వమే బాధ్యత వహించాలని ఆ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్. నారాయణరావు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు జి.ఆం జనేయులు (ఎపిడబ్ల్యూజేఎఫ్), నేషనల్ ఎలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఏజే) సెక్రటరీ జనరల్ ఎన్.కొండయ్య మాట్లాడుతూ చంద్రాకర్ హత్య పత్రికా స్వేచ్ఛకు గొడ్డలి పెట్టు వంటిదన్నారు. ఈ హత్యతో ప్రపంచ వ్యాప్తంగా భారత ప్రతిష్ట దిగజారిందని 2024లో పత్రికా స్వేచ్ఛ రంగంలో 180 దేశాల్లో భారత్ ర్యాంకు 159గా మిగిలిందని, నిరంకుశ, రాచరిక దేశాలు మనకంటే ముందున్నాయని చెప్పారు. బస్తర్ జంక్షన్ యూట్యూబ్ ఛానల్‌ను నిర్వహిస్తూ, ప్రజ లకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై తెలియజేస్తున్న చంద్రాకర్ 50 కోట్లతో మొదలు పెట్టిన రోడ్డు 150 కోట్లకు ఏలా చేరుకుందని ప్రశ్నించినందుకు ఈ నెల 1వ తేదీన రోడ్డు కాం ట్రాక్టర్ సురేష్ చంద్రాకర్ అతని గుండాలు ముఖేష్ చంద్రాకర్‌ను భయానకంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్‌లో పడేయడం దారుణమన్నారు.

# చేవెళ్ల అభివృద్ధికి ఎన్ని నిధులైనా మంజూరు చేస్తాం

### రోడ్ల భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి

**చేవెళ్ళ, జనవరి 8, ప్రభాతవార్త:** చేవెళ్ల నియోజక వర్గం అభివృద్ధికి ఎన్ని నిధులైన మంజూరు చేస్తా మని రోడ్ల భవనాల మంత్రి కోమటిరెడ్డి వెం కట్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం చేవెళ్ల సహకార సంఘం భవనం, గోదాం, ముడిమ్యాల-మేడిపల్లి వరకు 24 కోట్ల రూపాయలతో నిర్మించే రోడ్డు పనులకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనసభ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల మాజీ ఎంపి రంజిత్‌రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జి పామెన భీంభరత్‌ల కలిసి బిటి రోడ్డు పనులకు శంఖ స్థాపన చేశారు. ఈ సందర్భంగా రోడ్ల భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి రైతులకు మేలు చేయాలని ఉద్దేశ్యంతో స్వంత నిధులతో సహకార భవనాన్ని నిర్మించడం అభినందనీయమన్నారు. చేవెళ్ల నియోజకవర్గంకు రోడ్లకు కావాల్సిన నిధులను మంజూరు చేస్తామన్నారు. చేవెళ్ల జాతీయ రహదారి అభివృద్ధి చేయడానికి మరింత సహకారం అందించాలని, రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ నుండి చేవెళ్ల రోడ్డుకిరువైపుల గల చెట్లను నష్టపోకుండా వాటిని రోడ్డుకు ఇరువైపుల మరాలా తీసి పెట్టడానికి ప్రత్యేక మిషనరీలను ఏర్పాటు చేస్తామన్నారు. జీవితంలో పోగొట్టుకున్నవి సంపాదించుకోవచ్చు కాని తిరిగి సంపాదించుకోలేనిది ప్రాణం మాత్ర మేనని, చేవెళ్లలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయన్నారు. వారి ప్రాణాలను మాత్రం తిరిగి ఇవ్వలేమని, వారి ప్రాణాలు కోల్పో కుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చేవెళ్లలో దేవర వెంకట్‌రెడ్డి, ఆగిరెడ్డి, ముడిమ్యాలలో ప్రతాప్‌రెడ్డిలు నాకు మంచి మిత్రులన్నారు.



బుధవారం చేవెళ్ళలో సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తదితరులు

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు పడాల వెంకట్ స్వామి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతా ప్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ వెం కట్‌రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ సురేందర్‌రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటి చైర్మన్ పెంటయ్యగౌడ్, జనార్ధన్‌రెడ్డి, మర్పల్లి క్రిష్టారెడ్డి, బల్వం త్‌రెడ్డి, పడాల ప్రభాకర్, సున్నపు వసంతం, గుండాల రాములు, మధుసూదన్‌గుప్తా, గోపాల్ రెడ్డి, మహిళ నాయకురాళ్లు గోనే సరిత ప్రతాప్‌రెడ్డి, దేవర సమత వెంకట్‌రెడ్డి, బండారి శైలజ ఆగిరెడ్డి, రావులపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరుకు నీటిపారుదలశాఖలో పదోన్నతులు, బదలీలు

### పైరవీలకు ఆస్కారంలేకుండా ఫైవ్ మెన్ కమిటీ సిఫార్సులు ప్రామాణికం

### అప్పులు, వడ్డీల చెల్లింపులకే సరిపోయిన రూ.11,000 కోట్ల నీటిపారుదల బడ్జెట్

### ఈ యేడాదిలోగా 700 ఎఇఇలు,1800 లష్కర్ల నియామకం పూర్తి

### మరో 1300 ఉద్యోగాల భర్తీకి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు నివేదించాం

### నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** నీటిపారుదల శాఖలో జనవరి మాసాంతానికి పదోన్నతులతో పాటు బదిలీల ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌధలో తెలంగాణ ఎఇఇల అసోసియేషన్ రూపొందించిన 2025 డైరీని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నీటిపారుదల శాఖా సలహాదారు ఆదిత్య దాస్‌నాథ్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇ.ఎన్.సి జెనరల్ అనిల్ కుమార్, ఇ. ఎన్.సి ఓ యం విజయభాస్కర్ రెడ్డిలతో వేసిన ఫైవ్ మెన్ కమిటీ సిఫార్సుల మేరకే పదోన్నతుల ప్రక్రియ ఉంటుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దా కాలంగా నీటిపారుదల రంగం గాడితప్పిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యానికి నీటిపారుదల శాఖాసంవత్స రానికిఅప్పులకు, వడ్డీలకే రూ. 11,000 వేలకోట్లు చెల్లించాల్సిన దుస్థితి ఏర్ప డిందన్నారు. గడిచిన ప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేసి తక్కువ ప్రయోజనం పొందిందని, ఆ ఫలి తం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా పరిణ మించిందన్నారు. సంవత్సరం వ్యవధిలో 700 ఏఇఇలను నియమించడంతోపాటు 1800 మంది లష్కర్‌లను నియమించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మరో 1300 ఉద్యగాల నియమాకాలకై పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌కు అనుమతి చ్చామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ తెలంగాణ లోనూ నీటిపారుదలశాఖ అత్యంత ప్రతిష్టాత్మక మైనదన్నారు. అటువంటి శాఖా ప్రతిష్ఠతను నిలిపేందుకు యువ ఇంజనీర్లు కృషి చేయాల న్నారు. ఇ.ఎన్.సి అనిల్‌కుమార్, హరేరాం, డిప్యూటీ ఇ.ఎన్.సి కె.శ్రీనివాస్‌లతో పాటు అసో సియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి శ్రీనివాస రావు, సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

# 130మంది అసిస్టెంట్ ఇంజినీర్లకు జీతాలివ్వండి

### ప్రధాన కార్యదర్శికి నీటిపారుదలశాఖ మంత్రి ఆదేశాలు

**హైదరబాద్, జనవరి8, ప్రభాతవార్త:** రాష్ట్రపతి ఉత్త ర్వులకు భిన్నంగా పోస్టింగ్ ఇచ్చిన 130మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు జీతాలు వెం టనే చెల్లించాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్త మ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు. నీటిపారు దలశాఖలో సెప్టెంబర్‌లో 677మంది కొత్త ఎఇఇ లను టిజిపిఎస్‌సి ద్వారా నియమించారు. వీరికి జలసౌధలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చి నియామక పత్రాలు అందజేశారు. ఐతే గత నాలుగు నెలలుగా వారు పనిచేస్తున్నా జీతాలు రాక ఇబ్బంది పడుతున్నారు. వీరికి రాష్ట్రపతి ఉత్తర్వులకు భిన్నంగాపోస్టింగ్ ఇచ్చారని తొలుత నిజామాబాద్ జిల్లా పెఅండ్‌అకౌంట్స్ ఆఫీసు అధికారులు జీతాలు చెల్లించడానికి అభ్యంతరం తెలిపారు. దీనితో మిగితా యూనిట్లలోని సిఇలు, ఇఎన్‌సిల పరిధిలోని వారు కూడా జీతాలు చెల్లించడం మానేశారు. దీనితో యువ ఇంజనీర్లు చాలా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.




బుధవారం బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి ఎంపి ఈటల రాజేందర్

# కార్యాలయంపై దాడి ఘటనకు మండిపడిన బిజెపి ఎంపిలు

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** బిజెపి కార్యాలయంపై దాడి ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, సీనియర్ నేత గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి పోయేకాలం వచ్చిందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పథకం ప్రకారం ఒక పార్టీ నాయకులు ఇంకొక పార్టీ ఆఫీసుపై దాడి చేసిన ఘటనలు లేవు అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉంది. కానీ, పథకం ప్రకారం దాడి చేయడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇంత బలహీనంగా ఉందా..? అంటూ ప్రశ్నించారు. స్వయంగా రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, హోంమంత్రిగా ఉన్నారని, అదేవిధంగా అనుభవం కలిసిన సిపి సివి ఆనంద్ ఉన్నారు కానీ వందలాది మంది కర్రలు, రాళ్లతో బిజెపి పార్టీ ఆఫీసుకు రెండు వైపుల నుంచి వచ్చి, కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. బిజెపి కార్యకర్తల రక్తాన్ని కళ్లజూసే నీచానికి ఒడిగట్టారు. అయినా పోలీసులు నిలువరించలేదన్నారు. మీ ఇంటెలిజెన్స్ వ్యవస్థ విఫలమైందా..? లేదా మీరే పథకం ప్రకారం ఈ దాడికి ప్రోత్సహించారా? జవాబు చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకుల విమర్శలకు గతంలో ప్రధాని నరేంద్ర మోడి స్వయంగా సమాధానం చెప్పా రని, కాంగ్రెస్ నాయకుల అనవసర విమర్శలు, తిట్లే తమకు నిజమైన ఆశీర్వాదాలని, వారి విమ ర్శలను డైజెస్ట్ చేసుకుని మరింత శక్తివంతమవు తున్నామని, దేశాన్ని మరింత పురోగమింపజే యడమే మా ఎజెండా అని కాంగ్రెస్ నాయకుల తిట్లకు తగిన రీతిలో సమాధానం ఇచ్చారు. అది పరిపక్వత అంటే అన్నారు. దాడులకు పాల్పడితే చిల్లర నాయకులవుతారు తప్పితే పెద్ద నాయకులు కారనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు.

# యక్షగాన జానపద కళలకు ప్రత్యేక అకాడెమీ ఏర్పడాలి

### రవీంద్ర భారతి శిష్టకళలకు వేదికే తప్పా గ్రామీణ కళాకారులకు చేసిదేమి లేదు



బుధవారం చిందు, బేడ బుడిగా యక్షగాన కళాకారుల సదస్సు దృశ్యం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 8 ప్రభాతవార్త:** తెలంగాణ వచ్చి 11 సంవత్సరాలైనా జానపద వృత్తి కళాకారుల బతుకుల్లో కనీస మార్పులు రాలేదని తక్షణమే తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ నుండి వేరుచేసి ప్రత్యేకమైన జానపద వృత్తి కళాకారుల అకాడెమీని వెంటనే ఏర్పాటు చేయాలని బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో చిందు, బేడ బుడిగా యక్షగాన కళాకారుల సదస్సు డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలో యక్షగాన కళాకారులు రెండు లక్షల మంది ఉన్నా వాళ్లకు పట్టెడన్నం, పాత వస్త్రం తప్ప యక్షగాన జానపద కళాకారులకు తెలంగాణ సర్కార్ నేటికీ ఏమి ఇచ్చింది లేదన్నారు. రవీంద్ర భారతి శిష్ట కళలకు వేదికగా ఉంది తప్ప గ్రామీణ కళాకారులకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ జానపద సాహిత్యం కనుమరుగైపో తుంటే తెలంగాణ భాష సంస్కృతిక శాఖ రవీంద్ర భారతి సన్మానాలకు సత్కారాలకు సత్కారాలకు మాత్రమే పరిమితమైందన్నారు. 2 వేల సంవత్సరాల చరిత్ర కలిగిన యక్షగానం నేడు కాలగర్భంలో కలిసిపోక ముందే దీన్ని భావితరాలకు అందజేయాలంటే డిజిటల్ చేయడంతోపాటు ఆ కళాకారుల్ని ప్రోత్సహించాల న్నారు. అంతేకాదు కళారూపాల్ని ఆధునికరిం చాలన్నారు. తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండూరి భాస్కర్ మాట్లాడుతూ జానపద వృత్తి కళాకా రులకు గుర్తింపు కార్డులు, వృద్ధాప్య పింఛ, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి తక్షణమే ఇవ్వాలని కోరారు వృత్తి కళాకారులకు జానపద కళాకా రులకు సంక్షేమ బోర్డు కేటాయించి 500 కోట్లు వెంటనే విడుదల చేయాలని కళాకారుల వాయిద్య పరికరాలకు ప్రభుత్వం సబ్సిడీతో అందజేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. జనార్దన్ అధ్యక్షతన జరిగింది పాల్గొన్నారు లక్ష్మమ్మ, శారదాదేవి, తూర్పటి నర్సింహులు కె.అం జయ్య, ఎస్.నర్సింహులు, అయోధ్య, కె.శంక రయ్యపాల్గొన్నారు. జనవరి 30న రాష్ట్ర జానపద వృత్తికళాకారుల ధర్నా నిర్వహించి మంత్రికి మెమోరాండం

# ఎస్పీడిసిఎల్‌లో పెరుగుతున్న కరెంటు డిమాండ్

### ఈ వేసవిలో 90 మిలియన్ యూనిట్ల అంచనా

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధానమైన దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో యేటా కరెంటు వినియోగం పెరుగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్, దాని చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్న భారీ, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, వాణిజ్య, వ్యాపార సముదా యాలు, కుటీర పరిశ్రమలు, హబ్‌లు వంటివి కీలకంగా మారడంతో విద్యుత్ వినియోగం భారీగా జరుగుతోంది. ప్రధానంగా హైదరాబాద్ పరిధిలో ఏటా విద్యుత్తు వినియోగం పెరుగు తుంది. 2023లో సంవత్సర సగటు డిమాండ్ 2917 మెగావాట్ల ఉండగా, 2024లో 3218 మెగావాట్లకు పెరిగింది. వృద్ధి 10.18 శాతంగా నమోదు అయింది. హైదరాబాద్ నగర పరిధిలో 2024 డిసెంబరు నాటికి 62.92 లక్షల కనెక్షన్లు ఉన్నాయి. అంతకు ముందు ఏడాదిలో 60.26 లక్షలు ఉన్నాయి. ఏటా రెండు లక్షలకు పైగా కొత్త కనెక్షన్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్తు వాడకం మార్చి నెల నుంచి పెరుగు తుంది. ఏప్రిల్, మే వరకూ ఈ మూడు నెలలు వార్షిక సగటు వినియోగం కంటే అధికంగా ఉంటుంది. పెరుగుదలలో ఏకంగా గత మార్చి నెలలో 24.52 శాతం, ఏప్రిల్‌లో 19.66, మేలో 13.46 శాతం రికార్డు స్థాయిలో నమో దైంది. జూన్‌లో తగ్గినా జులైలో 12.91 శాతం పెరిగింది.

ఈ నేపథ్యంలో ఎస్పీడీసీఎల్ అప్రమ త్తమైంది. గత రెండు సంవత్సరాల్లో 80 నుంచి 90 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదు కాగా, ఈసారి సెంచరీదాటుతుందని అంటున్నారు. గరిష్ఠ డిమాండ్ 5వేల మెగా వాట్లకు తగ్గట్టుగా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కోట్లాది మంది జీవితాలతో ముడిపడిన శాఖలు గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమం


### ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు రాష్ట్రంలో కోట్లాదిమంది జీవితాలతో ముడిపడి ఉన్నాయని ఈ శాఖల ద్వారా మెరుగైన సేవలు రాష్ట్ర ప్రజలకు అందాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి సీతక్క అన్నారు. బుధవారం సచివాలయంలోని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క కార్యాలయంలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ అంచనాలు, అవసరాలు ప్రతిపాదనలపై చర్చించారు. ఈ ప్రీ బడ్జెట్ సమావేశంలో శాఖలకు సంబంధించిపలు అంశాలను చర్చించారు. జువైనల్ హోమ్స్‌లోని పిల్లల మానసిక పరిపక్వతకు క్రీడలు దోహదం చేస్తాయి, ఇందుకుగాను రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నుంచి స్పోర్ట్స్ కిడ్స్ అందిస్తామని డిప్యూటి సిఎం సంబంధిత అధికారులకు తెలిపారు. స్పోర్ట్స్ కిట్స్ అందజేయాల్సిందిగా క్రీడా ప్రాధికార సంస్థచైర్మన్ శివసేన రెడ్డికి సమావేశం నుంచి సూచించారు. శిశువిహార్‌లో ప్రస్తుతం ఉన్న శిశువుల సంఖ్య వారికి అందుతున్న సౌకర్యాలు, వైద్య సహాయం తదితర అంశాలపై మంత్రులు సమ్మె అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఉన్న మహిళా ప్రాంగణాల పరిస్థితి పైన డిప్యూటి సిఎం, మంత్రి సీతక్క ఆరా తీశారు. ప్రస్తుతం అవి నిరుపయోగంగా ఉన్నట్టు అధికారులు తెలియజేయడంతో వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు డిప్యూటి సిఎం ఆదేశాలు జారీ చేశారు. ట్రాన్స్ జెండర్‌ల సేవలను ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ కూడళ్లలో వినియోగిస్తున్నారు, ఈ ప్రయోగం విజయవంతం అయితే మండల కేంద్రాల్లోనూ ట్రాన్స్ జెండర్‌ల సేవలు వినియోగిస్తామని మంత్రి సీతక్క అభిప్రాయపడ్డారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డిప్యూటి సిఎం స్పెషల్ సెక్రటరి కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారులు: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రూ.2,600 కోట్లతో గ్రామీణ రహదారులు నిర్మిస్తున్నామని మంత్రి సీతక్క వెల్లడించారు. బుధవారం ఎర్రమంజిలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో రూరల్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ సెక్రటరీ లోకేష్ కుమార్, ఈఎన్‌సి కనక రత్నం, చీఫ్ ఇంజనీర్లు, సిఈలు, ఈఈలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 2.60 కోట్ల మంది ప్రజలకు పంచాయతీరాజ్‌శాఖ ప్రాతినిధ్యం వహిస్తుందని, సరైన రహదారి సౌకర్యాలు లేక పోవడమే పల్లెల వెనక బాటుకి కారణమన్నారు. సిఎం ఆదేశాల మేరకు ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీ, అక్కడ నుంచి మండలానికి, జిల్లా కేంద్రానికి రహదారులు నిర్మి స్తున్నాం అన్నారు. రోడ్ల నిర్వాణ కోసం 1600 కోట్లు వెచ్చిస్తున్నామని, 30 మెట్రిక్ టన్నుల వాహనాలు నడిచేలా రోడ్ల సామర్థ్యాన్ని మెరు గుపరచాలన్నారు. అదే రీతిన రూరల్ ఇంజనీర్లు కట్టే నిర్మాణాలు 10 తరాలకు పనికిరావా లన్నారు.

జిల్లా స్థాయిలో రూరల్ ఇంజనీర్లు ప్రతి 15 రోజులకు సమీక్ష నిర్వహించాలన్నారు. పనుల పురోగతి నివేదికలను ప్రతి 15 రోజులకు నివేదించాలని, రూరల్ ఇంజనీర్లు తమ పనిత నాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గుండివాగు బ్రిడ్జి 10 ఎం డ్లుగా పూర్తికాలేదని, దీనివల్ల 40 మంది ప్రజలు వాగు దాటలేక మృత్యువాత పడ్డారన్నారు. రోడ్డు సదుపాయం లేని ఆవాసాలు, గ్రామాలు ఉం డవద్దని, ఆ లక్ష్యంతో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ భాగం పని చేయాలన్నారు.



బుధవారం సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి సీతక్క

# ఫుల్ హ్యాపీ మూవీ 'షష్టిపూర్తి'



రూపేష్ కథానాయకుడిగా మా ఆయి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన సినిమా షష్టిపూర్తి. నట కిరీటి డా.రాజేంద్ర ప్రసాద్, రెండు సార్లు జాతీయ ఉత్తమ నటి పురస్కారం గెలుచుకున్న అర్చన ఇందులో ప్రధాన తారాగణం. క్లాసిక్ ఫిల్మ్ లేడీస్ ట్రైలర్ విడుదలైన 38 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్షా సింగ్ ఇందులో రూపేష్ సరసన కథానాయికగా నటించారు. పవన్ ప్రభ దర్శకుడు. రూపేష్ చౌదరి నిర్మాత. ఈ చిత్ర గ్లింప్స్‌ని హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో టీమ్ విడుదల చేసింది. ఈ సందర్భంగా నట కిరీటీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, షష్టిపూర్తి ఈ అదృష్టం నా ఒక్కడికేనా.. లేదంటే ఇంకెవరికైనా ఉందా? మీడియా వాళ్లని మీడియా మిత్రులు అని అనను. దాదాపు వారు కూడా నాతో పాటు 40, 30 సంవత్సరాలుగా ట్రావెల్ చేస్తున్నారు. అందుకే మీడియా సోదరులు అని అంటాను. వారంతా నాపై చూపిస్తున్న ప్రేమ చూస్తుంటే.. ఆ భగవంతుడు నాకిచ్చిన అదృష్టం అని అనుకుంటాను. దేవుళ్లందరికీ పాద నమస్కారాలు అని అన్నారు. నటి అర్చన మాట్లాడుతూ, చాలా చాలా గ్యాప్ తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. మా ఆయి ప్రొడక్షన్ ప్రొడ్యూసర్ రూపేష్ చౌదరి మరియు డైరెక్టర్ పవన్ ప్రభ వీళ్లిద్దరూ కలిసి నాకు ఈ సినిమా ప్రపోజ్ చేసినప్పుడు.. సినిమా పేరు ఏంటి? అని అడిగాను. 'షష్టిపూర్తి' అని అన్నారు. నేను ఎవరితో యాక్ట్ చేయబోతున్నాను అని అడిగాను. వన్ ఆఫ్ ద వెరీ వెరీ ఇంపార్టెంట్ యాక్టర్ ఇన్ ఇండియన్ సినిమా అని చెప్పాలి.. రాజేంద్ర ప్రసాద్ గారి గురించి. రాజేంద్ర ప్రసాద్ చేసినటువంటి తమిళ సినిమాలు హీరోగా మీరెవరు చూసి ఉండరు బహుశా. నాకు ఇంత గొప్ప వెల్‌కమ్ ఇచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్యూ అని అన్నారు. హీరో రూపేష్ మాట్లాడుతూ, షష్టిపూర్తి నా మొదటి సినిమా. ఈ సినిమా గురించి ఇక్కడున్న అందరూ చెప్పారు. 'షష్టిపూర్తి' సినిమాను అందరూ ఆదరిస్తారని, అందరి ఆశీస్సులు మాకు ఉంటాయని కోరుకుంటున్నాను.. థ్యాంక్యూ అని తెలిపారు. చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ, నేను చాలా మందికి థ్యాంక్స్ కార్డు చెప్పాలి. నాకు ఇంతమంచి సాంకేతిక నిపుణులను ఇచ్చిన నిర్మాత రూపేష్‌కి థ్యాంక్యూ. ఐ లవ్ యు ఫరెవర్. నా సెకండ్ థ్యాంక్స్.. రాజేంద్రప్రసాద్‌కి, అర్చనమ్మకి. ఎందుకంటే, ఈ సినిమాలో వారు పవర్ ప్యాక్‌డ్ పెర్ఫార్మెన్స్‌తో సినిమాను ఎక్కడికో తీసుకెళ్లారు. స్క్రీన్ మీద వాళ్లని చూస్తున్నంతసేపు.. రెప్ప కూడా వేయలేరు. నేను ప్రామిస్ చేసి చెబుతున్నాను అన్నారు. గీత రచయిత చైతన్య ప్రసాద్ మాట్లాడుతూ, కొన్ని సినిమాలు కొందరి జీవితానికి ప్రత్యేకంగా నిలిచిపోతాయి. అలా నాకు 'ఆ నలుగురు'.. ఇప్పుడు 'షష్టిపూర్తి' సినిమా. ఉదయ్ నందనవనం అనే దర్శకుడు ఈ యూనిట్ స్నేహితుడు. నాకు కూడా అతను స్నేహితుడు. ఈ సినిమా ప్రారంభం అవకముందే ఆయన కాల్ చేసి.. పాటల గురించి మాట్లాడడానికి రమ్మంటే వాళ్ల ఆఫీస్‌కి వెళ్లాను. నాకు అప్పటికే పవన్‌తో పరిచయం ఉంది. రూపేష్ కూడా అప్పుడే పరిచయం అయ్యాడు. సినిమా పేరు 'షష్టిపూర్తి'. ఇళయరాజాగారు సంగీతం అందిస్తున్నారు. మీరు టైటిల్ సాంగ్ రాయాలని చెప్పారు. హీరోకి, దర్శకుడికి, నిర్మాతకి ఇదే మొదటి సినిమా. వీళ్లేమో ఇళయరాజా పేరు చెబుతు న్నారు. ఇది అయ్యే పని కాదులే అని అనుమానించా అన్నారు.

# 12న 'డాకు మహారాజ్' విడుదల

వైవిధ్యభరితమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ, వరుస భారీ విజయాలతో దూసుకు పోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, ఈ సంక్రాంతికి మరో వైవిధ్యభరితమైన చిత్రం డాకు మహారాజ్‌తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డాకు మహారాజ్ చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. విడుదల తేదీ దగ్గర పడటంతో ప్రచార కార్యక్రమాలలో మరింత జోరు పెంచిన చిత్ర బృందం, తాజాగా పాత్రికేయుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో నిర్మాత సూర్యదేవర నాగవంశీ, దర్శకుడు బాబీ కొల్లి, కథానాయికలు ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ పాల్గొని పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, జనవరి 9న అనంతపురంలో భారీ ప్రీ ఈలీజ్ ఈవెంట్‌ని ప్లాన్ చేశాం. డాకు మహారాజ్ సినిమాని తెలుగునాట కావాల్సినన్ని థియేటర్లలో భారీగా విడుదల చేస్తున్నాం. యూఎస్‌లో కూడా భారీ స్థాయిలోనే విడుదల ఉంటుంది. అక్కడ బుకింగ్స్ బాగున్నాయి. తెలుగుతో పాటు తమిళ్ లోనూ జనవరి 12న విడుదలవుతోంది. డాకు మహారాజ్‌తో ఈ సంక్రాంతికి ఘన విజయం సాధిస్తామనే నమ్మకం ఉంది. సినిమాలో యాక్షన్ సన్నివేశాలు బాగుంటాయి. ఈ సినిమా నేను చూసి నమ్మకంగా చెబుతున్నాను. డాకు మహారాజ్ చిత్రం అసలు నిరాశ పరచదు. బాలకృష్ణ కెరీర్‌లో గుర్తుండిపోయే సినిమాల్లో ఒకటిగా నిలుస్తుంది అన్నారు. దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ, మొదటి నుంచి బాలకృష్ణ గారిని కొత్తగా చూపించాలనే ఉద్దేశంతో, ప్రతి విషయంలో వైవిధ్యం చూపిస్తూ ఎంతో జాగ్రత్తగా ఈ సినిమాని రూపొందించాం. ప్రచార చిత్రాలకు బాలకృష్ణ అభిమానులు, ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. దాంతో సినిమా విజయం పట్ల మాకు మరింత నమ్మకం పెరిగింది. అలాగే డాకు మహారాజ్ చిత్రం రాబోయేరోజుల్లో పలు సినిమాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని బలంగా నమ్ముతున్నాను. బాలకృష్ణ అభిమానులకు ఒక మెమరబుల్ ఫిల్మ్ ఇవ్వాలనేది నాగవంశీ డ్రీమ్. అందుకు తగ్గట్టుగానే సరికొత్తగా ఉండేలా, ఒక మంచి సినిమాని తీశాము. ఇందులో ఐదుయాక్షన్ సీక్వెన్స్‌లు ఉంటాయి. ప్రతి సీక్వెన్స్ అభిమానులకు ఎంతో హై ఇస్తుంది. యాక్షన్‌తో పాటు మంచి వినోదం, హత్తుకునే భావోద్వేగాలతో కుటుంబ ప్రేక్షకులు మెచ్చేలా ఈసినిమా ఉంటుంది అన్నారు. కథానాయిక ప్రగ్యా జైస్వాల్ మాట్లాడుతూ, ఈరోజు నాకు చాలా చాలా సంతోషంగా ఉంది. ట్రైలర్‌కు ఇంతటి అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మీరు మా సినిమాపై చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న థియేటర్లలో విడుదలవుతున్న ఈ సినిమాని మీకు ఎప్పుడెప్పుడు చూపిస్తామా అని ఎంతగానో ఎదురు చూస్తున్నాం.



# 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' బర్త్ డే పీక్

రాకింగ్ స్టార్ యష్.. కె.జి.యఫ్ ఫ్రాంచైజీ చిత్రాలతో గ్లోబల్ రేంజ్ స్టార్ డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయకుడు. బుధవారం (జనవరి 8న) యష్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, సినీ ప్రేక్షకులకు ఆయన లేటెస్ట్ సెన్సేషనల్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' నుంచి 'బర్త్ డే పీక్' అంటూ గ్లింప్స్ రూపంలో ట్రీట్‌ను విడుదల చేశారు. ఈ వీడియోను గమనిస్తే యష్ స్టైలిష్ లుక్‌తో కనిపిస్తున్నారు. రొటీన్‌కు భిన్నంగా బోల్డ్ కంటెంట్‌తో



సినిమా కథను వెండితెరపై ఆవిష్కరించే విధానంలో హద్దులను చెరిపేసేలా బర్త్ డే పీక్ ఉంది. యష్ గడ్డంతో పెడోరా, సూట్ డ్రెస్ వేసుకుని సిగార్ కాలుస్తూ స్టైలిష్‌గా కనిపిస్తూ క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వటాన్ని, క్లబ్‌లోని ప్రతీ ఒక్కరి దృష్టిని యష్ ఆకర్షించటాన్ని గమనించవచ్చు. ఆయన క్లబ్‌లోకి ఎంట్రీ ఇస్తున్న తీరు వావ్ అనేలా మరో డిఫ రెంట్ అవతార్‌లో రాకింగ్ స్టార్ మెప్పించటం ఖాయంగా అనిపిస్తోంది. బోల్డ్‌గా, రెచ్చగొట్టే మూమెంట్స్‌తో నిండిన ఈ గ్లింప్స్ ప్రేక్షకులను మత్తుతో కూడిన ఆకర్షణీయ మైన, హద్దులు దాటిన ప్రపంచంలోకి ఆహ్వానిస్తుంది. సినిమా ఓ డిఫ రెంట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌నిస్తుందనటంలో సందేహం లేదు. టాక్సిక్ సినిమా గురించి, రాకింగ్ స్టార్ యష్ గురించి డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ మాట్లాడుతూ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' సినిమా రొటీన్‌కు భిన్నంగా తెరకెక్కించిన సినిమా. గ్లింప్స్ చూస్తుంటేనే మనలో తెలియని ఓ డిఫరెంట్ ఫీలింగ్ కలుగుతుంది.

# పుష్ప-2 ది రూల్ రీలోడెడ్ వెర్షన్

ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్ప రాజ్ రూల్ సరికొత్తఅధ్యాయం.. మరో చరిత్రను సృష్టించిన సంగతి తెలిసిందే. కేవలం 32 రోజుల్లోనే భారతీయసినీ చరిత్రలోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా, ఇండియన్ నంబర్‌వన్ ఫిల్మ్‌గా పుష్ప2 దిరూల్ నిలిచిన సంగతి తెలిసిందే. అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం, భారతీయులు గర్వించదగ్గ చిత్రం బాహుబలి2 వసూళ్లను పుష్ప2 అధిగమించిన విషయం తెలిసిందే. ఇక పుష్ప2 ది రూల్ మరోసారి ఇండియా వైడ్‌గా హాట్ టాపిక్‌గా మారింది. జనవరి 11 నుంచి పుష్ప2 రీ లోడెడ్ వెర్షన్.. పుష్ప2కు మరో ఇరవై నిమిషాల పవర్‌ఫుల్ ఫుటేజ్‌ను యాడ్ చేస్తున్నారు. ది వైల్డ్‌ఫైర్ మరింత ఎక్స్‌ట్రా ఫైరీగా మారబోతుంది. ఈ విషయాన్ని అధికారికంగా మంగళవారం ప్రకటించారు మేకర్స్. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల కలయికలో రూపొందిన పుష్ప2 ది రూల్..ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీ రిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్స్ నుంచే సన్సేషనల్ బ్లాకబస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలిరోజు నుంచే 32రోజు వరకు వసూళ్లలో



వరుసగాఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన తాజాగా ఈ చిత్రం కేవలం 32 రోజుల్లో 1831 కోట్లు వసూలు చేసి ఇండియా చరిత్రలో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. ఒక రికార్డు ప్రకటించేలోపే మరో కొత్త రికార్డును పుష్ప2 సాధించి రికార్డుల సాధించడంలో కూడా ఓ రికార్డును క్రియేట్ చేసింది. ఈ చిత్రం యావత్ భారతీయ సినీ పరిశ్రమను సంభ్రమశ్చర్యాలకు గురి చేస్తుంది. రష్మిక మందన్నా నాయికగా నటించిన ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ అద్భుతమైన బాణీలను అందించాడు. కూబా ఫోటోగ్రఫీ సినిమాకు వన్నెతెచ్చింది. ఈచిత్రం సాధించిన, సాధిస్తున్న వసూళ్లతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇండియా నంబర్‌వన్ హీరోగా అందరూ కొనియాడుతున్నారు. దర్శకుడు సుకుమార్ కూడా భారతదేశం గర్వించదగ్గ దర్శకుడిగా టాప్ పొజిషన్‌లో ఉన్నాడు.

# 'స్పై థ్రిల్లర్ జి2'లో వామికా గబ్బి

అడివి శేష్ హై ఆక్టేన్ స్పై థ్రిల్లర్ బి2తో అలరించబోతు న్నారు. ఇది పాత్‌బ్రేకింగ్ హిట్ గూడచారికి సీక్వెల్. బి2 ఇప్పటి వరకు అడివి శేష్ అత్యంత ప్రతిష్టాత్మకమైన హైబడ్జెట్ చిత్రం మాత్రమే కాకుండా ఇండియన్ స్పై థ్రిల్లర్ ల్యాండ్‌స్కేప్‌లో మోస్ట్ ఇంపార్టెంట్ ప్రాజెక్ట్‌లలో ఒకటి. వినయ్ కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం స్పై థ్రిల్లర్ ఒక సినిమాటిక్ మాస్టర్ పీస్ అవుతుందని హామీ ఇచ్చింది. ఈ ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా యాక్షన్ ఫ్రాంచైజీలో ఇమ్రాన్ హష్మీతో పాటు వామికా గబ్బి చేరారు. ఈ పవర్‌హౌస్ తారాగణంతో, బి2 ట్రూ పాన్‌ఇండియా మూవీ రూపొందుతోంది. వామికా, అడివి శేష్ సరసన లీడ్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర స్పై ప్రపంచానికి ఫ్రెష్ డైనమిక్ లేయర్‌ని యాడ్ చేస్తోంది. ఇటీవల అడివి శేష్‌తో యూరోపియన్ షూటింగ్ షెడ్యూల్‌ను ముగించిన వామికా ఈ చిత్రం గురించి ఉత్సాహంగా ఉన్నారు. "బి2 అద్భుతమైన ప్రయాణంలో భాగం కావడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. మొదటి చిత్రం చెప్పుకోదగ్గ బెంచ్‌మార్క్‌ని సెట్ చేసింది, ఈ ప్రపంచంలోకి అడుగు పెట్టడం ఆనందంగా, సవాలుగా ఉంటుంది. ప్రతిభావంతులైన తారాగణం, టీంతో కలిసి పనిచేయడం నాకు స్ఫూర్తినిస్తుంది అన్నారు. అడివి శేష్, వామికా గబ్బి, ఇమ్రాన్ హష్మీతో పాటు మురళీ శర్మ, సుప్రియా యార్లగడ్డ, మధు షాలిని కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ యాక్షన్, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ డ్రామాతో సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ప్రామిస్ చేస్తోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై టి జి విశ్వ ప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మించిన జి 2 తెలుగు, హిందీ, తమిళం, కన్నడ మలయాళం పాన్‌ఇండియన్ విడుదల కానుంది. పవర్‌హౌస్ తారా గణం, స్పై థ్రిల్లర్ స్టయిల్‌ని రీడిఫైన్ చేయనున్న బి2 నిస్సందేహంగా అత్యంత ఎదురు చూస్తున్న చిత్రాలలో ఒకటి. బి2 త్వరలో పెద్ద స్క్రీన్స్‌కి రావడానికి సిద్ధమవుమవుతోంది.






# 'సంక్రాంతికి వస్తున్నాం'లో నాది డిఫరెంట్ క్యారెక్టర్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ విలేకరుల సమావేశంలో విశేషాల్ని పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్ట్‌లో ఎలా వచ్చారు? ఈ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

సుడల్ వెబ్ సిరిస్ షూటింగ్‌లో వున్నప్పుడు డైరెక్టర్ అనిల్ రావిపూడి గారి నుంచి కాల్ వచ్చింది. ఓ క్యారెక్టర్‌కి లుక్ టెస్ట్ చేయాలని అన్నారు. నేను చాలా సర్ ప్రైజ్ అయ్యాను. ఆయన సినిమాలన్నీ చూశాను. ఇందులో నా క్యారెక్టర్‌కి ఒక యాస వుంది. ఆ యాసతో పాటు ఆ లుక్ టెస్ట్ కోసం హైదరాబాద్ వచ్చాను. ఓ డైలాగ్ ఇచ్చారు. రెండు లైన్స్ చెప్పగానే చాలని చెప్పి స్క్రిప్ట్‌ని నరేట్ చేశారు. నరేషన్‌లో పడిపడి నవ్వుకున్నాను. నా కెరీర్‌లో ఇంత ఎంజాయ్ చేసి విన్న స్క్రిప్ట్ ఇదే. భాగ్యం క్యారెక్టర్ కోసం చాలా వెదికారు. ఆ పాత్ర నాకు దక్కడం ఆనందంగా వుంది. ఇప్పటివరకూ చాలా సినిమాలు చేశాను. సంక్రాంతికి వస్తున్నాం నాకు చాలా స్పెషల్. గోదారి గట్టు పాట అందరికీ రీచ్ అయ్యింది. నేను ఎయిర్ పోర్ట్ లో కనిపిస్తే ప్రతి ఒక్కరూ నాతో ఫోటో తీసుకుంటున్నారు. అది ఆ పాటకి వచ్చిన రీచ్. ఆ సాంగ్ ఒక వైల్డ్ ఫైర్ లా పాకింది. తెలుగులో నాకు ఇప్పటివరకూ సరైన డ్యూయెట్ సాంగ్ పడలేదు. ఆ లోటు గోదారి గట్టు పాటతో తీరింది. వెంకటేష్ గారు లాంటి బిగ్ హీరోతో ఇంత అద్భుతమైన సాంగ్ చేయడం అది ఇంత వైరల్ హిట్ కావడం ఆనందంగా వుంది. అలాగే సినిమాలో పాటన్నీ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. పాటలు హిట్ అయితే సగం పాసైపోయినట్లే. ట్రైలర్ ఆ అంచనాలని మరింతగా పెంచింది. ఇది అందరూ ఎంజాయ్ చేసే సినిమా.

**వెంకటేష్‌తో యాక్ట్ చేయడం ఎలా అనిపించింది?**

బిగినింగ్ లో చాలా భయం వేసింది. ఎందుకంటే భాగ్యం.. మామూలు క్యారెక్టర్ కాదు. కత్తిమీద సాములాంటి క్యారెక్టర్. కొంచెం బ్యాలెన్స్ తప్పినా కష్టమే. ఇంతకుముందు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. ఆడియన్స్ చుస్తున్నప్పుడు జాలి పుట్టే క్యారెక్టర్. చాలా క్రూసియాల్ రోల్. కాస్త శ్రుతిమించిన ఓవర్ డోస్ అయిపోతుంది. భాగ్యం పాత్రని అర్థం చేసుకోవడానికి నాకు పదిరోజులు పట్టింది. వెంకీ ఎమోషన్స్ అన్నీ నేచురల్‌గా వుంటాయి. ఆయన టైమింగ్ అద్భుతం. ఆయనతో కలిసి యాక్ట్ చేయడం మామూలు విషయం కాదు. అయితే ఆయన చాలా ఎంకరేజ్ చేసేవారు. భాగ్యం క్యారెక్టర్‌లో అదరగొడుతున్నావ్ అని మెచ్చుకునే వారు. కానీ డైలాగులు ఇచ్చేటప్పుడు టెన్షన్ వచ్చేసేది. చేతులు వణికేవి. ఒకసారి ఫీవర్ కూడా వచ్చింది(నవ్వుతూ). వెంకీ, అనిల్ సపోర్ట్ మర్చిపోలేను. వెంకీ చాలా పాజిటివ్‌గా వుంటారు. వండర్ ఫుల్ పర్సన్. భాగ్యం లాంటి క్యారెక్టర్ ఐదారేళ్ళుగా తెలుగు సినిమాల్లో చూడలేదు. చాలా ఫ్రెష్ రోల్. ఇలాంటి ఫ్యామిలీ ఫీల్ గుడ్ సినిమా వచ్చి చాలా రోజులైయింది. అందరూ కనెక్ట్ చేసుకునే సినిమా ఇది. అనిల్ చాలా క్రియేటివ్‌గా ఈ కథని చెప్పారు.

**మీనాక్షిచౌదరితో యాక్ట్ చేయడం గురించి?**

మీనాక్షి చాలా సింపుల్. తనకి నాకు దగ్గర పోలికలు. డాక్టర్ చదువుకుంది. కష్టపడి పైకి వచ్చింది. తను చాలా స్వీట్. తనకి నాకు మంచి ఫ్రెండ్షిప్ ఏర్పడింది. మీను సాంగ్‌లో తప్పితే.. వెంకటేష్ నేను మీనాక్షి ముగ్గురూ సినిమా అంతా ట్రావెల్ అవుతాం. మా ముగ్గురిని చూడాల్సిందే. ఇందులో వెంకీది మా ఇద్దరి మధ్య నలిగిపోయే క్యారెక్టర్.

**దిల్ రాజు నిర్మాణంలో చేయడం ఎలా అనిపించింది?**


దిల్ రాజు, శిరీష్‌బ్యానర్‌లో వర్క్ చేయడం నైస్ ఎక్స్‌పీరియన్స్.

**మీ కథల ఎంపిక ఎలా వుంటుంది?** సినిమాలో చేసే అవకాశం అందరికీ రాదు. అదొక అదృష్టం. భిన్నమైన కథలు చెప్పడానికి సినిమా గొప్ప వేదిక. నా వరకూ డిఫరెంట్ రోల్స్ చేయడానికి ఇష్టపడతాను.




# 'నాగబంధం' ప్రీ లుక్ రిలీజ్

పాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా ప్రతిష్టాత్మకమైన, లార్జ్ లెవల్ ప్రాజెక్ట్ నాగబంధంతో తన క్రాఫ్ట్‌ని ఎలివేట్ చేస్తున్నారు. అభిషేక్ దర్శకత్వం వహించడమే కాకుండా కథ, స్క్రీన్‌ప్లేకు తన క్రియేటివ్ టచ్‌ని అందించారు, ఇది ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ అనుభవాన్ని అందిస్తుంది. అభిషేక్ పిక్చర్స్‌తో కలిసి ఎన్ఐకె స్టూడియోస్‌పై కిషోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంలో యాక్షన్ మూవీ పెదకాపుతో ఆకట్టుకున్న విరాట్ కర్ణ లీడ్ రోల్ పోషిస్తున్నాడు. ఈ చిత్రం తారక్ సినిమాస్ సహ నిర్మాణంలో లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా ఈ హై బడ్జెట్ ప్రాజెక్ట్‌ను సగర్వంగా ప్రజెంట్ చేస్తున్నారు. మేకర్స్ ప్రీలుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, హీరో పురాతన ఆలయం పెద్ద తలుపు ముందు నిలబడి ఉన్నట్లు కనిపిస్తుంది. తలుపు కొద్దిగా తెరుచుకున్నందున, లోపల నుండి కాంతి ప్రసరిస్తుంది, ప్రాజెక్ట్ గొప్పతనాన్ని సూచిస్తుంది. సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 13న రుద్రను పరిచయం చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. నాగబంధంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తున్నారు. జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, బి.ఎస్. అవినాష్ ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుండి ప్రేరణ పొంది, ఆధ్యాత్మిక సాహసోపేతమైన ఇతివృత్తాలతో అభిషేక్ నామా గ్రిప్పింగ్ స్క్రిప్ట్‌ను రాశారు. ఈ పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టిసారించి, భారత దేశంలోని 108 విష్ణు దేవాలయాల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధం అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు. సినిమా ఇంట్రో వీడియో ఇప్పటికే ప్రేక్షకులను ఆశ్చర్య పరిచింది, మంత్రముగ్దులను చేసే ప్రపంచంలోని గ్లింప్స్ అందిస్తుంది. కెజిఎఫ్ ఫేం అవినాష్ అఘోరా పాత్రలో నటిస్తున్నాడు. గొప్ప విజన్‌తో, నాగబంధం అసాధారణమైన నిర్మాణ విలువలు, అత్యాధునిక విఎఫ్ఎక్స్ హై ఆక్టేన్ అద్వంచరకి ప్రామిస్ చేస్తోంది. ఈ చిత్రానికి సౌందర్ రాజన్ ఎస్ డీవోపీగా పని చేస్తున్నారు, అభే సంగీత దర్శకుడు. కళ్యాణ్ చక్రవర్తి డైలాగ్స్ రాయగా, సంతోష్ కామిరెడ్డి ఎడిటర్. అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైనర్. 100 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న నాగబంధం 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా విడుదలకు సిద్ధంగా వుంది. తారాగణం: విరాట్ కర్ణ, నభా నటేష్, ఈశ్వర్య మీనన్, జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ, బి.ఎస్. అవినాష్ సాంకేతిక సిబ్బంది:బ్యానర్: ఎన్ఐకె స్టూడియోస్ అభిషేక్ పిక్చర్స్, సమర్పణ: లక్ష్మి ఐరా, దేవాన్ష్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: అభిషేక్ నామా, నిర్మాత: కిషోర్ అన్నపురెడ్డి సహ నిర్మాత: తారక్ సినిమాస్.



# అంధత్వం దాటి ఉద్యోగాలు సాధించి..

అన్నీ సవ్యంగా ఉన్నా.. భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంది అనేవారే ఎక్కువ! కానీ వీళ్లు.. చూపులేదు. అయినా ఎదగాలని సంకల్పించుకున్నారు. కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలను సంపాదించడమే కాదు ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతున్నారు.

**జ్వరం జీవితాన్ని మార్చింది: సంధ్య ........**

ఈమెది హైదరాబాద్ తండ్రి పదకొండేళ్లకే చనిపోయారు. తల్లి రైల్వేశాఖలో ట్రాక్మన్, ఇంటర్ వరకూ సంధ్య మామూలు అమ్మాయే తరవాతే బ్రెయిన్ ఫీవర్ రావడంతో కోమాలోకి వెళ్లారు. మూన్నెళ్లు ఆసుపత్రికే పరిమితమయ్యారు. ఆరోగ్యం కుదుట



పడినా కంటిచూపును కోల్పోయారు. అనుకోని అంధకారం ఆమెను కుంగ దీసింది. ఆ సమయంలో తోటివిద్యార్థి రాజు ఆమెలో ధైర్యం నింపారు. తరవాత జీవిత భాగస్వామిగా తోడు నిలిచారు. ఆయన ప్రోత్సాహంతో దూరవిద్యలో డిగ్రీ, ఓయూ నుంచి ఎంఏ తెలుగు పూర్తిచేశారు. గత ఫిబ్రవరిలో తెలంగాణ హైకోర్టులో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు. దాంతోపాటు గురుకుల డీఎల్ (డిగ్రీ లెక్చరర్) పరీక్ష రాసి ఉద్యోగాన్ని సాధించారు. దీంతో హైకోర్టులో ఉద్యోగానికి రాజీనామా చేసి మహబూబ్‌నగర్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో తెలుగు అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. ఇవేకాదు, గ్రూప్4 సాధించి, జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. సంధ్యకి ఇద్దరమ్మాయిలు. చూపు కోల్పోయాక ఇంకేం చేయలేననుకున్నా కానీ పట్టుదల ఉంటే ఏదైనా సాధించొచ్చు. ఉద్యోగం సంపాదించాక సమాజంలో ఎంతో గౌరవాన్ని పొందుతున్నా అంటారు సంధ్య.

**ఒకరికొకరు తోడుగా..: జి. వరలక్ష్మి**



వరలక్ష్మి ది మహబూబ్‌నగర్ జిల్లాలోని ఉంద్యాల. ఆమెకు పుట్టుకతోనే చూపులేదు. మొదట్నుంచీ అంధుల పాఠశాలలో చదువుకున్నారు. ఉస్మానియా మహిళా కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. తన కాళ్లపై తాను నిలబడాలన్నది వరలక్ష్మి ధ్యేయం. రోజుకు 10 గంటల చొప్పున డీఎస్సీకి సిద్ధమయ్యారు. గత ఏడాది స్పెషల్ డీఎస్సీ రాసి, తొలి ప్రయత్నంలోనే కొలువు సాధించారు. ప్రస్తుతం మహబూబ్ నగర్ జిల్లాలోని సూరారంలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. ఈమెది ప్రేమ వివాహం. భర్త రవీందర్కి చూపులేదు. ఆయన పరిగిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ పనిచేస్తున్నారు. సహాధ్యాయులైన వీళ్లు ఒకరికొకరు తోడుగా నిలిచారు. ప్రోత్సహించుకుంటూ ఉద్యోగాల్లో రాణిస్తున్నారు.

**ఆన్‌లైన్‌లో చదివి....: ఈడిగి అనిత**



ఈమెది నారాయణపేట జిల్లాలోని మల్రెడ్డిపల్లి, ఐదేళ్లప్పుడు అనిత కంటికేదో సమస్య వచ్చింది. దాంతో చూపు తగ్గుతూ వచ్చింది. ఎన్ని ఆసుపత్రులకు తిరిగినా ప్రయోజనం లేదు. చివరకు చూపు దూరమైంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మహబూబ్‌నగర్లోని అంధుల ఆశ్రమ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఆపై హైదరాబాద్లో డీఎడ్, డిగ్రీ, ఆంధ్రా యూనివర్సిటీలో పొలిటికల్. సైన్స్లో ఎంఏ చేశారు. 2020లో నారాయణపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా చేరారు. తర్వాత మహబూబ్‌పగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీపై వచ్చారు. అక్కడ విధులు నిర్వర్తిస్తూనే ఉపాధ్యాయ కొలువు కోసం సిద్ధమయ్యారు. గతఏడాది డీఎస్సీ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి ప్రస్తుతం నారాయణపేట జిల్లాకేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్నారు. 'ఉపాధ్యాయురాలిని కావాలన్నది చిన్నప్పటి కల. చూపు కోల్పోయినా దాన్ని సాకారం చేసుకున్నందుకు ఆనందంగా ఉందంటారు అనిత.

## తిరుప్పావై

### 25వ పాశురము



ఒరుత్తి మగనాయ్ ప్పిఅన్దు
ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తువళర
తరిక్కిలానాగి త్తాన్ తీంగు నిన్లైన్ద
కరుత్తై ప్పిళైప్పిత్తు కఞ్జన్
వయిత్తిల్
నెరుప్పెన్న నిన్ద నెడుమాలే! ఉన్నై
అరుత్తిత్తువన్దోమ్ పజై
తరుతియాకిల్,
తిరుత్తక్క శెల్వముమ్ శేవకముమ్
యాంబాడి
వరుత్తముమ్ తారు మకిళ్ న్దేలో
రెమ్బావాయ్.

కృష్ణుడు దేవకి కుమారుడై పుట్టి అదేరాత్రి యశో దకు బిడ్డడై పెరిగినాడు. కంసుడు చెడు ఆలోచనతో నీకు కీడు తలపెట్టగా అతని ఆలోచనను వ్యర్థము చేసి, నిన్ను ఆశ్రయించిన వానికి మేలుచేయువాడా నిన్ను కోరటానికి వచ్చాను. ఖిపరఖి యను వాయిద్యమును మాకు ఇమ్ము. లక్ష్మీ దేవికి పొందిన ఐశ్వర్యము, చరిత్ర పాటలుగా గానము చేసి శ్రమను తీర్చుకొని ఆనందిస్తున్నాము.

ఫలం: "సత్ సంతాన ప్రాప్తి"

## ఫ్యాషన్ ఫ్యాషన్

# బ్లౌజుకి త్రీడీ పూలందం..








జడ లేదా ముడిలో ఒదిగే పువ్వులు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తాయన్నది తెలిసిందే. అందుకే ఆ పూల డిజైన్లను దుస్తులమీదకీ తెచ్చేస్తుంటారు డిజైనర్లు. పెయింటింగుల్లోనూ ఎంబ్రాయిడరీలోనూ పూలను చొప్పిస్తుంటారు. అక్కడికీ చాలదనుకున్నారేమో.. ఆ పూలకు 3డీ ఎఫెక్ట్‌ను జోడించి మరీ బ్లౌజుల్ని డిజైన్ చేస్తున్నారిప్పుడు. సుతిమెత్తగా ఉండే నెట్, జార్జెట్, నైలాన్ ఫ్యాబ్రిక్కులతో గులాబీ, తామర, లిల్లీ వంటి పూలను తయారుచేసి బ్లవుజులమీదా చేతులపైనా ప్రత్యేకంగా అటాచ్ చేస్తున్నారు. దాంతో రిసెప్షన్ వేడుకలకు ఆధునికంగా తయారవ్వాలనుకునే పెళ్లికూతుళ్లు ఈ త్రీడీ ఎంబ్రాయిడరీ పూల జాకెట్ల అందానికి ముగ్దులై మనసు పారేసుకుంటున్నారు. మరి మీకూ నచ్చాయా?









## రంగవల్లి






- దీప్తి
చైతన్య హిల్స్ హైదరాబాద్

18 చుక్కలు
6 వరుగులు
6 వరకు





17 చుక్కలు
3 వరసలు
ఇటు అటు వదిలి
3 వరకు

- స్వాతి
మనికొండ, హైదరాబాద్

**ముగ్గులకు ఆహ్వానం**

**మా చిరునామా** : ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
e mail
cheli@vaartha.com

# వివేకం కల్పించి ధైర్యం నింపండి..

## వ్యథ



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయి ప్రవర్తనలో అనూహ్య మార్పులు వచ్చాయి. ఉన్నత లక్ష్యాన్ని విస్మరించి విచిత్రంగా ప్రవర్తిస్తోంది. ఐఐటిలో సీటు సాధించాలన్న పట్టుదల గాలికి బదిలేసింది. చదువంటే భయపడుతున్నది. ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తే ఆత్మహత్య చేసుకుంటానంటోంది. కాలేజీ హాస్టల్ నుంచి వచ్చేసి, ఇంట్లో తన గదికే పరిమితమయ్యింది. నిద్ర ఆహారాలకు దూరమయ్యింది. రెండుసార్లు ఎడమ చేతి మణికట్టు వద్ద బ్లేడుతో కోసుకుని ఆత్మహత్యా ప్రయత్నం చేసింది. మా పెద్దబ్బాయి ఐఐటిలో చదివి అమెరికాలో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్నవాడు ఐఐఎంలో ఎంబిఎ పూర్తి చేసి బెంగళూరులో ఓ కంపెనీలో మేనేజర్‌గా ఉన్నారు. తన అన్నలు ఇద్దరి లాగే తానూ ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో ఇంటర్‌లో ఎంపిసి గ్రూపు తీసుకున్నది. మంచి కళాశాల అయితే అనుకున్న లక్ష్యం సాధించవచ్చని హైదరాబాద్‌లోని పేరున్న కాలేజి ఎంచుకున్నది. తన స్నేహితురాళ్ళు కొందరు అక్కడే చదువుతున్నారు. మొదటి ఏడాది అన్ని సబ్జెక్టులు పాస్ అయినప్పటికి మొత్తం కలిపి 80 శాతం మార్కులు వచ్చాయి. తన స్నేహితురాళ్లు ఇద్దరికి 90 శాతం మార్కులు వచ్చాయి. మరి కొందరికి 95శాతం, అంతకుపైగా వచ్చాయి. దీనితో మా అమ్మాయిలో భయం ఆత్మన్యూనతా భావం తలెత్తింది. తనకు ఐఐటిలో సీటు వచ్చే అవకాశం ఉండదన్న ప్రతికూల భావం బలపడింది. దీనితో కొంత నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ వచ్చింది. రాను రాను మార్కులు తగ్గడంతో వీక్లి టెస్టులు అంటేనే ఒంట్లో వణుకు ప్రారంభం అయ్యింది. నెల క్రితం తన రూములో ఒంటరిగా ఉన్నప్పుడు బ్లేడుతో మణికట్టు వద్ద కోసుకుని కళ్ళు తిరిగి పడిపోయింది. తరువాత గదిలోకి వచ్చిన స్నేహితురాలు వార్డెన్‌కు చెప్పి చికిత్స చేయించింది. ప్రిన్సిపాల్ మా అమ్మాయి పరిస్థితిని గమనించి కౌన్సెలింగ్ చేయిస్తే మంచిదని మాకు సలహా చెప్పారు. అయితే మేము ఎంత చెప్పినా వినకుండా ఇంటికి వచ్చేసింది. వారం క్రితం మరొక సారి బ్లేడుతో కోసుకున్నది ఈ దశలో ఆమెకు ధైర్యం కలిగించి కాలేజీకి పంపే మార్గం చెప్పండి. - ఒక సోదరి, కడప



**జవాబు :** అమ్మా మీ అమ్మాయి బాగా భయపడి డిమోటివేట్ (తిరోగమనం) అయ్యింది. సహజంగా ఉన్నత లక్ష్యాలు ఉన్నవారిలో ప్రేరణలోపాటు అంతర్లీనంగా భయం కూడ ఉంటుంది. కొంతమంది స్వయం ప్రేరణతో భయాన్ని జయించి ముందుకు వెళతాయి. మరికొద్ది మంది అనవసర భయాలను పెంచుకుని ఒత్తిడికి గురవుతుంటారు. పోటీ ఎదురయినపుడు, నెగ్గేందుకు అవసరమైన సామర్థ్యం నైపుణాలను మెరుగుపరచు కోవాలి. అయితే అందుకు తగిన వసతులు లేక పోయినా పరిస్థితులు అనుకూలించక పోయినా భయం ఆవహిస్తుంది. కేవలం ఉన్నత లక్ష్యం ఎంచుకుంటే సరిపోదు. అందుకు అవసరమైన సామ ర్థ్యాన్ని పెంచుకోవాలి. కొన్ని లోపాల వల్ల సామర్థ్యం క్షీణిస్తుంది. ఆ దశలో మరింత ఒత్తిడికి గురై కృంగి పోతారు. ఇతరులతో పోల్చుకుని ఆత్మన్యూనతకు గురవుతారు. తాము ఎందుకు పనికిరామన్న ప్రతికూల భావన పెంచుకుంటారు. నిద్ర ఆహారాలకు దూరమై డిప్రెషన్‌కు లోనై ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తారు. ప్రస్తుతం మీ అమ్మాయి డిప్రేషన్‌లో ఉన్నట్టు భావించాలి. తక్షణం సరైన కౌన్సెలింగ్ లేదా చికిత్స అందించండి. చదువులో వెనుక బాటుకు కారణాలు గుర్తించి సరిదిద్దండి. ఐఐటి కాకుంటే ప్రత్యామ్నాయాలు చూపి ధైర్యం చెప్పండి. జీవితం అంటే ఐఐటి మాత్రమే కాదన్న వివేకం కల్పించండి. తన తెలిపితేటలు, సామర్యాలకు అనుగుణంగా ఎదిగే మార్గాలు చూపండి.

# నువ్వుల లడ్డు విరగకుండా !



నువ్వులు, పల్లీలతో చేసిన లడ్డూలు పిల్లలకు బలమని, ఇంట్లో పెట్టమని అంటున్నారు. వాటిని ఏ పద్ధతిలో చేస్తే మంచిదో తెలుసుకుందాం..

లడ్డూలు చలికాలంలో ఆరోగ్యాన్నీ, రుచినీ కూడా ఇస్తాయి. వీటిలో క్యాల్షియం, ఐరన్, పొటాషియం, పీచు ఉంటాయి కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచ యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు, తర్వాత పల్లీలు దొరగా వేయించుకోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరిపొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించుకోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్ల పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు, పల్లీలు, కొబ్బరి, యాలకులపొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని లడ్డూలు చుట్టుకోవడమే. లడ్డూలు పొడిగా రాలిపోతుంటే మరొక్కసారి మొత్తం మిశ్రమాన్ని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వస్తాయి. నువ్వులు మరీ ఎక్కువ కాకుండా రంగు మారేంతవరకూ వేయిస్తే చాలు. కాసిని వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకరలాడుతూ రుచిగా ఉంటాయి.

# సాయి సాయం

ఆధ్యాత్మికం



సాయిబాబా భక్తులకు సాయం చేస్తాడన్నది అందరకు విదితమే. అయితే ఏ రకంగా చేస్తారో, ఊహకు అందదు. నానా సాహెబ్ చందోర్కరుకు భిల్లుని రూపంలో నీటిని ఇచ్చాడు, బాలారాం మన్కడ్‌కు పల్లెటూరి రైతు రూపంలో టికెట్టు ఇచ్చాడు. డేంగ్లే పొలంలో, సాయి తన రూపంలోనే కనబడి బిడ్డను వర్షం బారి నుండి కాపాడాడు. అలా ఎన్నో, ఎన్నెన్నో! మహా సమాధి అనంతరం? అది 1956వ సంవత్సరంలో ఎస్.ఎస్.సి. పరీక్షలు చివరి రోజు తరువాత జరిగిన సంఘటన అంటే స్కూలు సెలవులలో జరిగినది. ఒక విద్యార్థి ఎస్.ఎస్.సి. చివరి పరీక్ష వ్రాసాడు. జ్వరం వచ్చింది. అతనికి తండ్రి లేడు. జ్వరంలోనే గడ్డ లేచింది. అయినా అది తగ్గింది. కానీ కాళ్లు చచ్చుబడ్డాయి. నడవలేకపోతున్నాడు. అతని తల్లి కలవరపడ్డది. వైద్యం చేయించింది. డబ్బు ఖర్చు అయింది గాని వ్యాధి తగ్గలేదు. ఎవరో షిరిడీ సాయినాథుని మహత్మం గూర్చి తెలిపారు. ఆమెలో ఆశ జనించింది. ఆశతో బాటుగా భక్తి కూడా మొదలైంది. ఆ తల్లి, కుమారులు ప్రయాసతో షిరిడీ చేరుకున్నారు. ఆమె కుమారుని బాబా మహాసమాధి దగ్గరకు తీసుకుపోతానంటే అతడు రానన్నాడు .కారణం సాయిపైన భక్తి లేక కాదు. తనను ఎవరో మోసుకుంటూ తీసుకువెళ్లాలి. అది అతనికి నచ్చలేదు. అందరూ నవ్వుతారని అతని బాధ. ఆమె ఒంటరిగానే సమాధి మందిరానికి, ద్వారకామాయికి వెళ్లి బాబాను వేడుకుంది. రెండవ రోజు కూడా అంతే. మూడవ రోజు కూడా అతను రానన్నాడు. ఆమె కాకడ ఆరతికి వెళ్లి ఎంతో ఆర్తితో వచ్చింది. మరల సమాధి మందిరం దగ్గరకు పోయి సాయిని కన్నీటితో ప్రార్థించింది. వెనుకకు తిరిగి చూచింది. ఒక స్తంభాన్ని పట్టుకుని నిల్చున్న కుమారుడు కనిపించాడు. ఆమె ఆశ్చర్య పోయింది. కుమారుడు తనను సమాధి మందిరమలోనికి తెచ్చాడని చెప్పాడు. అది సాయి లీలే అనుకున్నది ఆమె. కుమారునికి ఊతమిస్తూ సాయికి నమస్కారం చేయించింది. మెల్ల మెల్లగా ఒక నెల తిరిగేసరికి తన కాళ్ళ మీద నిలబడి నడవసాగాడు కుర్రవాడు. ఆ రోజు ఏప్రిల్ 29. ఇది భక్తికిసాయి ఇచ్చే ప్రతిఫలం.

- యం.పి.సాయినాథ్



## ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్..
# భారత్ నుండి బరిలో 21 మంది
### అంతర్జాతీయ స్టార్ ఆటగాళ్లు రాక

**ఢిల్లీ:** భారత్‌లో జరిగే అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఇండియా ఓపెన్ ఈసారి స్టార్ ఆటగాళ్లతో కళకళలాడనుంది. ఈనెల 14 నుంచి 19 వరకు జరిగే ఈ మెగా టోర్నీలో భారత్ నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకంగా 21 మంది క్రీడాకారులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పివి సింధు, లక్ష్యసేన్‌తో పాటు, పారిస్ ఒలింపిక్ చాంపియన్స్ డెన్మార్క్‌కు చెందిన విక్టర్ అక్సెల్సన్, దక్షిణ కొరియాకు చెందిన అన్ సెయంగ్, ప్రపంచ నంబర్ వన్ చైనాకు చెందిన షియుకి వంటి అంతర్జాతీయ స్టార్లు ఇందులో భాగం కానున్నారు.

భారత్ నుంచి పురుషుల సింగిల్స్‌లో ముగ్గురు, మహిళల సింగిల్స్‌లో నలుగురు, పురుషుల డబుల్స్‌లో రెండు జోడీలు, మహిళల డబుల్స్‌లో 8 జంటలు, మిక్స్‌డ్ డబుల్స్‌లో 4 జోడీలు ఈ టోర్నీలో ఆడనున్నాయి. ఈ ఏడాది పురుషుల సింగిల్స్‌లో టాప్-20 నుంచి 18 మంది, మహిళల సింగిల్స్‌లో టాప్-20 నుంచి 14 మంది ఈ టోర్నీలో ఆడనున్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత ఆటగాళ్ల జాబితాలో పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్, హెచ్‌ఎస్ ప్రణయ్, ప్రియాన్షు రజావత్, మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, మాళవిక బన్సోద్, అనుపమ ఉపాధ్యాయ్, ఆకర్షి కశ్యప్, పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి, సాయి ప్రతీప్రక్-పృథ్వీరాయ్.

మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ, అశ్విని పొన్నప్ప-తనీషా క్రాస్టో, రుతుపర్ణ-శ్వేతపర్ణ, మానస రావత్-గాయత్రి రావత్, అశ్విని భట్-శిఖా గౌతమ్, సాక్షి-అపూర్వ, సానియా సికందర్-రష్మీ గణేశ్, మృణ్మయి దేశ్‌పాండే-ప్రేరణ అల్వేకర్, మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టో, సతీశ్ కుమార్-ఆద్య వరియత్, రోహన్ కపూర్-రుత్వికవ శివాని, అశిత్ సూర్య-అమృత ఉన్నారు.



## మలేసియా ఓపెన్‌లో..
## గాయత్రి, ట్రెసా జోడీ శుభారంభం

**ఢిల్లీ:** మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్- 1000టోర్నీలో తొలిరోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. కౌలాలంపూర్‌లో ప్రారంభమైన ఓపెన్ వరల్డ్ టోర్నీ మహిళల డబుల్స్ విభాగంలో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ జోడీ శుభారంభం చేసి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూ సుకెళ్లగా, పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ నవంబర్ వన్ లక్ష్యసేన్ తొలి రౌండ్‌లోనే ఇంటి దారి పట్టాడు. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 21-10, 21- 10తో థాయ్‌లాండ్‌కు చెందిన ఓర్నిచా-సుకీత్త జోడీపై విజయం సాధించింది. 30 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆద్యంతం భారత జంట ఆధిపత్యం కనబరిచింది. రెండో గేమ్‌లో స్కోరు 11-9 వద్ద గాయత్రి-ట్రెసా ఒక్కసారిగా విజృంభించి వరుసగా ఎనిమిది పాయింట్లు గెలిచి 19-9తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ఒక పాయింట్ ప్రత్యర్థి జంట నెగ్గినా, ఆ వెంటనే భారత జోడీ రెండు పాయింట్లు గెలిచి విజయాన్ని ఖరారు చేసుకుంది. ఇక పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 12వ ర్యాంకర్ లక్ష్యసేన్ 14-21, 7-21తో చైనీస్ తైపీకి చెందిన చి యు జెన్ చేతిలో ఓడిపోయాడు.

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో బుమ్రా
### మెరుగుపడిన రిషబ్ ర్యాంక్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) విడుదల చేసిన టెస్ట్ రేటింగ్‌లో బౌలింగ్ విభాగంలో టీమ్ టీమ్ ఇండియా పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలోను, బ్యాటింగ్‌లో వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ తనస్థానాన్ని మెరుగుపరచుకోగా, ఆల్ రౌండర్లలో టీమిండియా ఆటగాడు రవీంద్ర జడేజా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. బౌలింగ్‌లో బుమ్రా కెరీర్ టెస్ట్ రేటింగ్ 908 పాయింట్లు సాధించి అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. ఆస్ట్రేలియా సారథి కమిన్స్, దక్షిణాఫ్రికా పేసర్ రబాడ తలో స్థానం మెరుగు పరచుకుని రెండు, మూడు స్థానాలకు చేరారు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన చివరిటెస్ట్‌లో 10వికెట్లు తీసిన ఆస్ట్రేలియా పేసర్ స్కాట్ బోలాండ్ ఏకంగా 29 స్థానాలు మెరుగు పరచుకుని 10వ ప్లేస్‌కు చేరాడు. జింబాబ్వేతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో 11 వికెట్ల ప్రదర్శన నమోదు చేసిన ఆఫ్ఘనిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ 54వ స్థానానికి ఎగబాకాడు. భారత్ నుండి బుమ్రాతో పాటు, రవీంద్ర జడేజా టాప్ 10బౌలర్ల జాబితాలో ఉన్నారు. జడ్డూ 9వ స్థానానికి ఎగబాకాడు. ఆసీస్‌తోజరిగిన చివరి టెస్ట్‌లో అద్భుతంగా రాణించిన భారత్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ 42 స్థానాలు మెరుగు పరచుకుని 93వ ప్లేస్‌కు చేరాడు. ఇకబ్యాటింగ్ విభాగంలో భారత్‌నుండి రిషబ్ పంత్‌తో పాటు, యశస్వీ జైస్వాల్‌టాప్10లో ఉన్నాడు. జైస్వార్4వ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్ ఆటగాళ్లు జో రూట్, హ్యారీ బ్రూక్ మొదటి 2 స్థానాల్లో కొనసాగుతుండగా, న్యూజిలాండ్ మాజీ సారథి కేన్ విలియమ్సన్, ఆసిస్ విధ్వంసకర బ్యాటర్ ట్రవిస్ హెడ్ 3, 5 స్థానాల్లో నిలిచారు. తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబాబవుమా 3స్థానాలు మెరుగుపరచుకుని 6వ ప్లేస్‌కు చేరుకున్నాడు. లంక ప్లేయర్ కమిందు మెండిస్ ఒక స్థానం పెరిగి 7వ ప్లేస్‌లో ఉన్నాడు. భారత్‌తో జరిగిన చివరి టెస్ట్‌లో ఆశించినంతగా రాణించ లేకపోయిన ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఒక స్థానం కోల్పోయి 8వ ప్లేస్‌కు పడిపోయాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీలు చేసిన పాక్ మాజీ కెప్టెన్ బాబర అజమ్ 5 స్థానాలు మెరుగుపరచుకుని 12వ ప్లేస్‌కు ఎగబాకాడు. కాగా ఆల్ రౌండర్ల ర్యాకింగ్స్‌లో టీమిండియా స్టార్ రవీంద్ర జడేజా అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, దక్షిణాఫ్రికా ఆటగాడు మార్కో జన్సెన్ 2 స్థానాలు మెరుగు పరచుకుని 2వ ప్లేస్‌కు చేరాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీ కోసం..
# టీమిండియా రెడీ
### ఈ టీమ్‌లో వీరు ఔట్.. స్క్వాడ్‌లో యువ ఆటగాళ్ల ప్లేస్




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టోర్నమెంట్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి రంగం సిద్ధమైంది. పాకిస్తాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు ఈ టోర్నీ జరగనుంది. 8 జట్ల మధ్య జరగనున్న ఈ టోర్నీ 8 ఏళ్ల తర్వాత తిరిగి రాబోతోంది. ఈ టోర్నీకి టీమిండియాలో ఎవరు ఉంటారు, ఎవరిని పక్కనపెడతారనేదానిపై సెలక్టర్లు దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రాలకు అవకాశం దక్కడం దాదాపు ఖాయం. అదే సమయంలో, కొంతమంది యువ ఆటగాళ్లు కూడా ఈసారి జట్టులో భాగమయ్యే రేసులో ఉన్నారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ భారత జట్టును ఎంపిక చేస్తోంది. ఈ టోర్నీలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా వంటి దిగ్గజ ఆటగాళ్లకు అవకాశం దక్కడం ఖాయం. ఈ ఆటగాళ్లు ఇటీవలి కాలంలో వన్డే ఫార్మాట్‌లో అద్భుతంగా రాణించారు. అదే సమయంలో, రోహిత్‌తో ఓపెనింగ్ చేయడానికి శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్‌లను జట్టులో ఉంచవచ్చు. జైస్వాల్‌ఇంకా భారత్ తరపున వన్డేల్లో అరంగేట్రం చేయలేదు. కానీ, అతని ఇటీవలి ఫామ్ చాలా బలంగా కనిపిస్తోంది. రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా కూడా సెలక్టర్ల మొదటి ఎంపిక కానున్నారు. ఈ జట్టులో బ్యాకప్ వికెట్ కీపర్‌గా కూడా సంజూ శాంసన్‌ని చూడొచ్చు. శ్రేయాస్ అయ్యర్, నితీష్‌కుమార్ నుంచి ఎవరైనా ఒక ఆటగాడిని ఎంచుకోవచ్చు. శ్రేయాస్ అయ్యర్‌కు వన్డే ప్రపంచకప్‌లో ఆకట్టుకున్నాడు. మరోవైపు ఆస్ట్రేలియా పర్యటనలో నితీష్ రెడ్డి తనదైన ముద్ర వేశారు. వీరితో పాటు అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలను కూడా ఆల్ రౌండర్లుగా జట్టులోకి తీసుకోవచ్చు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు మహ్మద్ సిరాజ్‌కు కూడా అవకాశం దక్కడం దాదాపు ఖాయం. అదే సమయంలో, వన్డే ప్రపంచ కప్ 2023 నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్న మహ్మద్ షమీని కూడా జట్టులో చేర్చవచ్చు. వీరే కాకుండా జట్టులోని నాలుగో ఫాస్ట్ బౌలర్‌గా అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్‌కు కూడా చోటు దక్కవచ్చు. కాగా ఈ నెల 12 లోగా అన్ని జట్లు తమ తాత్కాలిక బృందాన్ని ఐసీసీకి సమర్పించాల్సి ఉంటుంది. మొత్తం 8 జట్లు తమ తాత్కాలిక జట్టును సమర్పించాలి. ఆయా దేశాల క్రికెట్ బోర్డులు ఫిబ్రవరి 13 వరకు జట్టులో మార్పులు చేయవచ్చు. సమర్పించిన జట్టును ఫిబ్రవరి 13న మాత్రమే ఐసీసీ విడుదల చేస్తుంది. అయితే, జనవరి 12 నాటికి ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం భారత జట్టును ప్రకటించవచ్చు.



# న్యూజిలాండ్‌దే వన్డే సిరీస్

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** శ్రీలంకతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను న్యూజిలాండ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. హ్యామిల్టన్ వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ 113 పరుగుల తేడాతో గెలుపొందింది. వర్షం కారణంగా 37 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 9 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. ఓపెనర్ రచిన్ రవీంద్ర (63 బంతుల్లో 79, 9 ఫోర్లు, సిక్స్) మెరుపు అర్ధ శతకం బాదగా, వన్ డౌన్ బ్యాటర్ మార్క్ చాప్మన్ (52 బంతుల్లో 62, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీ చేశాడు. డారిల్ మిచెల్ (38), గ్లెన్ ఫిలిప్స్ (22), కెప్టెన్ మిచెల్ సాంట్నర్ (20) ఓ మోస్తరు స్కోర్లు చేయగా, విల్ యంగ్ 16, టామ్ లాథమ్ 1, నాథన్ స్మిత్ 0, మ్యాట్ హెన్రీ 1, విలియమ్ ఓరూర్కే 3 పరుగులు (నాటౌట్) చేశారు. ఈ మ్యాచ్‌లో లంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. 35 ఓవర్‌లో ఆఖరి రెండు బంతులకు వరుసగా రెండు వికెట్లు తీసిన తీక్షణ, ఆ తర్వాత 37వ ఓవర్ తొలి బంతికి మరో వికెట్ పడగొట్టి వన్డేల్లో తన తొలి హ్యాట్రిక్‌ను నమోదు చేశాడు. మిచెల్ సాంట్నర్‌ను తొలుత ఔట్ చేసిన తీక్షణ, ఆ తర్వాత వరుసగా నాథన్ స్మిత్, మ్యాట్ హెన్రీని ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 8 ఓవర్లు వేసిన తీక్షణ, 44 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. తీక్షణతో పాటు హసరంగ (2), ఎషాన్ మలింగ (1), అశిత ఫెర్నాండో(1) వికెట్లు తీశారు. అనంతరం 256 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు. కమిందు మెండిస్ (64), జనిత్ లియనాగే (22) ఆదుకునే ప్రయత్నం చేశారు. లియనాగే 16వ ఓవర్ ఆఖరి బంతికి ఔట్ కావడంతో పరిస్థితి మొదటికి వచ్చింది. చమిందు విక్రమసింఘే (17) క్రీజ్లో నిలదొక్కుకునే ప్రయత్నం చేశాడు. అనంతరం వచ్చిన ఆటగాళ్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఫలితంగా శ్రీలంక 30.2 ఓవర్లలో 142 పరుగులకే చాప చుట్టేసింది. లంక ఇన్నింగ్స్‌లో నిస్సంక 1, అవిష్క ఫెర్నాండో 10, కుసాల్ మెండిస్ 2, అసలంక 4, హసరంగ 1, తీక్షణ 6, మలింగ 4 పరుగులు చేసి ఔటయ్యారు. కివీస్ పేసర్ విలియమ్ ఓరూర్కే కీలకమైన కమిందు మెండిస్ వికెట్ పడగొట్టడంతో పాటు, ఇద్దరు చివరి వరుస ఆటగాళ్లను పెవిలియన్‌కు పంపాడు. జేకబ్ డఫీ 2 వికెట్లు పడగొట్టగా, మ్యాట్ హెన్రీ, నాథన్ స్మిత్, మిచెల్ సాంట్నర్ తలో వికెట్ తీశారు. కాగా, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో న్యూజిలాండ్ తొలి వన్డేలోనూ విజయం సాధించింది. ఇరు జట్ల మధ్య నామమాత్రపు చివరి వన్డే ఈ నెల 11న ఆక్లాండ్‌లో జరుగనుంది.

# వాణిజ్యం

# ఓలాకు సెబి వార్నింగ్




**ముంబై, జనవరి 8:** సాధారణంగా కంపెనీకి సంబంధించిన అన్ని ప్రణాళికలను ముందుగా ఎక్స్ఛేంజీలకు వెల్లడించాల్సి ఉంటుంది. కానీ ఓలా ఎలక్ట్రిక్ సిఇఒ భవీష్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల కంపెనీ 4 రెట్లు పెంచు తున్నట్లు ఎక్స్ వేదికగా ప్రారంభించింది. కస్టమర్లకు మెరుగైన సేవలను అందించాలనే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న 800 స్టోర్ల సంఖ్యను 4000కు పెంచనున్నాం అని 2024 డిసెంబర్ 2 ఉదయం 9.58 గంటలకు సోషల్ మీడియా వేదికగా ఏర్పాటు చేయబడింది. అయితే స్టాక్ఛేంజీలకు ఈసమాచారం మధ్యాహ్నం 1:36 గంటల నుంచి 1:41గంటలకు అందిందని సెబి ప్రకటించింది. రెగ్యులేటర్ నియమాల ప్రకారం, స్టాక్‌లో నమోదిత సంస్థలకు సంబంధించిన అన్ని ఈవెంట్‌లు లేదా ఇతర సందర్భాల్లో ఏదైనా బహిర్గతం చేసే ముందు స్టాక్ ఎక్స్ఛేంజీలకు వివరాలు అందించాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత స్టాక్ ఎక్స్చెంజీ లకు తెలిపిందని సెబీ ప్యాకేజీ. నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని, ఈ నిబంధనల ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణించారు. సంస్థ ఓలాకు హెచ్చరిక లేఖ నియంత్రణ జారీ చేసింది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించింది. సెబిలేఖపై ఓలా స్పందించింది. హెచ్చరిక కారణంగా ఎలాంటి ఆర్థికపరమైన చిక్కులు ఉండవని సూచిస్తున్నాయి. ఈ వివరణతో షేర్లు కాస్త కోలుకున్నాయి.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 8:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం మార్కెట్ ప్రారంభంలోనే నష్టాల్లోకి జారుకున్నసూచీలు ఆ తర్వాత కాస్త కోలుకున్నాయి. ఐటి ఎఫ్‌ఎంసిజి, గ్యాస్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో చివరికి సెన్సెక్స్ 50 పాయింట్లు నష్టపోయి 78,148.49 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ చివరకు 18 పాయింట్లు నష్టపోయి 23,688 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టపోయాయి. టిసిఎస్, రిలయన్స్ఇండస్ట్రీస్, ఐటిసి, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, మారుతిసుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 77.72 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2,667.30 డాలర్ల వద్ద కొనసాగింది.



## జిందాల్ ఒక్కో షేరుకు 4 షేర్లు

**ముంబై, జనవరి 8:** మరికొద్ది రోజుల్లో దేశీయ స్టాక్ మార్కెట్లలో కార్పొరేట్ లిస్టెడ్ కంపెనీలు తమ మూడు త్రైమాసిక ఫలితాలను ప్రకటించటానికి సిద్ధంఅవుతున్నాయి. ఈ క్రమంలో చాలా మంది చూరుకుగా ఉండే ట్రేడర్లు అవి అందించే బోనస్ షేర్లు, డివిడెండ్లను అందిపుచ్చుకునేందుకు ఆసక్తిగా ట్రేడింగ్ ప్లాన్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో జిందాల్ గ్రూప్ కంపెనీ అయిన జిందాల్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ తన పెట్టుబడిదారులకు పెద్ద శుభవార్తను ప్రకటించింది. సంక్రాంతికి మరోవారం రోజులు మిగిలి ఉండగానే కంపెనీ ఇన్వెస్టర్లకు పెద్ద బహుమతిని ప్రకటించింది. పెట్టుబడిదారులకు 4:1 రేషియోలో బోనస్ షేర్లను అందించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. ఈవార్తలో ఇంట్రాడేలో స్మాల్ క్యాప్ కంపెనీ షేర్లు దాదాపు 5 శాతానికి పైగా లాభపడ్డాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు తమ 52 వారాల గరిష్ఠ ధర రూ.463.9ని తాకాయి. దీంతో గడచిన ఏడాది కాలంలో కంపెనీ షేర్లు తమ ఇన్వెస్టర్లకు 47 శాతానికి పైగా భారీ రాబడిని అందించింది. కంపెనీ ఉచితంగా అర్హులైన ఇన్వెస్టర్లకు షేర్లను భారీగానే ఇస్తోంది. ఇన్వె




స్టర్లు హోల్డ్ చేస్తున్న ప్రతి షేరుకు అదనంగా 4 షేర్లను అందించాలని ప్రస్తుతం నిర్ణయించింది. ఈనెల 7న జరిగిన బోర్డు మీటింగ్‌లో ఈ మేరకు నిర్ణయం తీసుకోబడింది. దీనికి సంబంధించి రికార్డు తేదీని త్వరలోనే ప్రత్యేకంగా ప్రకటిస్తామని పేర్కొంది. అలాగే అర్హులైన పెట్టుబడిదారుల డీమ్యాట్ ఖాతాల్లో బోనస్ షేర్లను మార్చి6, 2025నాటికి జమ చేయబడతాయని పేర్కొంది. దీనికోసం అర్హత పొందాలని భావించే ఇన్వెస్టర్లు త్వరలో కంపెనీ ప్రకటించే రికార్డు తేదీ నాటికి వారి డీమ్యాట్ ఖాతాలో షేర్లను కలిగిఉండి కంపెనీ పుస్తకాల్లో షేర్ హోల్డర్‌గా ఉండాల్సి ఉంటుంది. వాస్తవానికి జిందాల్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ రూ.18,000 కోట్ల బీసీ జిందాల్ గ్రూప్‌లో భాగం.

## ఫ్యాక్ట్ చెకింగ్ నిలిపేసిన మెటా

**వాషింగ్టన్, జనవరి 8:** మెటా గ్రూప్ తన ఆన్‌లైన్ సర్వీసులైన ఫేస్‌బుక్, థ్రెడ్స్, ఇన్‌స్టాగ్రామ్‌ల్లో ఫ్యాక్ట్ చెకింగ్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వీటిల్లోని థర్డ్ పార్టీ ఫ్యాక్ట్ చెకింగ్ ప్రోగ్రాము నిలిపినట్లు ప్రకటించారు. బదులుగా దీనికి కంపెనీ కమ్యూనిటీ నోట్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. కమ్యూనిటీ నోట్స్ అంటే కమ్యూనిటీ ఆధారిత వ్యవస్థ వల్ల తప్పుదోవ పట్టించే పోస్టులను కట్టడి చేయవచ్చని మెటా తెలిపింది. ఇప్పటికే ఈ వ్యవస్థను ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో వాడుతున్నట్లు తెలుస్తుంది. ట్రంప్ త్వరలో అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టనున్న తరుణంలో మెటా ఈ ఫ్యాక్ట్ చేపడుతున్న సదుపాయాన్ని నిలిపివేస్తున్న నిర్ణయం పట్ల కంపెనీపై ఎలాంటి ప్రభావం పడుతుందో చూడాలని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే ప్రధాన కంపెనీలు కొత్త ప్రభుత్వం పట్ల అభిమానాన్ని చూరగొనడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మార్పుపై ట్రంప్ అధికారులకు మెటా సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. అల్టిమేట్ ఫైటింగ్ ఛాంపియన్ షిప్ అధినేత, ట్రంప్ చిరకాల మిత్రుడు డానా వైట్‌ను మెటా బోర్డులో చేర్చుకున్నట్లు కంపెనీ సిఇఒ మార్క్ జుకర్బర్గ్ ఇప్పటికి ప్రకటించారు. కఠిన నిర్ణయాలు తప్పవు రాబోయే రోజుల్లో అమెరికాలో మార్పు రావాలని అశిస్తున్నట్లు మార్క్ చెప్పారు. అందరూ స్వేచ్ఛగా భావ వ్యక్తీకరణ చేయాలని చెప్పారు. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం వేగంగా వ్యాపిస్తుంది. దాంతో కంపెనీలు కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఇటీవల మార్క్ తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి నెటిజన్ల మిశ్రమంగా ఉంది. ఇప్పటివరకు మెటా అనుసరించిన ఫ్యాక్ట్ చెకింగ్ విధానంతో ఇటీవల అధికారంలోకి వచ్చిన కన్జర్వేటివ్‌పార్టీ నేతలను అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నట్లు గతంలో భావించారు. ట్రంప్ అధికారంలోకి వస్తే మెటాకు వ్యతిరేకంగా తీసుకునే అవకాశం ఉంటుందని భావించి ముందుగానే మార్క్ ఈ మార్పులు చేశారని కొందరు అభిప్రాయపడుతున్నారు. కన్జర్వేటివ్ మిత్రపక్షాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి. అయితే అనేక డిజిటల్ హక్కుల సంఘాలు మాత్రం ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. కంపెనీ తీసుకున్న నిర్ణయంతో తప్పుడు సమాచారం మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నాయి.



## ఓపెన్ ఎఐ సిఇఒపై సోదరి సంచలన ఆరోపణలు

**వాషింగ్టన్, జనవరి 8:** ఓపెన్ ఐఏ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్ (ఓపెన్‌ఏఐ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్)పై సంబంధిత వేధింపుల ఆరోపణలు వచ్చాయి. దాదాపు పదేళ్లపాటు సామ్ ఆల్ట్ మన్ తనను ఆసక్తిగా వేధించినట్లు (లైంగిక వేధింపుల ఆరోపణలు) ఆయన సోదరి గుర్తింపు. ఈ మేరకు మిస్సోరీ డిస్ట్రిక్ కోర్టులో దావా వేశారు. తనకు మూడేళ్ల వయసు ఉన్నప్పటి నుంచే ఆ దారుణాలను అనుభవించానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. మిస్సోరీ క్లేటన్‌లోని మా ఇంట్లో నాకు వేధింపులు ఎదురయ్యాయి. నాకు మూడేళ్లు ఉన్నప్పుడు సామ్‌కు పన్నెండేళ్లు. అప్పటి నుంచే వేధింపులు ఎదుర్కొన్నారు. 1997 నుంచి 2006 వరకు అతడు నాపై దారుణంగా వేధింపులకు పాల్పడ్డాడు. చాలాసార్లు వేధింపులను ఎదుర్కోవలసి వచ్చింది. భవిష్యత్తులోనూ కొనసాగుతుందేమో అని సామ్ సోదరి తన దావాలో పేర్కొన్నారు. ఓపెన్‌ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌పై ఆమె గతంలోనూ ఓసారి ఎక్స్ వేదికగా ఈ ఆరోపణలు చేశారు. అయితే, ఈ సారి మాత్రం కోర్టును ఆశ్రయించారు. దీంతో సామ్ ఆల్ట్ మన్ విచారణను ఎదుర్కోవాల్సిందే. అయితే, వేధింపుల ఆరోపణలను ఖండిస్తూ సామ్ ఆల్ట్‌మన్, ఆయన తల్లి, సోదరులు సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. సామ్ సోదరి మానసిక స్థితి సరిగా లేదు. ఆమె ఆరోగ్యంపై మేం చాలా ఆందోళన చేస్తున్నాం. మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న వారిని జాగ్రత్తగా చూసుకోవడం చాలా కష్టం. ఆమెకు అండగా ఉండేందుకు ఎన్నో ఏళ్లుగా ప్రయత్నిస్తున్నాం. ఆర్థికంగా సాయం చేసినప్పటికీ.. ఇంకా డబ్బుకోసం డిమాండ్ చేస్తున్నాం. తండ్రి ఆస్తిని అక్రమంగా ఆక్రమించి సొంత కుటుంబసభ్యులపైనే ఆరోపణలకు దిగింది. ఈ పరిస్థితుల్లో, మా కుటుంబగోప్యతను



గౌరవించాలని ప్రతి ఒక్కరికీ కావాలి. ఆమెకు మానసిక ప్రశాంతత చేకూరాలని ప్రార్థిస్తున్నాం. ఆమె వ్యక్తిగత గోప్యతపై దృష్ట్యా మేం దీనిపై బహిరంగంగా స్పందించొద్దని అనుకున్నాం. కానీ ఇప్పుడు కోర్టుకు వెళ్లడంతో ఈ ప్రకటన విడుదల చేయాల్సి వచ్చిందని సామ్ కుటుంబం ప్రకటనలో పేర్కొంది.

## లియో డ్రైఫ్రూట్స్ ఐపిఒ షురూ

**ముంబై, జనవరి 8:** స్టాక్ మార్కెట్లో జాబితా అయిన లియో డ్రైఫ్రూట్స్ అండ్ స్పైసెస్ కంపెనీ బీఎస్ఈ ఎస్ఎమ్ఈ కేటగిరీలో వచ్చిన ఐపీవో 30.77శాతం ప్రీమియం ధర వద్ద లిస్ట్ కావటంతో పెట్టుబడిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఒక్కో షేరు రూ.68 రేటు వద్ద మార్కెట్లోకి గ్రాండ్ ఎంట్రీని నమోదు చేశాయి. దీంతో ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.116.29 కోట్లుగా కొనసాగుతోంది. వాస్తవానికి కంపెనీ తాజా ఐపీవోద్వారా దేశీయస్టాక్‌మార్కెట్ల నుంచి రూ.25.12 కోట్లను సమీకరించింది. ఇందుకోసం 48.30 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. లియో డ్రైఫ్రూట్స్ అండ్ స్పైసెస్ కంపెనీ తన ఐపీవోను సాధారణ ఇన్వెస్టర్లకోసం జనవరి 1 నుంచి జనవరి 3 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులో ఉంచింది. కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.5152గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇదేక్రమంలో లాట్ పరిమాణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించటంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1,04,000 పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ఐపీవో ప్రక్రియలో భాగంగా కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.6.88 కోట్లను సమీకరించింది. ఐపీవోకి ముందు కంపెనీలో ప్రమోటర్ల వాటా 52.21శాతంగా ఉండగా ప్రస్తుతం 38.11 శాతానికి తగ్గింది. మహారాష్ట్ర కేంద్రంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్న కంపెనీ తాజా ఐపీవో ద్వారా సమీకరిస్తున్న మొత్తాన్ని ప్రధానంగా వర్కింగ్ కేపిటల్ అవసరా లతో పాటు బ్రాండింగ్, అడ్వర్టైజింగ్ అండ్ మార్కెటింగ్ అవసరాలతో పాటు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.